DATE: 25-05-2022 RNI NO : TELTEL/2021/81092 prajamantalu, Jagitial

ప్రజా మంటలు

తెలుగు జాతీయ దినపత్రిక

ఎడిటర్: సిహెచ్.వి. ప్రభాకర్ రావు

సంపుటి(Volume) : 3
సంచిక(Issue) : 48

పేజీలు - 08
వెల: రూ 5/-

prajamantalu.com

బుధవారం 25 మే, 2022





అత్యంత ప్రభావశీలులైన 100 మంది జాబితాలో భారత్ నుంచి ముగ్గురికి చోటు 5లో



కోనసీమ ఆందోళన ఉద్రిక్తం ఎమ్మెల్యే ఇంటికి ఆందోళనకారుల నిప్పు 5లో

tPublished From Jagithyal, Circulated to Jagtial, Jangaon,Jayashankar Bhoopalpally, Jogulamba Gadwal, Kamareddy, Karimnagar, Khammam, Komaram Bheem Asifabad, Mahabubabad, Mahabubnagar, Mancherial, Medak, Medchal, Nagarkurnool, Nalgonda, Nirmal, Nizamabad, Peddapalli, Rajanna Sircilla, Rangareddy, Sangareddy, Siddipet, Suryapet, Vikarabad, Wanaparthy, Warangal (Rural), Warangal (Urban), Yadadri Bhuvanagiri,

### రెండు రాజ్యసభ స్థానాలకు

# నోటిఫికేషన్

## నేడు నామినేషన్ వేయనున్న టిఆర్ఎస్ అభ్యర్థులు



**న్యూఢిల్లీ,మే24:** రాష్ట్రం నుంచి రెండు రాజ్యసభ స్థానాలకు ఎన్నిక రుగనుంది. ఈ మేరకు రెండు రాజ్యసభ స్థానాల ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదలైంది. కెప్టెన్ లక్ష్మీకాంతారావు, డి.శ్రీనివాస్ పదవీకాలం జూన్‌లో పదవీకాలం ముగియనుండటంతో.. ఈ ఎన్నిక జరగనుంది. మంగళవారం నుంచి 31వ తేదీ వరకు నామినేషన్లు స్వీకరిస్తారు. జూన్ ఒకటో తేదీన

- మిగతా 2లో



### ఫేషియల్ రికగ్నేషన్

# టెక్నాలజీతో మేలు

- దావోస్ సదస్సులో జరిగిన చర్చలో మంత్రి కేటీఆర్
- లండన్ నుంచి కావేరి వరకు సేవ్ సాయిల్ ర్యాలీ
- సద్గురు జగ్గీవాసుదేవ్‌తో కేటీఆర్ చిట్‌చాట్


**హైదరాబాద్,మే24:** ఫేషియల్ రికగ్నిషన్ వల్ల భౌతిక వనరులపై ఆధారపడడం తగ్గిందని, నేరస్తులతో పాటు తప్పిపోయిన వ్యక్తులను గుర్తించడంలో ఈ టెక్నాలజీ వల్ల సమయం తగ్గిందని మంత్రి కెటిఆర్ తెలిపారు. సరైన ఫేషియల్ రికగ్నిషన్ రెగ్యులేటరీ వ్యవస్థతో పోలీసులకు, పౌరులకు అవసరమైన పనులను సులువు చేయవచ్చు అని మంత్రి కేటీఆర్ తన ట్వీట్‌లో అభిప్రాయపడ్డారు. దావోస్‌లో జరుగుతున్న వరల్డ్ ఎకనామిక్ ఫోరమ్‌లో తెలంగాణ ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి కేటీఆర్ ప్రత్యేక కార్యక్రమంలో పాల్గొన్నారు. ఏఐ ఆన్ ద స్ట్రీట్: మేనేజింగ్ ట్రస్ట్ ఇన్ ద పబ్లిక్ స్క్వేర్ అన్న అంశంపై జరిగిన చర్చలో మంత్రి కేటీఆర్ తన అభిప్రాయాలను పంచుకున్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్‌తో అనుసంధానమైన ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వాడకంపై ఉన్న సవాళ్ల అంశాన్ని మంత్రి కేటీఆర్ తన మాటల్లో ప్రస్తావించారు. ఫేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వాడకంపై ప్రజల

- మిగతా 2లో

### క్వాడ్ సభ్య దేశాల

# పరస్పర విశ్వాసం

- ప్రజాస్వామ్య శక్తులకు కొత్త ఉత్సాహం
- జపాన్ వేదికగా క్వాడ్ సదస్సులో ప్రధాని మోడీ
- అమెరికా అధ్యక్షుడు బైడెన్‌తో మోడీ భేటీ
- ద్వైపాక్షిక సంబంధాలపై ఇరునేతల చర్చ



**టోక్యో,మే24:** క్వాడ్ సభ్య దేశాల పరస్పర విశ్వాసం, సంకల్పం ప్రజాస్వామ్య శక్తులకు కొత్త శక్తిని మరియు ఉత్సాహాన్ని ఇస్తోందని భారత ప్రధాని నరేంద్ర మోదీ అన్నారు. క్వాడ్ అనేది మంచి కోసం పుట్టుకొచ్చిన ఒక శక్తి అని, అది ఇండో-పసిఫిక్‌ను మెరుగుపరుస్తుందని అభివర్ణించారు. మంగళవారం టోక్యో వేదికగా క్వాడ్ నేతల సమావేశం జరిగింది. భారత ప్రధాని మోదీ, అమెరికా అధ్యక్షుడు జో బైడెన్, జపాన్ ప్రధాని ఫుమియో కిషిదా, ఆస్ట్రేలియా నూతన ప్రధాని ఆంటోనీ అల్బనీస్ ఈ సదస్సుకు హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రధాని మోదీ ప్రసంగిస్తూ.. క్వాడ్ సభ్య దేశాల పరస్పర విశ్వాసం, సంకల్పం ప్రజాస్వామ్య శక్తులకు కొత్త శక్తిని మరియు ఉత్సాహాన్ని ఇస్తోందని అన్నారు. క్వాడ్ తక్కువ వ్యవధిలో ముఖ్యమైన స్థానాన్ని సంపాదించుకుందని, ఇండో-పసిఫిక్‌లో శాంతిని నిర్ధారించిందని పేర్కొన్నారు. ముఖ్యంగా కరోనా కష్టకాలంలో సభ్యదేశాల మధ్య.. వ్యాక్సిన్ పంపిణీ, క్లైమేట్ యాక్షన్, డిజాస్టర్ మేనేజ్మెంట్, ఆర్థిక తోడ్పాటుతో పరస్పర సహకారం మరింతగా వృద్ధి చెందిందని మోదీ పేర్కొన్నారు. అంతేకాదు..

- మిగతా 2లో

# 26న హైదరాబాద్‌కు ప్రధాని మోడీ

- ఐఎస్‌బి వార్షికోత్సవానికి హాజరు
- భద్రతా ఏర్పాట్లు చేపట్టిన పోలీసులు



**హైదరాబాద్,మే24:** ఈనెల 26న ప్రధాని మోదీ తెలంగాణలో పర్యటించనున్నారు. హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐఎస్‌బీ వార్షికోత్సవంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేస్తున్నారు. ముందస్తు భద్రతా చర్యల్లో భాగంగా ఐఎస్‌బీ విద్యార్థుల వివరాలు సేకరిస్తున్నారు. ప్రధానికి వ్యతిరేకంగా సామాజిక మాధ్యమాల్లో పోస్టులు పెట్టిన

- మిగతా 2లో

## తెలంగాణ బీజేపీ నుంచి ఒకరికి రాజ్యసభ?

### పరిశీలిస్తున్న బీజేపీ హైకమాండ్

**హైదరాబాద్,మే24:** తెలంగాణ బీజేపీ నేతలకు కేంద్ర బిజెపి బంపరాఫర్ ప్రకటించినట్లు సమాచారం. పార్టీ బలోపేతంపై హైకమాండ్ సీరియస్ ఫోకస్ పెట్టింది. తెలంగాణ నుంచి రాజ్యసభకు ఒకరికి అవకాశం లభించనుంది. ఉత్తరాది రాష్ట్రాల కోటా నుంచి ఒకరిని ఎంపిక చేస్తారని సమాచారం. పరిశీలనలో మురళీధర్‌రావు, గరికపాటి మోహన్‌రావు, విజయశాంతి పేర్లున్నట్టు తెలుస్తోంది. నామినేషన్లకు తుది గడువు ఈ నెల 30 వరకూ ఉంది. ఈ ముగ్గురిలో అదృష్టం ఎవరిని వరిస్తుందనేది ఆసక్తికరంగా మారింది. ఇప్పటి వరకూ తెలంగాణలో బీజేపీ నుంచి నేరుగా రాజ్యసభకు ప్రాతినిధ్యం వహించిన వారెవరూ లేరు. ఒకవేళ ఈ ముగ్గురిలో ఎవరైనా ఎన్నికైతే వీరే ప్రథమం అవుతారు.

# భారత్‌లో ప్రజాస్వామ్యానికి ముప్పు

- వ్యవస్థలను అణచివేత దిశగా మోడీ చర్యలు
- ఆర్ఎస్ఎస్, మోడీతో ప్రజాస్వామ్యానికి ముప్పు
- లండన్ పర్యటనలో రాహుల్ విమర్శలు



**లండన్,మే24:** ప్రధాని మోదీ విజన్‌లో దేశ ప్రజలు అందరూ ఉండరని.. కొంతమంది మాత్రమే ఆయన దృష్టిలో ఉంటారని, వారి ప్రయోజనాలను మాత్రమే పరిగణిస్తారని కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ ఆరోపించారు. భారత్‌లో ప్రజాస్వామ్య వ్యవస్థను అణచివేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని పేర్కొన్నారు. లండన్ పర్యటనలో ఉన్న కాంగ్రెస్ నేత రాహుల్ గాంధీ మరోసారి భాజపా ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు చేశారు. ప్రధాని, ఆర్ఎస్ఎస్‌లు భారత్ ప్రజాస్వామ్య వ్యవస్థ పునాదులను ధ్వంసం చేసేందుకు యత్నిస్తున్నారని ఆరోపించారు , భారత్‌లో మీడియాను కూడా ప్రభుత్వానికి మద్దతు ఇచ్చే కొంతమంది వ్యాపారవేత్తలు

- మిగతా 2లో




## అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం

### 14 మంది చిన్నారులతో పాటు టీచర్ మృతి

2

## ప్రజానాడి






## నేడు కర్ణాటకలో తెలంగాణ బిసి కమిషన్ పర్యటన

**హైదరాబాద్ మే24 (ప్రజా మంటలు) :** తెలంగాణ రాష్ట్ర బి. సి. కమిషన్ బుధవారం కర్ణాటకలో పర్యటిస్తుంది. స్థానిక సంస్థల ఎన్నికలలో బి.సి. రిజర్వేషన్ ల శాతం స్థిరీకరణ, కుల వృత్తుల నవీకరణ, జీవన ప్రమాణాల మెరుగుదలకు తీకుకోవలసిన చర్యలు, చేయాల్సిన సిఫార్సుల నిమిత్తం అధ్యయనం కొనసాగించనుంది. చైర్మన్ డాక్టర్ వకుళాభరణం కృష్ణ మోహన్ రావు సారధ్యం లో సభ్యులు సి. హెచ్. ఉపేంద్ర, శుభప్రధ్ పటేల్ నూలి, కె. కిశోర్ గౌడ్ ల బృందం కర్ణాటక బి.సి. కమిషన్ చైర్మన్ జయప్రకాశ్ హెగ్డే ఇతర సభ్యుల తో ప్రత్యేకంగా సమావేశం కానుంది. గతంలో కర్ణాటక బి.సి. కమిషన్ లు చేపట్టిన కుల గణన వివరాలను, అవలంభించిన పద్ధతులను, విధి విధానాలను కూలంకశంగా చర్చించనున్నది. ఇందుకు సంబంధించిన సమాచార సేకరణ ను కూడా చేస్తుంది.

### పర్యావరణ పరిరక్షణకు

# సీఎం కేసీఆర్ పెద్దపీట

- కాలుష్యనియంత్రణ చర్యలు పక్కాగా అమలు కావాలి
- బయో వ్యర్థాల నిర్వీర్యంతో కాలుష్యం తగ్గింపు
- ఉన్నతస్థాయి సమీక్షలో మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి

**హైదరాబాద్,మే 24:** జీవ వ్యర్థాల వల్ల జరిగే అనర్థాల నుంచి ప్రజలు, ఇతర జీవరాసులను రక్షించేందుకు నిబంధనలు కఠినంగా అమలు చేయాలని అటవీ, పర్యావరణ శాఖ మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి అధికారులను ఆదేశించారు. పర్యావరణ పరిరక్షణకు సీఎం కేసీఆర్ అధిక ప్రాధాన్యత ఇస్తున్నారని, సీఎం ఆశయానికి అనుగుణంగా కాలుష్య నియంత్రణకు అధికారులు పనిచేయాలన్నారు. పరిశ్రమల నుంచి వచ్చే కాలుష్యాన్ని

- మిగతా 2లో

## ఫేషియల్ రికగ్నేషన్

# టెక్నాలజీతో మేలు

మొదటిపేజీ తరువాయి..

విశ్వాసాన్ని జయించాల్సి ఉందని ఆయన అన్నారు. ఫేషియల్ డేటా వినియోగం విషయంలో ప్రభుత్వం నిష్పక్షతపాతంగా వ్యవహరిస్తుందని అన్నారు. అవసరం అయితే తప్పా పౌరులపై నిఘా ఉండదన్నారు. పేషియల్ రికగ్నిషన్ టెక్నాలజీ వినియోగంలో ఉన్న అవరోధాలను అధిగమించేందుకు ప్రభుత్వ వ్యవస్థల మధ్య ఉన్న నియంత్రిత అధికారాలను గుర్తించాలన్నారు. పార్లమెంటరీ పద్ధతిలో ఆ ప్రభుత్వ సంస్థలకు చాలా పారదర్శకంగా అధికారాలను అప్పగించాలన్న అభిప్రాయాన్ని మంత్రి కేటీఆర్ వ్యక్తం చేశారు. ప్రపంచవ్యాప్తంగా భూమి తన సారాన్ని కోల్పోతోందని.. ఈ సమస్యతో త్వరలోనే ఆహార కొరత ఎదుర్కొనే ప్రమాదం ఉందని సద్గురు జగ్గీవాసుదేవ్ ఆందోళన వ్యక్తం చేశారు. పర్యావరణ అనుకూల కార్యక్రమాలకు అన్ని ప్రభుత్వాలు అత్యంత వేగంగా శ్రీకారం చుట్టాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. దావోస్ పర్యటనలో ఉన్న కేటీఆర్ సద్గురుతో సంభాషణా కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రపంచ వ్యాప్తంగా "సేవ్ సాయిల్" పేరుతో అవగాహనా కార్యక్రమాన్ని కొనసాగిస్తున్న జగ్గీవాసుదేవ్... ప్రపంచ ఆర్థికవేదిక సదస్సు సందర్భంగా వివిధ కంపెనీలను కలిసి తన కార్యక్రమంలో భాగస్వాములు కావాలని విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వాధినేతలు, కార్పొరేట్ కంపెనీలతోనూ సమావేశమవుతున్నారు. దావోస్‌లోని తెలంగాణ పెవిలియన్‌లో సద్గురుతో మంత్రి కేటీఆర్ సంభాషించారు. తాను చేపట్టిన సేవ్ సాయిల్ కార్యక్రమం ప్రాధాన్యతను సద్గురు వివరించారు. "రానున్న 2, 3 దశాబ్దాల్లో ప్రపంచంలోని వ్యవసాయ యోగ్యమైన నేలలు అంతరించి పోయే ప్రమాదం ఉంది. ఇప్పటినుంచి భూమిని పంటలకు అనుగుణంగా సారవంతం చేసే కార్యక్రమాలను పెద్దఎత్తున చేపట్టాల్సిన అవసరం ఉంది. ఇందుకోసం లండన్ నుంచి కావేరి వరకు సేవ్ సాయిల్ ర్యాలీ చేపట్టి ప్రాధాన్యతను వివరించే ప్రయత్నం చేస్తున్నాను" అని సద్గురు వివరించారు. తెలంగాణ ప్రభుత్వం చేపట్టిన పలు పర్యావరణ అనుకూల కార్యక్రమాలను ఈ సందర్భంగా మంత్రి కేటీఆర్ వివరించారు. "ప్రపంచంలోనే అతిపెద్ద మానవ ప్రయత్నాల్లో ఒకటైన హరితహారం సహా వ్యవసాయ రంగంలో అనేక విప్లవాత్మక మార్పులు తీసుకొచ్చి వ్యవసాయ ఉత్పత్తులు పెంపునకు కృషి చేస్తున్నాం. భారతదేశంలో రైతుల ఆదాయం రెట్టింపు చేస్తామని చెబుతున్న కేంద్ర ప్రభుత్వం ఆ లక్ష్యాన్ని సాధించడంలో విఫలమైంది. వ్యవసాయ రంగాన్ని లాభసాటిగా మార్చుకుంటే వ్యవసాయ సంక్షోభం వచ్చే అవకాశం ఉంది. సద్గురు చేపట్టిన సేవ్ సాయిల్ ర్యాలీ అద్భుతమైన కార్యక్రమం. కార్యక్రమం విజయవంతం కావాలి" అని కేటీఆర్ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా సద్గురు జగ్గీవాసుదేవ్‌ను కేటీఆర్ హైదరాబాద్‌కు ఆహ్వానించారు. తెలంగాణ ప్రభుత్వం వ్యవసాయ రంగంలో తీసుకువచ్చిన కార్యక్రమాలను ప్రశంసించారు. వ్యవసాయ రంగంలో రైతుల ఆదాయం పెంపునకు చేపట్టిన కార్యక్రమాలపై తెలంగాణ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు తమ సంస్థ సిద్ధంగా ఉందని వెల్లడించారు. ప్రభుత్వాలు, కార్పొరేట్లు, ప్రజలు కలిసి రానున్న భవిష్యత్ తరాలకు అవసరమైన ఆహారాన్ని ఉత్పత్తి చేయగలిగేలా వ్యవసాయ నేలలను కాపాడుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ దిశగా తమతో కలిసి రావాలని సద్గురు పిలుపునిచ్చారు.

జగన్‌తో మంత్రి కేటీఆర్ భేటీ

దావోస్‌లో ఏపీ సీఎం జగన్‌తో మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కోసం దావోస్ వెళ్లిన ఇద్దరు నేతలు... అక్కడ భేటీ అయి సరదాగా పలకరించు కున్నారు. మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా ఫొటోలను షేర్ చేశారు. స్విట్జర్లాండ్ దావోస్‌లో ఏపీ సీఎం జగన్‌తో... ఐటీ, పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సమావేశమయ్యారు. ప్రపంచ ఆర్థిక వేదిక సదస్సు కోసం ఏపీ ముఖ్యమంత్రి జగన్, మంత్రి కేటీఆర్ దావోస్ వెళ్లారు. తన సోదరుడు జగన్‌తో మంచి సమావేశం జరిగిందని మంత్రి కేటీఆర్ ట్విటర్ వేదికగా తెలిపారు. ఇద్దరు నేతలు సరదాగా పలకరించుకున్నారు. సూటూబూటు ధరించి... ఫొటోలకు పోజులిచ్చారు. పెట్టుబడుల సాధనలో భాగంగా తెలుగు రాష్ట్రాలు పోటాపోటీగా వ్యవహరిస్తున్నాయి. దావోస్ ఆర్థిక సదస్సు వేదికగా.. ప్రపంచ ప్రఖ్యాత కంపెనీల నుంచి పెట్టుబడులు.. సాధించే విషయంలో ఇరువురు నేతలు ప్రయత్నిస్తున్నారు.

## రెండు రాజ్యసభ స్థానాలకు

# నోటిఫికేషన్

మొదటిపేజీ తరువాయి..

నామినేషన్ల పరిశీలన, మూడోతేదీ వరకు ఉపసంహరణ గడువు ఉంటుంది. జూన్ 10వ తేదీన పోలింగ్ జరగనుంది. ఈ రెండు స్థానాలకు అభ్యర్థులుగా హెటిరో అధినేత పార్థసారథిరెడ్డి, నమస్తే తెలంగాణ సీఎండీ దామోదరరావు పేర్లను తెరాస ప్రకటించింది. 25న ఉదయం 11 గంటలకు వీరివురూ నామినేషన్ వేయనున్నారు.అంతకుముందుగా ప్రస్తుతం ఎమ్మెల్సీగా ఉన్న బండా ప్రకాశ్ రాజ్యసభ సభ్యత్వానికి రాజీనామా చేయడంతో.. ఖాళీ అయిన స్థానానికి జరిగిన ఉపఎన్నికకు గాయత్రి గ్రానైట్ కంపెనీస్ అధినేత వద్దిరాజు రవిచంద్ర ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. గాయత్రి రవి 2024 ఏప్రిల్ వరకు రెండేళ్లు రాజ్యసభ సభ్యుడిగా కొనసాగనున్నారు.

# 26న హైదరాబాద్‌కు ప్రధాని మోడీ

మొదటిపేజీ తరువాయి..

వారిపై చర్యలు తీసుకుంటున్నారు. వివరాలు మాత్రం సైబరాబాద్ పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ ఈనెల 26న హైదరాబాద్ గచ్చిబౌలిలోని ఐఎస్‌బీ వార్షికోత్సవంలో ఆయన పాల్గొంటారు. ఈ నేపథ్యంలో పోలీసులు భారీ బందోస్తు ఏర్పాట్లు చేస్తున్నారు. ప్రధాని పర్యటన సందర్భంగా అప్రమత్తమైన పోలీసు యంత్రాంగం.. ముందస్తు చర్యల్లో భాగంగా ఐఎస్‌బీ విద్యార్థుల వివరాలు సేకరిస్తున్నారు. ప్రధానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో పోస్టులు పెట్టిన వారిపై చర్యలు తీసుకుంటున్నారు. వారి వివరాలు మాత్రం సైబరాబాద్ పోలీసులు గోప్యంగా ఉంచుతున్నారు. ప్రధాని పర్యటన నేపథ్యంలో మోదీకి ఘనస్వాగతం పలకడంతో పాటు సీనియర్ నేతలతో భేటీకి భాజపా రాష్ట్ర అధ్యక్షుడు బండి సంజయ్ ప్రయత్నిస్తున్నారు. అనుమతి కోసం ప్రధానమంత్రి కార్యాలయాని(పీఎంవో)కి సమాచారం పంపించారు. పార్టీ పరంగా చేపట్టాల్సిన కార్యక్రమాలపై నేతలతో చర్చించారు. బేగంపేటలో పార్టీ నేతలు ప్రధానమంత్రిని కలిసేలా రిసెప్షన్ ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. మరోవైపు ఈనెల 26న రామగుండంలోని ఎరువుల ఫ్యాక్టరీని ప్రధానితో ప్రారంభింపజేసే కార్యక్రమానికి సన్నాహాలు జరిగాయి. అయితే ఐఎస్‌బీ కార్యక్రమం తర్వాత ప్రధాని చెన్నైకి వెళ్తారని భాజపా వర్గాల సమాచారం. ఇదిలావుంటే సోషల్ మీడియాలో మోదీకి వ్యతిరేకంగా పోస్టులు పెట్టిన విద్యార్థులపై చర్యలు తీసుకోవడాన్ని సీపీఐ జాతీయ కార్యదర్శి నారాయణ ఖండించారు. ఐఎస్‌బీ విద్యార్థులపై నిఘా పెట్టారని.. అది అప్రజాస్వామికమని ఆరోపించారు. ఇది ప్రపంచ వ్యాప్తంగా గుర్తింపు పొందిన బిజినెస్ స్కూల్ అని.. అందులో శిక్షణ పొందిన విద్యార్థులు కూడా అంతర్జాతీయ స్థాయిలో ప్రముఖ పాత్ర వహించే అవకాశం ఉందని చెప్పారు. అలాంటి విద్యార్థులు సోషల్ మీడియాలో ప్రధానికి వ్యతిరేకంగానో, ప్రజాస్వామ్యానికి అనుకూలంగానో పోస్ట్ చేస్తే అలాంటి వారిపై నిఘా ఉంచి వార్షికోత్సవానికి రాకుండా బ్లాక్ చేయడానికి ప్రయత్నిస్తున్నారని మండిపడ్డారు.

## క్వాడ్ సభ్య దేశాల

# పరస్పర విశ్వాసం

మొదటిపేజీ తరువాయి..

ప్రమాణం చేసిన కొన్ని గంటలకే క్వాడ్ సదస్సుకు హాజరైన ఆస్ట్రేలియా ప్రధాని ఆంటోనీ అల్బనీస్‌ను ప్రధాని మోదీ ప్రత్యేకంగా అభినందించారు. సదస్సుకు ముందు.. బైడెన్, కిషిదా, అల్బనీస్‌లతో విడివిడిగా భేటీ అయ్యి ద్వైపాక్షిక సంబంధాల గురించి ప్రధాని మోదీ దేశాల ఆలోచన విధానం ఒక్కలాగే ఉందని తెలిపారు. అంతకుముందు క్వాడ్ దేశాల సమావేశంలో పాల్గొన్నారు. వ్యాపార, పెట్టుబడులకు సంబంధించి కూడా ఇరు దేశాల మధ్య బంధం ఇంతకుముందుతో పోలిస్తే మెరుగైంది. కానీ అది ఆశించిన స్థాయికి ఇంకా చేరుకోలేదు. యూఎస్ఇన్వెస్ట్మెంట్ ఇన్సెంటివ్



చర్చించారు.

టోక్యో వేదికగా ప్రధాని నరేంద్ర మోదీ.. అమెరికా అధ్యక్షుడు జో బైడెన్‌తో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా ఇరు దేశాల మధ్య బంధం నమ్మకమైన భాగస్వామ్యానికి ప్రతీక అని అన్నారు. మోదీ. రెండు దేశాల సంబంధాలను ఈ భూమి మీద అత్యంత సన్నిహితమైనవిగా మార్చేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు బైడెన్ పేర్కొన్నారు. భారత్, అమెరికా బంధం నమ్మకమైన భాగస్వామ్యానికి ప్రతీక అని ప్రధాని నరేంద్ర మోదీ వ్యాఖ్యానించారు. ఇరు దేశాల మధ్య ఒకే విధంగా పోలిన ఆలోచనలు, విలువలు బంధాన్ని బలోపేతం చేశాయని అన్నారు. ఇండో పసిఫిక్? అంశంపై ఇరు అగ్రిమెంట్‌తో ఇరు దేశాల మధ్య వ్యాపార పరంగా కూడా బంధం బలోపేతం అవుతుందని ఆశిస్తున్నాను'-నరేంద్ర మోదీ, ప్రధాని ÷ారత్, అమెరికా కలిసి చాలా సాధించగలవని బైడెన్ విశ్వాసం వ్యక్తం చేశారు. రెండు దేశాల సంబంధాలను ఈ భూమి మీద అత్యంత సన్నిహితమైనవిగా మార్చేందుకు తాను కట్టుబడి ఉన్నట్లు తెలిపారు. ఉక్రెయిన్‌పై రష్యా సమర్థించుకోలేని రీతిలో చేస్తున్న యుద్ధం వల్ల తలెత్తుతున్న పరిణామాల గురించి తాము చర్చించినట్లు బైడెన్ వెల్లడించారు. యుద్ధం వల్ల తలెత్తిన వ్యతిరేక ఫలితాలను ఎదుర్కొనేందుకు రెండు దేశాలు సంప్రదింపులను కొనసాగిస్తామని తెలిపారు.


# భారత్‌లో ప్రజాస్వామ్యానికి ముప్పు

మొదటిపేజీ తరువాయి..

తమ అధీనంలోకి తెచ్చుకున్నారు. అందుకే నేను మాట్లాడింది భారత్‌లోని ఛానెళ్లలో 30 సెకన్లకు మించి ప్రసారం కాదు. ఇక్కడ పోరాటం కేవలం ఓ రాజకీయ పార్టీపైన కాదు.. ఆ వ్యవస్థ మీద అని అన్నారు. దీనిపై విజయం సాధించడం అంత సులభం కాదు. జీవితకాలం పట్టొచ్చు. అయినా మేము పోరాడుతాం' అని రాహుల్ పేర్కొన్నారు.భారత్‌లో.. సమస్యలను ఎత్తిచూసే సంస్థలను క్రమంగా అణచివేసే దిశగా ప్రయత్నాలు జరుగుతున్నాయని ఆరోపించారు. పార్లమెంట్, ఎన్నికల వ్యవస్థ సహా ప్రజాస్వామ్య వ్యవస్థను ఓ సంస్థ తన అధీనంలోకి తెచ్చుకుందని పేర్కొన్నారు. కేంబ్రిడ్జ్ విశ్వవిద్యాలయం కార్పస్ క్రిస్టీ కాలేజ్‌లో ఏర్పాటు చేసిన 'ఇండియా ఎట్ 75' కార్యక్రమానికి హాజరైన ఆయన.. ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా అక్కడి విద్యార్థులతో ముచ్చటించారు. స్వేచ్ఛగా ప్రశ్నించేందుకు అవకాశం ఉన్నప్పుడే భారత్ సజీవంగా ఉన్నట్లు.. అదే మౌనంగా ఉంటే ఇంక అందులో అర్థం లేదు. పార్లమెంట్, ఎన్నికలు, ప్రజాస్వామ్యం మొదలైన వ్యవస్థలపై దాడులు జరుగుతున్నాయి. ప్రధాని మోదీ విజన్‌లో కేవలం కొంతమంది మాత్రమే ఉంటారు. ఈ వైఖరిని నేను తీవ్రంగా వ్యతిరేకిస్తున్నాను. హిందూ జాతీయవాదం అనే పదాన్ని కూడా అంగీకరించను. దాడులు, హత్యలకు పాల్పడే వారి సిద్ధాంతాలను హిందుత్వంతో పోల్చడం సరికాదని రాహుల్ గాంధీ అభిప్రాయపడ్డారు.

# అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం

## 14 మంది చిన్నారులతో పాటు టీచర్ మృతి



టెక్సాస్, మే24: అమెరికాలో మరోసారి కాల్పుల కలకలం చోటుచేసుకుంది. టెక్సాస్‌లోని ఓ ఎలిమెంటరీ స్కూల్‌లో 18 ఏళ్ల యువకుడు కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో 14 మంది చిన్నారులతో పాటు ఓ టీచర్ మృత్యువాత పడ్డారు. గత కొన్నేళ్లలో ఇది అత్యంత ఘోరమైన ఘటన అని ఆ రాష్ట్ర గవర్నర్ వెల్లడించారు. మెక్సికన్ సరిహద్దులోని ఉవాల్డేలో ఈ ఘటన చోటుచేసుకుంది. అనంతరం పోలీసుల కాల్పుల్లో దుండగుడు చనిపోయాడు.

# ప్రతిజిల్లాలో మెడికల్ కళాశాల

- పేదలకు అందుబాటులో సర్కారీ వైద్యం
- అన్ని రకాల పరీక్షల కోసం టిడయాగ్నోస్టిక్స్
- సిద్దిపేటలో ప్రారంభించిన మంత్రి హరీష్ రావు



సిద్దిపేట,మే24: దేశంలోనే ప్రతి జిల్లాలో మెడికల్ కాలేజీ ఏర్పాటు చేసిన ఏకైక రాష్ట్రం కేవలం తెలంగాణ మాత్రమేనని మంత్రి హరీష్ రావు అన్నారు. పేదలు ప్రైవేట్ ఆస్పత్రులకు వెళ్లకుండా ప్రభుత్వాసుపత్రుల్లో సకల సౌకర్యాలు కల్పిస్తున్నామని అన్నారు. సిద్దిపేట ప్రభుత్వ సర్వజన ఆసుపత్రిలో తెలంగాణ డయాగ్నొస్టిక్ రేడియాలజీ హబ్‌ను ఆయన ప్రారంభించారు. ప్రభుత్వ ఆసుపత్రులలో వసతులు పెంచే కార్యక్రమంలో భాగంగా సీఎం కేసీఆర్ ఆలోచన మేరకు ప్రతి జిల్లా ఆసుపత్రులలో టీ డయాగ్నోస్టిక్ హబ్, రేడియాలజీ హబ్ ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. జిల్లా ఆస్పత్రులలో రోగులకు 134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తున్నట్లు చెప్పారు. ఈసీజీ, 2డీ ఈకో, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్ వంటి సేవలను అందుబాటులోకి తీసుకొచ్చామని వివరించారు. ప్రతి జిల్లాలో మెడికల్ కళాశాల పెట్టిన ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని వైద్యారోగ్య శాఖ మంత్రి హరీశ్‌రావు తెలిపారు. రాష్ట్రం ఏర్పడిన తర్వాత కేవలం 700 మెడికల్ కళాశాల సీట్లు ఉండేవని.. ఏడేళ్లలో 2,840కి పెరిగాయని మంత్రి తెలిపారు. రాబోయే రెండేళ్లలో 5,240కి పెంచుతామని పేర్కొన్నారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నుంచి వచ్చే వారికి 134 రకాల వైద్య పరీక్షలు ఉచితంగా చేస్తామన్నారు. పీహెచ్‌సీలకు గుండెనొప్పితో వస్తే ఈసీజీ, 2డీ ఈకో, ఎక్స్ రే, అల్ట్రా సౌండ్, మెమోగ్రఫీ సేవలు అవసరాలకు అనుగుణంగా అందుబాటులోకి తీసుకొచ్చా మన్నారు. రాష్ట్రంలోని 33 జిల్లాలో 33 రేడియాలజీ ల్యాబ్ కేంద్రాలు అందుబాటులోకి తెస్తున్నామన్నారు. అన్నీ రకాల వైద్య పరీక్షలు పేదలకు అందుబాటులో ప్రభుత్వ ఆసుపత్రిలో ఉండేలా తెస్తున్నాం. హైదరాబాద్ జంట నగరాల్లో అదనంగా 10 రేడియాలజీ ల్యాబ్లు÷- ప్రారంభిస్తున్నామని అన్నారు. ప్రజలు ప్రైవేటు ఆస్పత్రికి, ప్రైవేటు స్కానింగ్ సెంటర్లకు వెళ్లొద్దని ఏ వైద్య పరీక్ష కావాలన్నా.. ప్రభుత్వ ఆసుపత్రిలోనే పరీక్షలు చేస్తారని అన్నారు. తెలంగాణ ప్రభుత్వం అన్ని జిల్లా ఆసుపత్రిలో ఏర్పాట్లు చేస్తున్న దృష్ట్యా ప్రజలు వైద్య సేవలు వినియోగించుకోవాలన్నారు. రాష్ట్రంలోని 8 చోట్ల మెడికల్ కళాశాలలో ఈ విద్యా సంవత్సరంలోనే అడ్మిషన్లు ప్రారంభం చేయనున్నాం. అదేవిధంగా ప్రభుత్వాసు పత్రులలో నార్మల్ డెలివరీల సంఖ్య పెరగాలన్నారు హరీష్ రావు. అన్ని జిల్లా ప్రభుత్వాసుపత్రులలో స్టెమి కార్యక్రమం ద్వారా గుండెపోటు రోగులకు మెరుగైన వైద్యం అందిస్తున్నామన్నారు. సీఎం కేసీఆర్ నేతృత్వంలో 33జిల్లాలో 33 మెడికల్ కళాశాలలు ఏర్పాటు చేసినట్లు మంత్రి తెలిపారు. రాష్ట్రంలోని 8 మెడికల్ కాలేజీల్లో ఈ విద్యా సంవత్సరంలోనే అడ్మిషన్లు ప్రారంభమవుతాయని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో డీఎంహెచ్ఓ కాశీనాథ్, ఇతర వైద్య అధికారులు ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు

# సీఎం కేసీఆర్ పెద్దపీట

మొదటిపేజీ తరువాయి..

నియంత్రించాలన్నారు. మంగళవారం అరణ్య భవన్‌లో జల, వాయు, శబ్ద కాలుష్య నియంత్రణ- నివారణ, బయో మెడికల్ వేస్టేజ్, సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేదం, ప్రత్యామ్నాయ మార్గాల అన్వేషణ, నదీ జలాల కాలుష్య నియంత్రకు తీసుకుంటున్న చర్యలపై మంత్రి కాలుష్య నియంత్రణ మండలి అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని రకాల కాలుష్య కారకాలు, నియంత్రణకు పీసీబీ తీసుకుంటున్న చర్యలను పీసీబీ సభ్య కార్యదర్శి నీతూకుమారి ప్రసాద్ మంత్రికి వివరించారు. దేశంలోనే తొలి సారిగా తెలంగాణ రాష్ట్ర పొల్యూషన్ కంట్రోల్ బోర్డు బయోవ్యర్థాలను తరలించే వాహనాలను జీపీఎస్‌తో అనుసంధానం చేసినట్లు వివరించారు. తెలంగాణలో 11 కామన్ బయోమెడికల్ ట్రీట్‌మెంట్ ఫెసిలిటీ కేంద్రాల్లో జీవ వైద్య (బయో మెడికల్) వ్యర్థాలను శాస్త్రీయ పద్ధతిలో నిర్వీర్యం చేస్తున్నామని వెల్లడించారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ..పరిశ్రమల నుంచి వ్యర్థ జలాల శుద్ధి కోసం ఏర్పాటు చేసిన ఎ÷-లాంట్ల నిర్వహణ, పనితీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్ద పీట వేస్తుందని, కాలుష్యకారక పరిశ్రమల పట్ల కఠినంగా వ్యవహరించాలని మంత్రి అధికారులను ఆదేశించారు. పర్యావరణాన్ని కాపాడేలా ప్రజల్లో చైతన్యం కలిగించేందుకు తెలంగాణ ప్రభుత్వం తీసుకుంటున్న చర్యలు సత్ఫలితాలు ఇస్తున్నాయని మంత్రి తెలిపారు. కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం జూలై 2022 నుంచి సింగిల్ యూజ్ ప్లాస్టిక్ పై నిషేధం అమలు కానుందని నగరాలు, పట్టణాల్లో కాలుష్యం, చెత్త, ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణకు మున్సిపల్, ఇతర శాఖల అధికారులతో కలిసి సంయుక్తంగా కార్యాచరణ రూపొందించాలని ఆదేశించారు. రాష్ట్రంలో ఉన్న మురుగునీటి శుద్ధి ప్లాంట్లలో ఘన, ద్రవరూప వ్యర్థాలను శాస్త్రీయంగా శుద్ధి చేయాలని, కొత్తగా మరికొన్ని ఎస్‌టిపిలను ఏర్పాటు చేయాల్సి ఉందన్నారు. దానికి అనుగుణంగా డీపీఆర్ తయారు చేయాలన్నారు. సమావేశంలో స్పెషల్ చీఫ్ సెక్రటరీ రజత్ కుమార్, నీటిపారుదల శాఖ ఈఎన్సీ (జనరల్) మురళీధర్,సీఈ రఘు, తదితరులు పాల్గొన్నారు.

# హెల్త్ సిటీగా వరంగల్ అభివృద్ధి

వరంగల్,మే24: తెలంగాణలో వైద్యరంగం అద్భుతంగా అభివృద్ధి చెందుతోందని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వెల్లడించారు. వైద్యానికి సెం కెసిఆర్ ప్రత్యేకంగా నిధులు విడుదల చేస్తూ ఆస్పత్రులను అభివృద్ధి చేస్తున్నారని అన్నారు. ఈ క్రమంలో దేశంలోనే అతిపెద్ద వైద్య కేంద్రంగా వరంగల్ ఎంజీఎంను తీర్చిదిద్దుతామని మంత్రి ఎర్రబెల్లి వెల్లడించారు. ఎంజీఎంలోని క్యాజువాలిటీలో 3 కోట్ల రూపాయలతో ఏర్పాటు చేసిన సీటీస్కాన్ యంత్రాన్ని ప్రారంభించారు. కొత్త సిటీస్కాన్‌ను ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్ భాస్కర్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా సిటీస్కాన్ మిషన్ పనితీరు తదితర వివరాలపై సూపరింటెండెంట్, టెక్నీషియన్స్‌ను అడిగి తెలుసుకున్నారు. ఆస్పత్రిలో కాసేపు తిరిగిన మంత్రి.. సమస్యలు, మౌలిక సదుపాయాల కల్పన గురించి అధికారులతో చర్చించారు. వరంగల్‌లో.. దేశంలోనే అతిపెద్ద వైద్య కేంద్రంగా మారుతోందన్నారు. మెరుగైన వైద్యం కోసం పేదలు ఆస్తులు, ప్రాణాలు కోల్పోయే పరిస్థితి రాకూడదనే లక్ష్యంలో సర్కారు దవాఖానాల్లోనే నాణ్యమైన వైద్యమందిస్తున్నామని ఎర్రబెల్లి అన్నారు. ప్రభుత్వాస్పత్రుల్లోనూ కార్పొరేట్ స్థాయి వైద్యం అందించేం దుకు ఏర్పాట్లు చేస్తున్నామని తెలిపారు. ఆస్పత్రికి కావాల్సిన ఆధునిక సదుపాయాలు, యంత్రాల గురించి వైద్యులతో చర్చించారు. దేశంలోనే అతిపెద్ద వైద్య కేంద్రంగా వరంగల్ ఎంజీఎంను తీర్చిదిద్దుతామని మంత్రి అన్నారు. 'వరంగల్ ఆస్పత్రిని అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తాం. త్వరలో రూ.17 కోట్లతో ఎన్‌ఆర్ఐ సేవలు అందుబాటులోకి తీసుకొస్తాం. త్వరలోనే ఎంజీఎంలో 60 ఏళ్లు పైబడిన వారికి మోకాళ్ల శస్త్రచికిత్సలు చేసేలా చర్యలు తీసుకుంటాం. దేశంలోనే తొలిసారిగా 22 అంతస్తుల స్పెషాలిటీ ఆస్పత్రి నిర్మిస్తున్నాం. కార్పొరేట్ ఆస్పత్రి ద్వారా ప్రభుత్వ సేవలందించేందుకు సిద్ధంగా ఉన్నాం. ఎంజీఎం ఆస్పత్రిలో ఉన్న సమస్యల గురించి.. ఇంకా కావాల్సిన సదుపాయల గురించి తెలుసుకున్నాను. త్వరలోనే వాటిని ఏర్పాటు చేసే దిశగా చర్యలు తీసుకుంటామన్నారు. సీఎం కేసీఆర్ దిశానిర్దేశం, మంత్రి హరీశ్‌రావు పనితనంతో రాష్ట్రం, ఉమ్మడి వరంగల్ జిల్లాలో వైద్యరంగం అద్భుతంగా అభివృద్ధి చెందుతున్నదని అన్నారు. సీఎం కేసీఆర్ వరంగల్‌ను హెల్త్‌హబ్‌గా ప్రకటించారని, హైదరాబాద్ తర్వాత ఆ స్థాయి వైద్యసదుపాయాలు వరంగల్‌లో ఏర్పాటవుతున్నా యన్నారు. ఈ సేవలను ప్రజలంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వం విద్య, వైద్యంపై ప్రత్యేక దృష్టి పెట్టిందన్నారు. కరోనా సమయంలో ఎంజీఎం వైద్యులు, సిబ్బంది చేసిన సేవలు మరువలేనివని, అదే తరహాలో ఇక్కడ వైద్యసేవలు నిరంతరం అందాలని ప్రజలతో పాటు ప్రభుత్వం కోరుకుంటుందని చెప్పారు. అందుకు తగ్గట్లుగా ఎంజీఎం డాక్టర్లు, సిబ్బంది ఎల్లప్పుడు సిద్ధంగా ఉండాలని, అందుకే ఎంజీఎంలు అత్యవసర, ఇతర సదుపాయాలు కల్పిస్తున్నట్లు పేర్కొన్నారు. అత్యసవర విభాగంలో ఏర్పాటు చేసిన సీటీ స్కాన్ ద్వారా అత్యవసర చికిత్సలు అందించేందుకు వీలవుతుందన్నారు. ఇప్పటికే ఆసుపత్రులో ఎన్నో అత్యాధునిక సదుపాయాలు అందుబాటులోకి తీసుకువచ్చినట్లు మంత్రి తెలిపారు. పాత సెంట్రల్ జైలు స్థలంలో రూ.1100కోట్లతో 24 అంతస్తుల అత్యాధునిక మల్టీ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ నిర్మాణం పనులు పురోగతిలో ఉన్నాయని, త్వరలోనే వరంగల్‌లో ప్రపంచస్థాయి వైద్యం అందుబాటులోకి వస్తుందని మంత్రి పేర్కొన్నారు.

కార్యక్రమంలో వరంగల్ మేయర్ గుండు సుధారాణి, ఎమ్మెల్సీ బసవరాజు సారయ్య, కలెక్టర్ గోపి, ఎంజీఎం సూపరింటెండెంట్ డాక్టర్ వలపదాసు చంద్రశేఖర్ పాల్గొన్నారు.

## నిరుపేదలకు తోడుగా నిలుస్తున్న జేఎస్ఆర్

**హుస్నాబాద్ మే 24 (ప్రజామంటలు):** హుస్నాబాద్ నియోజకవర్గం పొట్లపల్లి గ్రామంలో ఇటీవల మరణించిన వలపోజు వజ్రవ్వ కుటుంబ సభ్యులను హుస్నాబాద్ నియోజకవర్గ స్థానికులు, వృక్ష ప్రసాద దాత జన్నపురెడ్డి సురేందర్ రెడ్డి (జేఎస్ఆర్)



ఆదేశాల మేరకు టీమ్ జెఎస్ఆర్ సభ్యులు మృతురాలి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబ సభ్యులకు 50 కేజీల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, టీం జెఎస్ఆర్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




లయన్స్ క్లబ్ జనగామ డైమండ్స్ ఆధ్వర్యంలో లయన్ బాల్దె రాజశేఖర్ శైలజ (కల్కి టెక్స్ టైల్స్) కుమారుడు అఖిల్ పుట్టినరోజు సందర్భంగా స్థానిక రాజేశ్వరి వృద్ధాశ్రమంలో అన్నదానం. పాల్గొన్న లయన్స్ క్లబ్ ఆఫ్ జనగామ డైమండ్స్ అధ్యక్షులు లయన్ గట్టు శ్రీనివాసు, లయన్ గొడిశాల శివరామకృష్ణ, లయన్ బెల్దె రాజశేఖర్ అఖిల్

## నిరుపేద ఆడబిడ్డ వివాహానికి
# పుస్తె మట్టెలు అందజేత

**మానకొండూర్ మే 24 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూర్ మండల కేంద్రంలో నిరుపేద కుటుంబానికి చెందిన కొండ్ర భాస్కర్– అంజమ్మ కూతురు జ్యోతి వివాహానికి బిజెపి మానకొండూరు నియోజకవర్గ ఇంచార్జ్ గడ్డం నాగరాజు పుస్తె మట్టెలు అందజేసారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... వారి కుటుంబానికి



ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఏ ఆపద వచ్చినా ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి సోన్నకుల శ్రీనివాస్, ఉపాధ్యక్షుడు దుర్గం శ్రీనివాస్ గౌడ్, బీజేవైఎం మండల అధ్యక్షులు భాషబోయిన ప్రదీప్ యాదవ్ ఎస్సీ మోర్చ మండల ప్రధాన కార్యదర్శి కొండ్ర సురేష్, బూత్ అధ్యక్షులు కొండ్ర హరీష్, బుద్దుల భాను ప్రకాష్ మరియు తదితరులు పాల్గొన్నారు.

## జనగామలో ట్రాఫిక్ సమస్య పై
# కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన జెఎసి

**జనగామ మే 24 (ప్రజామంటలు):** జనగామ కేంద్రంలో చౌరస్తాలో ట్రాఫిక్ వ్యవస్థ అస్తవ్యస్తంగా మారింది. సూర్యపేట, సిద్దిపేట, వరంగల్, హైదరాబాద్ నాలుగు కూడలి ప్రదేశంలో సింగిల్ తిరిగి ఏర్పాటు చేయకపోవడం ప్రజలు, వాహనదారులు



నానాయాతన పడుతున్నారు. చౌరస్తా పరిసర ప్రాంతాలలో షాపింగ్ మాల్లకు పార్కింగ్ లేకపోవడంతో ప్రజలు అయోమయానికి గురౌతున్నారు. ఈ క్రమంలో పోలీసులు ఫోటోలు తీసి సెల్ కు చాలన్స్ పంపుతున్నారు. రోడ్ల పైకి షాప్ లు విస్తరిస్తున్నారు. వాహనదారులకు ఇబ్బందులు తప్పడం లేదు. ఈ నేపథ్యంలో మున్సిపల్ అదికార్లు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్న వ్యవహరిస్తున్నారు. తక్షణమే ఈ సమస్యకు పరిష్కారం చూపాలని జెఎసి డిమాండ్ చేస్తుంది. ఈ సందర్భంగా జెఎసి కన్వీనర్ మంగళంపల్లి రాజు, నాయకులు గన్ను కార్తీక్, తుంగ కౌశిక్, ఎన్.ఎస్.యు.ఐ. జిల్లా అధ్యక్షులు అభి గౌడ్ తదితరులు కలక్టర్ పేరిట జెసి కి వినతిపత్రం అందజేశారు.

## ఉపాధి కూలీలను కలిసిన
# వ్యవసాయ కార్మిక సంఘం

**జనగామ మే 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథ్ పల్లి మండలం ఎల్లారెడ్డి గూడెం గ్రామంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటి సభ్యులు



గంగాపురం మహేందర్ కూలీల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. పని ప్రదేశాలలో కొలతలు కొలవడానికి కనీసం టేపులు లేవని, గతంలో ఇచ్చినట్లు వారం వారం పై స్లిప్పులు ఇవ్వాలని, మస్టర్ 2020 ప్రకారం తెలుగులో రావాలని, గడ్డపారలు, పారలు ప్రభుత్వమే కొనుగోలు చేసి కూలీలకు పంపిణీ చేయాలని, పెండింగ్ బిల్లులు వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. లేని యెడల పెద్ద ఎత్తున కూలీలను సమీకరించి ఎంపిడిఓ ఆఫీస్ ముట్టడిస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి జి. సందీప్ గ్రామ కరోబార్ బైరగోని అఖిల్, మేటిలు, అలేటి సుజాత, కూస స్వప్న, పర్వత లత, బొమ్మర్ల రాంచందర్, కొలిపాక రోజా తదితరులు పాల్గొన్నారు.

## మహాజన రాజ్య స్థాపనకు
# అన్ని వర్గాలను ఏకం చేస్తాం

**ఎం.ఎస్. పి. జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ**

**జనగామ మే 24 (ప్రజామంటలు):** తెలంగాణ దొరల చేతిలో బందీగా మారిందని, తన నిరంకుశ, నియంతృత్వ విధానాలతో ప్రజా వ్యతిరేక పాలనను కొనసాగిస్తున్నాడని, తెలంగాణలో కేసీఆర్ కొనసాగిస్తున్న నియంతృత్వ నిరంకుశ పాలనను కూకటివేళ్ళతో కూల్చి అన్ని వర్గాలకు న్యాయం చేకూర్చే మహాజన రాజ్య స్థాపనకు బాటలు వేస్తామని ఎం.ఎస్.పి



జనగామ జిల్లా ఇంచార్జి ఇనుముల నర్సయ్య మాదిగ అన్నారు. జనగామ జిల్లా (స్టే) ఘనపూర్ మండల కేంద్రంలో మహాజన సోషలిస్టు పార్టీ ఎం.ఎస్.పి. మండల స్థాయి సమావేశాన్ని నిర్వహించగా ఎం.ఎస్.పి మండల ఇంచార్జి చాడ ఏలీయా మాదిగ అధ్యక్షత వహించగా ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ... కెసిఆర్ పాలనలో ప్రజలకు ఒరిగిందేమీ లేదని, మోసపూరిత వాగ్దానాలతో ప్రజలను నమ్మించి నయవంచన చేస్తూ అన్ని వర్గాలకు అన్యాయం చేశారని మండిపడ్డారు. ఎన్నో ఆశలు, ఆశయాలతో రాష్ట్రాన్ని కాంక్షించిన ప్రజలు కెసిఆర్ పాలనలో దగాకు గురయ్యారని అన్నారు. ఎన్నికల మేనిఫెస్టోలో పొందుపరిచిన హామీలను అమలు చేయకుండా కల్లబొల్లి మాటలతో కాలయాపన చేస్తున్నారని అన్నారు. అత్యధిక జనాభా కలిగిన అణగారిన వర్గాలు ఏకమై రాజ్యాధికారాన్ని సాధించుకోవాలని, ఏ ఓటుతోటైతే అధికారంలోకి వచ్చి తెలంగాణ సమాజాన్ని అణిచివేస్తున్నారో ఆఅధికారాన్ని దూరం చేసే సత్తా మనకు ఉందని ప్రజలు ఆదిశగా నడుంబిగించాలని అన్నారు. ఆ దిశగా మహాజన సోషలిస్టు పార్టీ ముందుకు నడుస్తుందని అన్నారు. సామాజిక న్యాయం,ఆర్థిక న్యాయం, రాజకీయ న్యాయాన్ని ప్రజలందరికీ అందించేందుకు ఉన్నతమైన ఆశయంతో ఏర్పాటు అయిన ఎం.ఎస్.పి ని ప్రజలు ఆధారించాలని గ్రామస్థాయిలో పార్టీని బలోపేతం చేస్తూ, కమిటీల నిర్మాణం చేస్తూ, రాజకీయ యుద్ధాన్ని తీవ్రతరం చేయాలని కోరారు. దొరల రాజ్యం కూల్చి మహాజన రాజ్యాన్ని నిర్మించడమే లక్ష్యంగా ఉద్యమించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.ఎస్.పి. నేతలు నలిమేల నాగరాజు మాదిగ, మంద శ్రీనివాస్ మాదిగ, నీర్మాల భాస్కర్ మాదిగ, గాదె శ్రీధర్ మాదిగ, గోవిందు ఈసాక్ మాదిగ, గుర్రం అశోక్ మాదిగ, కట్ల రాజశేఖర్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛ హరిత జగిత్యాలగా తీర్చిదిద్దుటయే


**లక్ష్యముగా పట్టణ ప్రగతి కార్యక్రమము**

**జగిత్యాల మే 24(ప్రజా మంటలు):** జగిత్యాల పురపాలక సంఘం కార్యాలయంలో మంగళవారము పురపాలక అధ్యక్షురాలు డా. బోగ శ్రావణి ప్రవీణ్ అధ్యక్షతన మే–2022 మాసము కౌన్సిల్ సర్వ సభ్య సమావేశం నిర్వహించడం జరిగినది. ఈ



సమావేశమునకు జగిత్యాల ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని గౌరవ వార్డు సభ్యులకు దిశా నిర్దేశము చేసినారు. ఈ సందర్భముగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణాలో పట్టణములు వేగంగా పట్టణీకరణ పెరుగుతున్న దృష్ట్యా రాబోవు కాలాన్ని దృష్టిలో ఉంచుకొని దీర్ఘ కాలిక ప్రయోజనాల నిమిత్తము పట్టణ ప్రగతి కార్యక్రమము నిర్వహించడము జరుగుచున్నదని, పట్టణములో గతంలో కంటే చాల అభివృద్ధి చేసుకున్నామని ఇంకా జగిత్యాల పట్టణములో ఇంటిగ్రాటెడ్ వెజ్ అండ్ నాన్ వెజ్ మార్కెట్, అధునాతన వైకుంట దామాలు, పట్టణ గ్రీన్ కవర్, ఎఫ్ ఎస్ టీ పి లు అభివృద్ధి చేసుకుంటున్నామని, మాడర్న్ ధోబి గార్ట్స్, బయో మైనింగ్, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు, డిజిటల్ డోర్ నెంబర్లు లక్ష్యముగా ముందుకు వెళ్తున్నామని, అలాగే రాబోవు భవిష్యత్ అవసరాలను దృష్టిలో వుంచుకొని నూతన మాస్టర్ ప్లాన్ ను త్వరలోనే అమలు పరుచుటకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రాబోవు పట్టణ ప్రగతిలో వార్డు సభ్యులు అందరు పాల్గొని స్వచ్ఛ హరిత జగిత్యాల గా దిశగా కృషి చెయ్యాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశములో చైర్ పర్సన్ మాట్లాడుతూ.... సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎమ్మెల్యే డా. ఎం. సంజయ్ కుమార్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, వారి ఆధ్వర్యములో పట్టణ అభివృద్ధి దిశగా కృషి చేస్తున్నామని, పట్టణములో గతములో కంటే చాల అభివృద్ధి పనులు చేసినామని, అలాగే తెలంగాణా క్రీడా ప్రాంగణాలు ఏర్పాటుకు చర్యలు చేపడుతున్నామని పట్టణ ప్రగతిలో భాగముగా పట్టణములో సమస్యలను గుర్తించి వెను వెంటనే పరిష్కరిస్తామని, మాడర్న్ ధోబి గార్ట్స్, బయో మైనింగ్, ఇంటింటికి మిషన్ భగీరథ నీరు, డిజిటల్ డోర్ నెంబర్లకు చర్యలు చేపడుతున్నామని, అలాగే రాబోవు భవిష్యత్ అవసరాలను దృష్టిలో వుంచుకొని నూతన మాస్టర్ ప్లాన్ ను అమలు పరుచుటకు చర్యలు చేపడుతున్నామని తెలిపారు, మా పాలకవర్గం జగిత్యాల పట్టణం అభివృద్ధి మరియు సంక్షేమం దిశగా కృషి చేస్తున్నామని కావున ప్రజలందరూ సహకరించి





పట్టణ అభివృద్ధికి తోడ్పడగలరని కోరినారు. ఇట్టి సమావేశములో (25) ఎజెండా అంశములను ముఖ్యంగా పారిశుద్ధ్య వాహనములకు మరమ్మత్తులు, నీటి సరఫరా వార్షిక నిర్వాహణ వ్యయములకు, హరితహారమునకు కాలవసిన మిషినరి అంశములను కౌన్సిల్ యందు ప్రవేశ పెట్టగా గౌరవ సభ్యులు ఆమోదము తెలిపినారని తెలియచేసారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ స్వరూపరాణి, కౌన్సిల్ సభ్యులు, కొ–ఆప్షన్ సబ్యులు, డి. ఈ రాజేశ్వర్, జే.ఎ.ఒ. గణేష్, మున్సిపల్ అధికారులు, వివిధ శాఖల అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు.

# రైతులు పాడి పశువులను పెంచాలి

**చిల్పూర్ మే24 (ప్రజామంటలు):** మండలంలోని కృష్ణాజి గూడెం గ్రామంలోని శ్రీ కృష్ణ పాల ఉత్పత్తిదారుల సహకార సంఘం సోసైటీ అధ్యక్షులు సాదం రమేష్ అధ్యక్షతన జనగాం (డ్యూపుటి డైరెక్టర్) డిడి ఉపసంచాలకులు ధన్ రాజ్ సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో నడిచే అటువంటి విజయ డైరి పాడి రైతులకు అన్ని రంగాలలో



ముందుండి పాడిరైతులను ఆదుకోవడానికి ప్రైవేట్ డైరీల స్కీం లకు వారి మోసాలకు పాడి రైతులు మోసపోవడం వలన పాడిరైతులు అనేక మంది పశువులను అమ్ముకుంటున్నారు. కావున ప్రైవేట్ కు దిటుగా ఈ మధ్యలో కొత్తగా స్కీం లు ప్రవేశపెట్టిన విషయం మీఅందరికి తెలియపరచడం కోసం విజయ డైరికి పాలు పోస్తే ఈల్యాబ్ లో పేరు నమోదు ఐన పాడి రైతు కూతురు వివాహం చేస్తే 5 వేల రూపాయలు. ప్రమాదకరం గా చనిపోయిన యెడల పాడి రైతుకు 5 వేల రూపాయలు ఆర్థిక సహాయం చేయబడును. పాడి పశువులకు ఇన్సూరెన్స్ సౌకర్యం కోసం 1000 రూపాయలు. డైరికి పాలు పోసే పాడిరైతుకు ఐడిరబిఐ బ్యాంక్ ద్వారా ఒక్క పాడి గేదా లేక అవు కొనుగోలు కోసం 80 వేల రూపాయలు ఇదేలోన్ తీసుకున్న వారికీ మల్లి అరునెలల తరువాత 80వేల రూపాయలు లోన్ సౌకర్యం కల్పించి వారికీ డైరి తరుపున 10వేల రూపాయలు సబ్సిడీ సౌకర్యం కల్పించడం జరుగుతుంది. కావున గ్రామ రైతులు వ్యవసాయంతో పాటు ప్రతి రైతు ఇంటికి రెండు పాడి పశువులను పెంచి పాల ఉత్పత్తి పెంచాలని. పాడి పశువులకు వైద్యం అందుబాటులోకి తేవడానికి విజయడైరి ఎంతో కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో జనగాం ఐడియబిఐ బ్యాంక్ మేనేజర్,ఘనపూర్ బిఎంసియూ మేనేజర్ లింగారెడ్డి, సూపర్ వేజర్ హన్మంత్, సోసైటీ కార్యదర్శి జక్కుల రాజు, ఉపాధ్యక్షులు సంగి రమేష్, డైరెక్టర్ లు వడ్లకొండ లక్ష్మి య్య, సాదం యాదగిరి, సాదం ఆంజనేయులు, మరపాక బుచ్చయ్య, పాడిరైతులు, కాసాని పవన్, సాదం రాజు, గద్ద సాయి, మరపాక వెంకటయ్య, దాసరి అశోక్, మాదరబోయన అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## రైతులకు భరోసా కల్పించడం కేవలం
# కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం

**జనగామ మే 24 (ప్రజామంటలు):** జనగామ మండలం పెద్దపహాడ్ గ్రామంలో మంగళవారం స్థానిక ఐకెపి సెంటర్ లో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో రైతు రచ్చబండ కార్యక్రమంలో భాగంగా రైతుల పక్షాన నిలిచి, రైతులకు పంటకు గిట్టుబాటు ధర కలిపించి వారికి భరోసా ఇచ్చే పార్టీ కేవలం కాంగ్రెస్ పార్టీ



అని జిల్లా నాయకులు అన్నారు. అదేవిధంగా రైతులకు వరంగల్ రైతు డిక్లారెక్షన్ గురించి క్లుప్తంగా అన్ని వివరాలు వివరించి కరపత్రాలు పంచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ గుండా శ్రీలతా శ్రీధర్ రెడ్డి, గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదూల రమేష్, జిల్లా కాంగ్రెస్ నాయకులు సర్వల నర్సింగరావు, వేమళ్ల సత్యనారాయణ రెడ్డి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు బనుక శివరాజ్ యాదవ్, చారబుడ్ల దయాకర్ రెడ్డి, దూడల సిద్దయ్య, మినుకురీ మహిందర్ రెడ్డి,రంగరాజు ప్రవీణ్ కుమార్, దాసరి శేఖర్, చామకూర చిరంజీవి, పిడుగు రమేష్, గ్రామ యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఒర్సు వెంకన్న, గ్రామ కాంగ్రెస్ నాయకులు కుమార్, మాజీ ఎంపీటీసీ కొమురయ్య, జిల్లా రమేష్, ఏదు లక్ష్మయ్య, నామాల బిక్షపతి, దండు కనుకయ్య, గొర్ల రాజు, శ్రీను, రమేష్, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.



## చిగురుమామిడిలో
## "రెడ్డి సింహ గర్జన"పోస్టర్ ఆవిష్కరణ

**చిగురుమామిడి మే 24 ( ప్రజామంటలు):** ఈనెల 29 తేదిన హైదరాబాద్ లో రెడ్డి సంఘాల జేఏసీ ఆధ్వర్యంలో అప్పమ్మ గారి రాంరెడ్డి నాయకత్వంలో జరిగే 'రెడ్ల సింహగర్జన' బహిరంగ సభకు మద్దతుగా మంగళవారం మండల రెడ్డి సంఘం పరిధిలోని "రెడ్డి సింహ గర్జన" పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర ముఖ్య సలహాదారు పెండ్యాల రాంరెడ్డి ఉమ్మడి కరీంనగర్ జిల్లా రెడ్డి జేఏసీ అధ్యక్షులు కూర మహిపాల్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చాడ రవీందర్ రెడ్డి, తదితరులు పాల్గొని 29 తేది న హైదరాబాద్ లో జరిగే బహిరంగ సభకు చిగురుమామిడి మండల రెడ్డి సంఘం ఆధ్వర్యంలో అధిక సంఖ్యలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.



చేల్లోజు రవి, కవిత పెళ్లి రోజు సందర్భంగా వర్ధన్ అనాధ ఆశ్రమంలో పవన్ కళ్యాణ్ హెల్పింగ్ సంస్థ ఆధ్వర్యంలో అన్నదానం. పాల్గొన్న గద్ద సాయి, రాజు, ఫణి, ముజ్జు, జోగు భాస్కర్ , ముఖ్య సలహాదారుడు కర్రె శేఖర్, మామిండ్ల సాయిరాం, తాగూర్ రంజిత్, గుజ్జుల రోహిత్, నలిన్, దిలీప్, వసీం ఖాన్, మను, నాని, ప్రశాంత్.

# దళితబంధు తెచ్చిన సంబరం...

**మెట్‌పల్లి, మే 24 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గంలోని లబ్ధిదారులకు జిల్లా కలెక్టర్ రవి, ఆర్డిఓ వినోద్ కుమార్ తో కలిసి మెట్ పల్లి విఆర్ఎం గార్డెన్స్ లో దళితబంధు యూనిట్లను పంపిణీ చేసిన ఎమ్మెల్యే



కల్వకుంట్ల విద్యాసాగర్ రావు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ మాట్లాడుతూ.... ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రవేశపెట్టిన దళిత బంధు పథకంతో దళితవాడలు నూతన వ్యాపారవేత్తలను ఆవిష్కరిస్తున్నాయని, సంపద సృష్టికి నిలయాలుగా మారుతున్నాయని నిన్న మొన్నటి దాకా కూలి పని కోసం ఎదురుచూసినవారు ఇప్పుడు తామే మరో నలుగురికి ఉపాధి కల్పిస్తున్నారని అన్నారు. ఇది దళితబంధు పథకం సాధిస్తున్న అపూర్వ విజయమని, దీన్ని దళిత బిడ్డలు సద్వినియోగం చేసుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చై ర్మన్ సుజాత సత్యనారాయణ, టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**అశ్రునివాళి**



శ్రీ సాయిలక్ష్మీ టెక్స్ టైల్స్ అధినేత, చెట్ పెల్లి కైలాసం మంగళవారం ఉదయం శివైక్యం చెందారు. వారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తున్నామన్న స్నేహితులు, శ్రేయోభిలాషులు

## కిడ్నీ శస్త్ర చికిత్సకై 3 లక్షల ఎల్వోసి
## అందజేసిన ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్

**జగిత్యాల రూరల్ మే 24 (ప్రజామంటలు):** జగిత్యాల రూరల్ మండల తక్కల పల్లి గ్రామానికి చెందిన చింతల బ్రహ్మయ్య కుమారుడు మనోజ్ కిడ్నీ సంబంధిత వ్యాధితో బాధపడుతు శస్త్ర చికిత్స నిమిత్తం ఆర్థికంగా ఇబ్బంది పడుతూ విషయాన్ని తక్కల పల్లి గ్రామ టిఆర్ఎస్ నాయకులకు తెలుపగా వారు ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ ను కలిసి మనోజ్ సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా వెంటనే స్పందించిన ఎమ్మెల్యే ముఖ్యమంత్రి కేసిఆర్ దృష్టికి తీసుకెళ్ళి చికిత్స కు అవసరమైన 3 లక్షల



రూపాయల ఎల్వోసి ని మనోజ్ తండ్రి చింతల బ్రమ్మయ్య కు ఎమ్మెల్యే క్వార్టర్స్ లో అందజేశారు.
ఎల్వోసి మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యేకు మనోజ్ కుటుంబ సభ్యులు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సారంగాపూర్ మండల రైతుబందు సమితి కన్వీనర్ కోల శ్రీనివాస్, లక్ష్మీ పుర్ గ్రామ శాఖ అధ్యక్షులు నగేష్ గౌడ్, బీర్పూర్ మండల ఉపాధ్యక్షులు గంగాధర్, నాయకులు నలువాల లక్ష్మణ్, కిష్టయ్య, తదితరులు ఉన్నారు.

# కామారెడ్డి జిల్లాలో దారుణం

**ఉరేసుకుని దంపతుల ఆత్మహత్య**

**కామారెడ్డి,మే 24:** జిల్లాలో దారుణం చోటు చేసుకుంది. ఉరి వేసుకొని దంపతులు ఆత్మహత్యకు పాల్పడ్డారు. ఈ విషాదకర సంఘటన జిల్లా కేంద్రంలోని మాయాబజార్‌లో చోటు చేసుకుంది. స్థానికుల కథనం మేరకు.. మాయాబజార్‌కు చెందిన గజవాడ కుబేరం (60) గజవాడ లక్ష్మి (55)ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డారు. కాగా, అనారోగ్య కారణాలతో వారు ఆత్మహత్య చేసుకున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. సమాచారం అందుకున్న పోలీసులు మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం కామారెడ్డి ఏరియా దవాఖానకు తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# కేంద్ర,రాష్ట్ర సంబంధాలను నిర్వచించాలి

గవర్నర్ల పాత్రతో పాటు కేంద్ర రాష్ట్ర సంబంధాలను కొత్తగా నిర్వచించుకోవాల్సిన అవసరం, ఆగత్యం ఏర్పడింది. ఇటీవల గవర్నర్ల పాత్రపై తరచూ వివాదాలు చెలరేగుతున్నాయి. తెలంగాణలో తమిళసై తీరు, కేరళలో అరిఫ్ మహ్మద్ ఖాన్, బెంగాల్లో గవర్నర్..ఇలా విపక్ష పార్టీల పాలిత రాష్ట్రాల్లో వివాదాలు తలెత్తు తున్నాయి. నిజానికి కేంద్రం బాధ్యతలు,రాష్ట్రాల పరిమితులు, పన్నుల షేరింగ్ సహా అన్ని అంశాలను చర్చించాలి. దీనికితోడు ఇటీవల పంచాయితీలకు నేరుగా నిధులు ఇవ్వడాన్ని తెలంగాణ సిఎం కెసిఆర్ తప్పుపట్టారు. నీటి వాటాలు తేల్చడం లేదు. కృష్ణా,గోదావరి జలాల్లో వాటాల కోసం ఎపి, తెలంగాణల మధ్య వివాదాలు తీవ్రం అవుతున్నాయి. నీటి పంచాయితీ తెంపండని అన్నా కేంద్రం ప్రేక్షక పాత్ర వహిస్తోం ది. ఈ క్రమంలో రాజ్యాంగంలో ఉన్న నియమాలు అమలవుతున్నాయా లేదా అన్న చర్చ చేయాలి. కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలు బెడిసి కొట్టడం వంటి కారాణల వల్ల ప్రజలకు ఇబ్బందులు ఏర్పడుతున్నాయి. ప్రధాని వచ్చినప్పుడు అధికారిక కార్యక్రమాల్లో కూడా సిఎంలు పాల్గొనకపోవడం అన్నది ధిక్కరణ కిందకు వస్తుంది. రాజకీయ విభేదాలు వేరు..అధికారిక కార్యక్రమాలు వేరన్న విషయం మరచి పోయి ప్రవర్తిస్తు న్నారు. గతంలో ఇక్రిశాట్ ఉత్సవాలకు ప్రధాని మోడీ హాజరుకాగా, సిఎం కెసిఆర్ ఆ కార్యక్రమానికి హాజరు కాలేదు. ఇలాంటి ఘటనలే బెంగాల్లోనూ ఉన్నాయి. వీటిపైనా నిర్వచించాలి. గతంలో నీతి ఆయోగ్ పాలక మండలి సమావేశంలో సమస్యలను ఏకరువు పెట్టినా అవి అమలు కావడం లేదు. సంధానకర్తగా ఉండాల్సిన నీతి ఆయోగ్ తన పరిమితి మేరకు పనిచేస్తుందా లేదా అన్నది కూడా ముఖ్యమే. నీతి ఆయోగ్ ప్రారంభించి సమయంలో కనిపించిన స్ఫూర్తి లోపించింది. నీతి ఆయోగ్ ఏర్పాటు దశలో ప్రదాని మోడీ ఆనాడు చేసిన ప్రకటనకు భిన్నంగా నీతి తప్పిన ఆయోగ్‌గా అవతరించింది. సహకార సమాఖ్య సూత్రాలకు అనుగుణంగా మొత్తం దేశాన్ని ముందుకు తీసుకెళ్లాలంటే ఆయా రాష్ట్రాలకు తగిన గౌరవం ఇచ్చి వారిని కూడా ఇందులో భాగస్వాములను చేయాల్సి ఉంది. రాష్ట్రాలను కలుపుకుని ముందుకు సాగాల్సిన కేంద్రం ఆ దిశగా పని చేయడం లేదు. మళ్లీ పాతపద్ధతిలోనే సాగుతోంది. నీతి ఆయోగ్ లక్ష్యాలను విస్మరించారు. జిఎస్టీని సమర్థించిన ఆయా రాష్ట్రాల సిఎంలే ఇప్పుడు దాని బారి నుంచి రక్షించాలని కోరుకుంటున్నారు. వివిధ రంగాలపై అదిచూపిస్తున్న చెడు ప్రభావాన్ని విశ్లేషించు కోవాల్సిన కేంద్రప్రభుత్వం మొండిగా వ్యవహరి స్తోందే తప్ప ప్రజల కోణంలో ఆలోచించడం లేదు. బ్యాంకు ల్లో దాచుకున్న డబ్బును సొంత అవసరాలకు తీసుకోవడానికి కూడా ఇబ్బంది పడటాన్ని గ్రామాల్లో ఇప్పటికీ చూస్తున్నాం. నగదు ఉపసంహారణపై ఎన్నో ఆంక్షలు పెట్టారు. ఇలాంటి వాటివల్ల ప్రజలు ఇబ్బంది పడుతూనే ఉన్నారు. ఆహారధాన్యాల ధరలు పెరుగుతూనే ఉన్నాయి. అయినా ధరలు అందుబాటులో లేవు. ఇలా రాజకీయపార్టీలకు అధికారమే తప్ప ప్రజలు కనబడడం లేదు. ఎంపిలు,ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీ లు, గవర్నర్ వ్యవస్థ ఇలా ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి బదులు నానాటికి దిగజారు స్తున్నాయి. ప్రజల డబ్బు నీళ్లప్రాయంగా ఖర్చవుతోంది. రాజకీయాల్లో ఎదుటి పక్షాలను ఢీకొట్టేందుకు తమ తెలివి తేటలను ఉపయోగిస్తున్న పాలకులు ప్రజల సమస్యలు పరిష్కరించడంలో శ్రద్ద చూపడం లేదు. ఈ దశలో ఇలాంటి ప్రజాస్వామ్యం కొనసాగితే మరో 75 ఏళ్లయినా మన భారత్ రాత మారదు. ఆజాదీకా అమృత్ మహోత్సవం పేరిట ఉత్సవాలు చేసుకుం టున్నాం. ఈ క్రమంలో 75 ఏళ్ల స్వాతంత్ర్య కాలంలో సాధించిన ప్రగతితో పాటు మనం ఎదుర్కొంటున్న సమస్యలపైనా చర్చించాల్సిన అవసరం ఉంది. రాజకీయ




సంస్కరణలు రావాలి. పాలకుల తీరులో మార్పు రావాలి. ప్రజాధనం వృధా ఖర్చులకు కళ్లెం పడాలి. ముక్కుపిండి వసూలు చేస్తున్న పన్నులను పాలకుల విసలాలకు ఖర్చు చేసుకుంటున్నారు. ప్రత్యేక విమానాల్లో సొంత పనులకు వెళుతున్నారు. దానికి అధికార ముసుగేస్తున్నారు. ఈ క్రమంలో రాజ్యాంగం ఏ మేరకు ఎంతవరకు అమలు సాధించామన్నది పాలకులుగా రాజకీయ పార్టీల నేతలు మననం చేసుకోవాలి. అందరికీ సమన్యాయం అందుతుందా అన్నది చూడాలి. నేలవిడిచి సాము చేసే విధంగా దేశీయంగా ఉత్పత్తులపై దృష్టి పెట్టి స్వయం సమృద్ధి సాధించకుండా దావోస్ లాంటి వేదికలపై పెట్టుబడులకు వెంపర్లాడుతున్న విధానం పోవాలి. దేశీయంగా ఉన్న సాంకేతికత ను ఉపయోగించుకుని యువతను స్వయం సమృద్ధికి సన్నద్ధం చేయాలి. వ్యవసాయం, అనుబంధ రంగాలను అభివృద్ధి చేస్తే ఈ దేశం ఇతర దేశాలకు ఆహారధాన్యాలను ఎగుమతి చేయగలదు. సింగపూర్, మలేషియా తదితర చిన్నదేశాలను ఆదర్శగా తీససుకుని ఆయా రాష్ట్రాలు స్వయం సమృద్ధి సాధించే ప్రణాళికలతో సాగాల్సిన అవసరాన్ని గుర్తించాలి. ప్రజలు సంపూర్ణ సాధికారిత సాధించేలా పథకాలు అమలు కావడం లేదు. నిరుద్యోగ సమస్య రోజురోజుకు పెరుగుతోంది. ఆరోగ్యం అందని ద్రాక్షగా మారింది. విద్య విలాసవస్తువుగా మారింది. ఇలాంటి అసమనాతలను రూపుమాపేందుకు పాలకులు చిత్తశుద్ధితో కృషి చేయాలి. ఆనాటి పాలకుల దూరదృష్టి లోపం కారణంగా మనకు వారసత్వంగా వచ్చిన సకల అవలక్షణాలు ప్రజలను ఇంకా దరిద్రంలోనే ముంచె త్తుతున్న వేళ పాలకులు గతాన్ని నెమరేసుకుని ముందుకు సాగాల్సిన వేళ ఇది. ఇంతకాలం ఎక్కడ లోపం ఉందో గుర్తించి అవలోకనం చేసుకోవాలి. ఆత్మపరిశీలన చేసుకోవాలి. విద్యావైద్య రంగం ఎందుకు వెనక బడి ఉందో తెలుసుకోవాలి. ఆహారధన్యాలను ఇంకా ఎందుకు దిగుమతి చేసుకుంటున్నామో ఆలోచన చేయాలి. రాజకీయ దృక్కోణంలో కాకుండా అభివృద్ధి కోణంలో పాలన చేయాల్సిన విషయాన్ని పాలకులు వంటబట్టించు కోవాల్సి ఉంది. ఐదేళ్లు అధికారంలోకి రాగానే మరో ఐదేళ్లు గద్దెపై ఉండడ మెలా అన్న ఆలోచన చేయడం వల్లనే భారత్ 75 ఏళ్ల తరవాత కూడా ఇంకా దారిద్య్రం, నిరక్షరాస్యత, వసతుల కొరత, ఆహారధాన్యాల కొరతతో అలమటిస్తోంది. ఇదంతా పాలకుల దృష్టి లోపంగా చూడాలి. అందువల్ల కేంద్రరాష్ట్ర సంబంధాలను కొత్తగగా నిర్వచించుకోవాల్సిన సమయం ఆసన్నమైంది.




## సాహితీ ప్రేమికులైన పాఠకులకు ప్రత్యేకం

" ప్రజా మంటలు" తెలంగాణ జాతీయ దినపత్రికలో రేపటి నుండి ప్రతి రోజు, " నేటి కథ" శీర్షికన ఒక కథను ప్రచురించనున్నామని తెలుపుటకు సంతోషిస్తున్నాం. రచయితలు తమ కథలను mantalukathalu@gmail.comకు పంపవచ్చు...

-ఎడిటర్.

# వింతప్రాణి

కుందేలు ఒకసారి సముద్రపు ఒడ్డుకు వెళ్ళింది. అది నీటిలో దిగేసరికి దానిని ఒక వింత ప్రాణి పట్టుకుంది. అప్పుడు కుందేలు ధైర్యంగా "మిత్రమా! నేను అడవిలో క్రూర మృగాల బాధ పడలేకనే ఇక్కడకు వచ్చానంటే ఇక్కడ నీ బాధ. " అని దానితో అంది. అప్పుడు ఆ వింతప్రాణి " నీ బాధ ఏమిటో నాకు చెప్పు.నేను నీకు సాయం చేస్తాను " అని కుందేలుతో అంది. అప్పుడు కుందేలు క్రూర మృగాలు తమను అడవిలో పెడుతున్న బాధలను గురించి, నక్క వాటికి సాయపడుతున్న సంగతిని చెప్పింది. అప్పుడు ఆ వింతప్రాణి కుందేలును అక్కడే ఉండాలని చెప్పి అది అడవికి వెళ్ళింది. ఆ వింతప్రాణి అడవిలోనికి వెళ్లగానే అక్కడ దానికి ఎదురుగా ఒక నక్క కనిపించింది. అప్పుడు అది నక్కతో " నాకు నక్కను మింగాలని ఉంది. కానీ ఇంత వరకూ దాన్ని నేను చూడలేదు. అది ఎక్కడ ఉందో నీవు చెప్పగలవా" అని అది నక్కనే ఎదురు ప్రశ్నించింది.

అప్పుడు నక్క దానిని చూసి భయపడింది.. వెంటనే వింతప్రాణి "నేను సముద్రం నుండి వచ్చాను. ఇక్కడ జంతువులను ముఖ్యంగా క్రూర మృగాలను,నక్కలను వేటాడి తినాలని నాకు కోరికగా ఉంది. నక్క మాంసం చాలా రుచిగా ఉంటుందని నేను విన్నాను. అందు కొరకే ఇక్కడికి వచ్చాను "అని అంది. ఆ మాటలు విని నక్క తనను అది గుర్తించనందుకు సంతోషించి "నేను ఆ నక్కను వెంటనే ఇక్కడికి పంపిస్తాలే "!అని చెప్పి, 'బ్రతుకు జీవుడా 'అంటూ పరుగు తీసింది. అది ఆ వింత ప్రాణి గురించి అన్ని జంతువులకు చెప్పింది. ఆ నోటా ఈ నోటా ఈ మాటలు సింహం చెవిలో పడ్డాయి. సింహం నక్కను పిలిపించి ఆ వింతప్రాణిని చూపించమంది. నక్క దానికి భయపడి దూరం నుండే ఆ ప్రాంతాన్ని సింహానికి చూపించింది. సింహం అక్కడ కనిపించిన పసుపు రంగులో ఉన్న ఆ వింత ప్రాణిని పట్టుకోబోయింది. అది తప్పించుకొని ఒక చెట్టు చాటుకు వెళ్లి , కనబడకుండా మాయమైంది. వెంటనే సింహం నక్క వద్దకు వచ్చి" నీవు చెప్పిన ఆ వింత ప్రాణి ఆకుపచ్చ రంగులో ఉందని చెప్పావు. కానీ నాకు అక్కడ పసుపురంగులో ఆ వింత ప్రాణి కనబడింది. నీవు ఒకసారి వచ్చి చూడు. నేను దానిని పట్టుకుంటాను" అని అంది. నక్క భయపడింది. కానీ సింహానికి ఎదురు జవాబు చెప్పలేక దాని వెనుకనే బిక్కుబిక్కుమంటూ వెళ్ళింది. దూరంనుండే వాటిని చూసిన ఆ వింతప్రాణి ఈసారి గులాబీ రంగులోనికి మారింది. సింహం దాన్ని చూపించి "నీవన్నది ఇదేనా!" అని అడిగింది. "కాదు మృగరాజా! అది ఆకుపచ్చ రంగులో ఉంది. మీరేమో పసుపు రంగులో ఉన్నది చూశానని



అంటున్నారు. ఇది గులాబీ రంగులో ఉంది. ఈ లెక్కన ఇక్కడకు ఇటువంటి వింత ప్రాణులు చాలానే చేరుకున్నట్లు నాకు అనిపిస్తుంది. మీరు కూడా జాగ్రత్త. ఎందుకంటే అవి అన్ని జంతువులను మింగడానికి ఇక్కడకు వచ్చినట్లుగా నాకు అనిపిస్తుంది" అని అంది. ఆ మాటలు విని సింహం కూడా భయపడి పారిపోవడం ప్రారంభించింది. దాని వెనక నక్క కూడా పరిగెత్తింది. సింహం చివరకు జంతువుల సమావేశం ఏర్పాటు చేసి ఆ వింత ప్రాణుల గురించి తెలిపింది. అప్పుడు జంతువులు అన్నీ వాటి నుండి తమను కాపాడమని సింహాన్ని కోరాయి. చివరకు సింహం వాటి వద్దకు ఒక దూతను పంపడానికి నిశ్చయించింది. కానీ అక్కడకు వెళ్లడానికి అన్ని జంతువులు భయపడ్డాయి. అప్పుడు ఒక కోతి ముందరికి వచ్చింది. సింహం కోతిని ఎలాగైనా ఆ వింత ప్రాణులను తిరిగి సముద్రానికి పంపించమని కోరింది. కోతి సరేనని ఆ వింతప్రాణి వద్దకు వెళ్లి దానితో "మిత్రమా! ఇక్కడ నుండి మీరందరూ వెళ్ళండి. మీరు ఇక్కడ ఉంటే మా ప్రాణాలకే ప్రమాదం "అని అంది. ఆ వింతప్రాణి నవ్వి కోతితో "ఈ అడవి అందాలు చాలా బాగున్నాయి. చెట్ల సంఖ్య మాత్రం తక్కువగా ఉంది. ఒక షరతుపై మేము వెళతాములే!" అని చెప్పింది. ఆ షరతును చెప్పమంది కోతి. ఆ వింతప్రాణి కోతితో " క్రూరమృగాలు ఇకపై చిన్న ప్రాణులను హింసిస్తే మేము ఊరుకోము. మేము ఆ క్రూరమృగాల భరతం పట్టడానికే ఇక్కడకు వచ్చాము. అవి మాకు అలా మాట ఇస్తేనే మేము ఇక్కడి నుండి వెళ్తామని, మీ రాజైన సింహానికి చెప్పు "అని అంది. కోతి సింహం వద్దకు వచ్చి" మృగరాజా! అవి మీ క్రూరమృగాలు చిన్నచిన్న ప్రాణుల జోలికి పోవద్దని అంటున్నాయి. మీరు చిన్నచిన్న ప్రాణులను బ్రతుకనిస్తానని మాట ఇస్తే అవి తాము సముద్రానికి వెళ్తామని నాతో చెప్పాయి" అని అంది. ఆ మాటలు విని సింహం, పెద్దపులి, చిరుతపులి ,నక్క వంటివి అందుకు అంగీకరించాయి. కోతి వెళ్లి ఆ వింతప్రాణికి ఈ సంగతి తెలుపగానే అది అడవి నుండి వెళ్లిపోయింది. ఈ విషయం అది కుందేలుకు తెలపగానే కుందేలు సంతోషంతో అడవికి తిరిగి వచ్చింది. ఆ వింత ప్రాణుల భయంతో క్రూరమృగాలు చిన్న చిన్న ప్రాణుల జోలికి వెళ్లడం మానేశాయి. చిన్న చిన్న ప్రాణులన్నీ నిజం తెలుసుకొని కుందేలుకు తమ కృతజ్ఞతలను తెలియజేశాయి.

– సంగనభట్ల చిన్న రామ కిష్టయ్య ధర్మపురి 9908554535.

# చిరంజీవి హన్మంతుడు

## వైశాఖ కృష్ణ దశమి హన్మాన్ జయంతి

అశ్వథామ బలిర్వ్యాస : హనుమాన్ శ్చ విభీషణ: కృప : పరశురామశ్చ సప్తైతే చిరజీవిన: మార్కండేయస్తు అష్టమ: ప్రోక్త : అశ్వత్థామ, బలి చక్రవర్తి, వ్యాసుడు, హనుమంతుడు, విభీషణుడు, కృపాచార్యుడు, పరశురాముడు, మార్కండేయుడు తదితరులను చిరంజీవులుగా భావిస్తారు. ఒక కల్పం... నాలుగు వందల ముప్పయి రెండు మిలియన్ల సంవత్సరాలు జీవించే ఎనిమిది మంది చిరంజీవులలో ఒకరైన హనుమంతుని జయంతి ప్రత్యేకత కలిగి ఉంది. భారతావనిలో వివిధ ప్రాంతాలలో హన్మాన్ జయంతిని వివిధ మాసాలలో జరుపు కుంటారు. ఆంజనేయుడు, హనుమంతుడు, హనుమాన్, బజరంగబలి, మారుతి, అంజనిసుతుడు వంటి ఎన్నో పేర్లతో హనుమంతుని ఆరాధిస్తారు. ఉత్తర భారత దేశంలో వారణాసిలో సంకట మోచన దేవాలయం, అయోధ్యలో హన్మాన్ గార్హి దేవాలయాలలో ఈ పర్వదిన వేడుకలను ఘనంగా నిర్వహిస్తారు. తమిళనాడు, కేరళ రాష్ట్రాలలో "మార్గళి" మాసం అనగా డిసెంబర్ లేదా జనవరిలలో జరుపు కుంటారు. ఒరియా క్యాలెండర్ ప్రకారం విషుభ సంక్రాంతి మొదటి రోజున వైశాఖంలో పాటించే ఆచారం ఉంది. అలాగే తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, కర్నాటకలలో వైశాఖ కృష్ణపక్ష మందు పెద్ద హన్మాన్ జయంతిగా జరుపుకునే సాంప్రదాయం ఉంది. చైత్ర పౌర్ణమి (చిన్న హన్మాన్ జయంతి)తో ప్రారంభించి, హన్మాన్ దీక్షలను వైశాఖ కృష్ణ పక్ష దశమి (పెద్ద హన్మాన్ జయంతి)కి ముగిసేలా 41రోజుల మండల దీక్షలను చేపట్టడం ఆనవాయితీగా, సాంప్రదాయ సిద్దంగా వస్తున్నది. ప్రధానంగా రామాయణంలో హనుమంతుని పాత్ర అద్వితీయం. రామాయణంలోని ఆరు కాండల్లోని చివరి మూడు కాండల్లో కథ నడిచిన మహనీయుడు హనుమంతుడు. హనుమంతుని స్తుతించే హనుమత్కవచాన్ని ఆంజనేయాలయంలో లక్ష ఇరవై అయిదు సార్లు పఠించిన వారికి గాలిలో ఎగిరే శక్తి, అణిమాద్యష్టసిద్ధులు లభ్య మవుతాయని నమ్మకం. ప్రేతపతి అయిన శివునికి ఎంత భూతాల మీద ఆధిపత్యం ఉందో హనుమంతునికి అట్టిది కలదని భావిస్తారు. పంచభూతాలను వశం చేసుకున్న పరమాత్ముడు ఆయన.. జ్ఞానేంద్రియాలను నియంత్రణలో ఉంచుకోగలిగిన మహాశక్తిశాలి. అందుకే గ్రహ పీడకు ఆంజనేయుని కొలుస్తారు. ఉన్మాద రోగాలకు ఆంజనేయ ప్రదక్షిణలు చేస్తారు. చిన్న పిల్లలకు ఆంజనేయ బొమ్మ చెక్కిన యంత్రపు బిళ్ళలను మెడలో కడుతారు. పిల్లలు, పెద్దలు ఆపత్సమయాలలో, భయం కలిగే వేళలలో ఆంజనేయ దండకం చదువడం చిరకాలంగా అనుసరిస్తున్న సంప్రదాయం. శివాజీ గురువైన సమర్థ రామదాసు హనుమంతుని భక్తుడు



కాగా, మహారాష్ట్రుల జెండా మీద గదాపాణియైన హనుమంతుడు ఉంటారు. పాండవ మధ్యముడైన అర్జునుని జెండాపై ఉపవిష్టుడై హనుమంతుడు మహా భారత యుద్ధంలో అర్జునునికి రక్షణగా ఉన్న గాథ అందరికీ తెలిసిందే. హనుమంతుడికి స్వర్గ ప్రాప్తి లభించినా, పవనసుతుడు అందుకు అంగీకరించక, తాను భూమిపైనే రాముడి భక్తుడిగా కలకాలం ఉండిపోతానని కోరుకుంటాడు. అందుకు శ్రీ రాముడు కూడా ఒప్పుకుంటాడు. ఈ కారణంగానే భూమిపై రాముడిని ఇప్పటికీ భజనలు, కీర్తనలతో కొలుస్తున్నారు. ఆజన్మ బ్రహ్మచారిగా ఉన్న ఆంజనేయుడు, అవతార పురుషుడు అయిన శ్రీ రాముడినే తన హృదయంలో బంధించి భక్తిలో ఎవరికీ సాటి లేదని చాటాడు. హనుమంతుడు సీతా రాముల దాసునిగా, రామ భక్తునిగా, విజయ ప్రదాతగా, రక్షకునిగా హిందూ మతములో అత్యంత భక్తి శ్రద్ధలతో కొలువబడే దైవంగా నిత్య పూజలు అందుకుంటున్నాడు. ప్రతి గ్రామానికీ ఆయన క్షేత్ర పాలకుడు. అంటే గ్రామ రక్షకుడు. భగవద్దాసులలో సాటిలేని ఆంజనేయుని పూజకు ఉద్దిష్టమైన చైత్ర పూర్ణిమతోపాటు, వైశాఖ బహుళ దశమి నాడు కూడా ప్రత్యేక అర్చనలు, పూజాదులు నిర్వహించడం సదాచార సాంప్రదాయంగా వస్తున్నది. రావణుని బారి నుండి శనిని ఆంజనేయుడు కాపాడుతాడు. అందుకు రుణపడిన శనీశ్వరుడు.. హనుమంతుడిని సేవించేందుకు ఉద్యుక్తుడవుతాడు. అయితే తన భక్తులకు శని ప్రభావం లేకుండా చూడాలని శనీశ్వరుడిని హనుమ అడుగుతాడు. అప్పటి నుంచి హనుమంతుడిని కొలిచేవారిపై శని చెడు ప్రభావం ఉండదనే విశ్వాసంతో, శని దేవుని పూజించేవారు తప్పనిసరిగా అంజన్నను కొలుస్తారు. అసమాన భక్తాగ్రేసరుడు, ఆదర్శ పురుషుడు, నమ్మిన బంటు, సంస్కృతాద్యనేక భాషలు, వ్యాకరణాది శాస్త్రాలు, సంగీతాది కళలలో నిష్ణాతుడు అయిన చిరంజీవి ఆంజనేయుని నమ్ముకొని, భక్తి శ్రద్ధలతో, హనుమాన్ చాలీసా రోజూ పఠిస్తే శని చెడు ప్రభావం సోకదని భక్తుల ప్రగాఢ విశ్వాసం.



రామ కిష్టయ్య సంగన భట్ల...
9440595494

# బ్యాంకులు సామాన్యులకు చేరువ కావాలి

## మిశ్రమ ఆర్థిక వ్యవస్థకు అనుగుణంగా సాగాలి

న్యూఢిల్లీ,మే24: మనది మిశ్రమ ఆర్థిక వ్యవస్థ. దీనికితోడు ప్రజలు కడుపు కాల్చుకుని పొదుపు చేస్తుంటారు. రేపటి అసవరాలకు గాను పొదుపును అలవాటుగా మార్చుకున్నారు. ఇలా కూడబెట్టినదంతా సంపాదనకింద చూపాలంటే ఎలా సాధ్యమన్నది పాలకులు ఆలోచన చేయడం లేదు. బ్యాంకుల్లో వేసిన ప్రతిపైసాకు లెక్క చెప్పడం సాధ్యం కాదు. అతిగా డబ్బులు పోగయితే దానిగురించి అడగవచ్చు. ఆదాయం చూపమనికోరవచ్చు. కానీ 50 వేలకే లెక్కలు అడగడం వల్ల ప్రజలు బ్యాంకుల వైపు పోవడం లేదు. దాచుకోవాల్సిన డబ్బు విషయంలో ఓ విధానం అంటూ ఉండాలి. అది అక్రమమా సక్రమమా అన్నది గుర్తించకుండా డబ్బు కనిపిస్తే దానిపై పన్ను వేయడం, ఐటి దాడులు చేయడం వల్ల డబ్బులు దాచుకునేందుకు విదేశాలపై ఆధారపడుతున్నారు. నిజానికి దేశంలో నల్లధనం, అవినీతి పోవాలంటే రాజకీయ పార్టీల నుంచే ప్రక్షాళన మొదలవ్వాలి. నల్లధనం రూపంలో రాజకీయ పార్టీలు విరాళాలు తీసుకుని ఓటర్లను కొనుగోలు చేయడానికి వాడుతున్నాయి. ఎన్నికలు అయ్యాక తగిన మెజారిటీ సమకూరని సందర్భాలలో ఎమ్మెల్యేలు లేదా ఎంపీల బేరసారాల కోసం ఈ నల్లధనాన్నే వాడుతున్నారు. వ్యాపారులు, పారిశ్రామిక వేత్తలు రాజకీయ పార్టీలకు ఇస్తున్న విరాళాలలో అత్యధిక భాగం నల్లడబ్బు రూపంలోనే ఉంటోంది. ఈ పరిస్థితిని నివారించకుండా ఎన్ని సంస్కరణలు చేసినా ఫలితం ఉండదు. ప్రజలకు అందని నగదు రాజకీయ పార్టీలకు మాత్రం లభిస్తోంది.

ఎన్నికల్లో ఆయా పార్టీలు వందల కోట్ల రూపాయలు ఖర్చు చేస్తున్న వైనం చూస్తున్నాం. అన్నిరంగాల్లో మనం ముందంజ వేయాల్సిన దశలో ఇంకా దిగుబడులపై ఆధారపడుతూ ఎగుమతుల విషయంలో లక్ష్యం లేకుండా సాగుతున్నాం. మనం చేపట్టిన సంస్కరణలు ఫలితాలు ఇవ్వడం లేదన్న విషయాన్ని గుర్తించడం లేదు. ఎన్నికలలో డబ్బు అవసరం లేకుండా సంస్కరణలు తీసుకుని రాకుండా ఎన్ని చర్యలు తీసుకున్నా లాభం లేదు. రాజకీయ పార్టీల ప్రధాన లక్ష్యం అధికారమే కనుక, ఆ అధికారం కోసం ఎంతకైనా తెగబడ తాయని ఈ 75 ఏళ్లలో నిరూపితం అయ్యింది. ఆ క్రమంలోనే ఖర్చు వందలు, వేల కోట్ల రూపాయలకు చేరిపోయింది. దేశంలో ఇప్పటికీ సరైన ప్రజారోగ్య వ్యవస్థ లేదు. వ్యవసాయరంగం కుంగి కృషించిపోతోంది. రైతులు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ఆహార ధాన్యాలకు మద్దతు ధరలు అందడం లేదు.

విద్య మిథ్యగా మారింది. ఉద్యోగాల కల్పన అంతంత మాత్రంగానే ఉంది. ఈ అసమానతల తొలగింపునకు రాజకీయ సంకల్పం బలంగా ఉండాలి. ప్రధానంగా బ్యాంకులను ప్రజలకు చేరువ చేయాలి. డబ్బులను ధైర్యంగా బ్యాంకుల్లో వేయగలగాలి. ఇబ్బడిముబ్బడిగా బ్యాంకులు వేస్తున్న వడ్డింపులు దారుణంగగా ఉన్నాయి. టిడిఎస్ విధానంలోనూ మార్పులు రావాలి. ఆర్థక రంగంపై సంస్కరణలపై ఆలోచన చేయాలి.

# కరీంనగర్‌లో నేడు బిజెపి ఏక్తా యాత్ర

## సమాయత్తం చేస్తున్న బిజెపి శ్రేణులు



కరీంనగర్,మే 24: హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 25న కరీంనగర్‌లోని వైశ్య భవన్ నుంచి హిందూ ఏక్తా యాత్ర చేపడుతున్నట్లు బీజేపీ ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు నగరంలో ఈ యాత్ర చేపట్టనున్నారు. తెలంగాణలోని హిందూ సమాజ ఐక్యతను చాటిచెప్పేందుకు నిర్వహించే ఈ యాత్రకు వేలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని స్థానిక బిజెపి నేతలు పిలుపునిచ్చారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 12 సంవత్సరాలుగా కరీంనగర్‌లో హిందూ ఏక్తా యాత్రను నిర్వహిస్తున్నామని, కొవిడ్ కారణంగా రెండేళ్లపాటు ఈ యాత్రను నిర్వహించలేక పోయామని అన్నారు. ఈసారి భారీ ఎత్తున కరీంనగర్‌లోని వైశ్యభవన్ నుంచి హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. వేలాదిమంది హిందూ బంధువులు ఈ యాత్రకు తరలివచ్చి తెలంగాణలోని హిందూ సమాజ సంఘటిత శక్తిని, ఐక్యతా స్ఫూర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. ఈసారి సింగపూర్, దుబాయ్ సహా విదేశాల నుంచి పెద్ద ఎత్తున యువత ఈ యాత్రలో పాల్గొనేందుకు వస్తున్నారని అన్నారు. ఈసారి హిందూ ఏక్తా యాత్రకు సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనంద స్వామిజీ అతిథిగా హాజరై భక్తులకు మార్గదర్శనం చేయబోతున్నారన్నారు.ఈ యాత్రలో భాగంగా భక్త హనుమాన్, శ్రీరామ చంద్రస్వామి విగ్రహాలను తయారు చేశామని అన్నారు. ఈసారి పెద్ద ఎత్తున హనుమాన్ వేషధారులు ఈ యాత్రలో పాల్గొంటారని అన్నారు. ఈ నెల 25న సాయంత్రం 4:30 గంటలకు కరీంనగర్ వైశ్య భవన్ నుంచి యాత్ర ప్రారంభమవుతుందన్నారు.

# కోనసీమ ఆందోళన ఉద్రిక్తం

## ఎమ్మెల్యే ఇంటికి ఆందోళనకారుల నిప్పు

## లాఠీఛార్జీతో చెదరగొట్టిన పోలీసులు

## కలెక్టరేట్ ముట్టడికి ఆందోళనకారుల యత్నం

## ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగం

## పట్టణంలో 144 సెక్షన్ విధించిన పోలీసులు

## పరిస్థితిని సమీక్షించిన ఏలూరు రేంజ్ డీఐజీ పాలరాజు



అమలాపురం,మే 24: అమలాపురంలో విధ్వంసం కొనసాగుతోంది. ఏలూరు రేంజ్ డీఐజీ పాలరాజు అమలాపురం చేరుకుని, పరిస్థితిని సమీక్షించారు. రాజమండ్రి, కాకినాడ, కృష్ణా జిల్లాల నుంచి అదనపు బలగాలు తరలించారు. ఇంకా రోడ్లపై వేలాదిమంది ఆందోళనకారులు ఉన్నారు. ఆందోళన విరమించి వెళ్లి పోవాలని నిరసనకారులను పోలీసులు కోరారు. కోనసీమ జిల్లా ను కొనసాగించాలని జేఏసీ నేతలు, యువకులు ఆందోళనకు దిగాయి. కలెక్టరేట్ భవన్‌ను ముట్టడించేందుకు యత్నించారు. పోలీసులు అడ్డుకోవడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారింది. మంత్రి విశ్వరూప్, ఎమ్మెల్యే సతీశ్ ఇంటికి ఆందోళనకారులు నిప్పు పెట్టారు. పరిస్థితిని డీఐజీ పాలరాజు సమీక్షించారు. ఆందోళనకారులు ఒక్కసారిగా రోడ్లపైకి వచ్చారని ఆయన చెప్పారు. దాడులు చేసిన ఆందోళనకారులపై చర్యలు ఉంటాయన్నారు. సీసీఫుటేజ్ ద్వారా ఆందోళనకారులను గుర్తిస్తామని... అమలాపురం పూర్తిగా పోలీసుల ఆధీనంలోనే ఉందని చెప్పారు. పుకార్లను ఎవరూ నమ్మవద్దని.. హింసాత్మక సంఘటనకు పాల్పడితే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. యువత హింసకు పాల్పడి భవిష్యత్ నాశనం చేసుకోవద్దని డీఐజీ పాలరాజు సూచించారు. కోనసీమ జిల్లా ను కొనసాగించాలని స్థానిక జేఏసీ నేతలు, యువకులు ఆందోళనను కొనసాగిస్తున్నారు. దీంతో పోలీసులు ఆందోళనకారుల్ని అదుపు చేసేందుకు గాల్లోకి కాల్పులు జరిపారు. పరిస్థితిని అదుపులోకి తీసుకువచ్చేందుకు తీవ్రంగా ప్రయత్నిస్తున్నారు. ఆందోళనకారులపై టియర్ గ్యాస్ ప్రయోగించారు. మరోవైపు ముమ్మిడివరం వైసీపీ ఎమ్మెల్యే పొన్నాడ సతీష్ ఇంటిని ఆందోళనకారులు దగ్గం చేశారు. హౌసింగ్‌బోర్డు కాలనీలోని సతీష్ ఇంటికి నిప్పంటించారు. ఈ ఘటనతో అధికార పార్టీ నేతల ఇళ్లను పోలీసులు ఖాళీ చేయిస్తున్నారు. అమలాపురంలో విద్యుత్ సరఫరా నిలిపివేశారు. అయితే తన ఇంటికి నిప్పు పెట్టడంపై ఎమ్మెల్యే పొన్నాడ సతీశ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. దాడులు ఉద్దేశ్యపూర్వకంగానే చేశారని ఆరోపించారు. విధ్వంసం ఘటనపై విచారణ జరిపి నిందితులను బయటకు లాగుతామని హెచ్చరించారు. విధ్వంసం వెనుక పెద్ద కుట్ర ఉందని వ్యాఖ్యానించారు. జిల్లాలపై రాజకీయ పార్టీలు కూడా అభ్యంతరం చెప్పలేదన్నారు. ప్రజలకు వ్యతిరేకంగా నిర్ణయం తీసుకోలేదని పొన్నాడ సతీశ్ తెలిపారు. ఆందోళనల కారణంగా అమలాపురం పట్టణం రణరంగంగా మారింది. ఇటీవల కాలంలో ఏపీ ప్రభుత్వం జిల్లాలను విభజించింది. తూర్పుగోదావరి జిల్లాను కూడా విభజించింది. ఇందులో కోనసీమ జిల్లా కూడా ఉంది. విభజన ప్రశాంతంగా జరిగినా.. ఇప్పుడు మాత్రం కోనసీమ జిల్లా ధర్నాలు, నిరసనలతో రగిలిపోతోంది. ఇందుకు కారణం కోనసీమ జిల్లా పేరు మార్చడం. కోనసీమ జిల్లాను డాక్టర్ బీఆర్ అంబేద్కర్ కోనసీమగా పేరు మార్పు చేస్తూ రెవెన్యూ శాఖ ప్రాథమిక ఉత్తర్వులు జారీ చేసింది. అభ్యంతరాలు, సూచనలు తెలియజేయాలని కలెక్టర్‌ను ఆదేశించింది. దీంతో జిల్లా వాసులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కోనసీమ జిల్లాను అలాగే కొనసాగించాలని ఆందోళనలు చేస్తున్నారు. యువత, జేఏసీ నేతలు పలుమార్లు ఆందోళనలు వ్యక్తం చేశారు. అధికారులకు వినతి పత్రాలు ఇచ్చారు. కానీ వాటిని పట్టించుకోలేదు. దీంతో అమలాపురంలో కలెక్టరేట్ ముట్టడించేందుకు పిలుపునిచ్చారు. ఈ ఆందోళన కాస్త ఉద్రిక్తంగా మారింది. అమలాపురం పట్టణంలోకి జేఏసీ నేతలు, జిల్లా సాధన సమితి నాయకులు, యువకులు భారీగా చేరుకుని నిరసన వ్యక్తం చేశారు. కలెక్టరేట్ భవనాన్ని ముట్టడించేందుకు ప్రయత్నించారు. దీంతో ఆందోళనకారులను పోలీసులు అడ్డుకునేందుకు యత్నించారు. యువకులు, పోలీసుల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. ఇది తీవ్రతరం కావడంతో ఒక్కసారిగా ఆ ప్రాంతమంతా యుద్ధ వాతావరణంగా మారింది. యువకులు, పోలీసుల మధ్య తోపులాట జరిగింది. దీంతో ఆందోళనకారులపై పోలీసులు లాఠీఛార్జ్ చేశారు. కొందరు యువకులు ఓ ప్రైవేటు బస్సుకు నిప్పు పెట్టారు. అలాగే పోలీసులపై కూడా రాళ్లు రువ్వారు. ఈ దాడిలో ఎస్పీ సుబ్బారెడ్డి, డీఎస్పీ, గన్ మెన్లతో పాటు పలువురు పోలీసులకు గాయాలయ్యాయి. అటు పోలీసు వాహనాలకు కూడా నిప్పుపెట్టారు. ప్రస్తుతం అమలాపురంలో పోలీసులు 144 సెక్షన్ అమలు చేశారు. ప్రస్తుతం అమలాపురంలో పరిస్థితులు అదుపు తప్పాయి. దీంతో అదనపు బలగాలు మోహరించనున్నాయి. అమలాపురంలోని పరిస్థితులను డీఐజీ పరిశీలిస్తున్నారు.

# అత్యంత ప్రభావశీలులైన 100 మంది జాబితాలో భారత్ నుంచి ముగ్గురికి చోటు

న్యూఢిల్లీ,మే24: 2022 సంవత్సరంలో ప్రపంచంలో అత్యంత ప్రభావశీలులైన 100 మంది జాబితాను టైమ్ మ్యాగజైన్ టివల ప్రకటించింది. ఈ జాబితాలో భారత్ నుంచి ముగ్గురికి చోటు లభించింది. టైమ్స్ వెబ్‌సైట్ ఈ 100 మంది జాబితాలో భారత్ నుంచి ప్రకారం గౌతమ్ అదానీ కరుణ నండీ, ఖుర్రమ్ పర్వేజ్ స్థానం సంపాదించారు. ఈ జాబితాలో మిలా కునిస్, జెండయా, జో బిడెన్ , వోల్డీమిర్ జెలెన్స్కీ, టిమ్ కుక్, జిన్‌పింగ్‌తో పాటు పలువురు ఉన్నారు. టైమ్ మ్యాగజైన్ అత్యంత ప్రభావశీలులైన 100 మంది జాబితాను ఆరు ప్రధాన కేటగిరీలుగా విభజించారు. లిడర్, కళాకారుడు, టైటాన్, పయనీర్, ఐకాన్, ఇన్నోవేటర్ వర్గీకరించారు. గౌతమ్ అదానీ పేరు టైటాన్ కేటగిరీలో తీసుకున్నారు. రచయిత రాయ్ చౌదరి తన ప్రొఫైల్‌లో, అదానీ 'ప్రజల దృష్టికి దూరంగా ఉంటాడు, నిశ్శబ్దంగా తన సామ్రాజ్యాన్ని నిర్మిస్తున్నాడు' అని రాశారు.

భారతదేశం 'అపూర్వమైన ఆర్థిక, రాజకీయ శక్తి కేంద్రీకరణ'కు గురవుతోందని, ఆర్థిక కేంద్రీకరణకు అదానీ 'పోస్టర్ బాయ్' అని పేర్కొంది. అతను ప్రస్తుతం ప్రపంచంలోని టాప్ 10 ధనవంతుల జాబితాలో ఐదవ స్థానం కోసం వారెన్ బఫెట్‌తో పోటీ పడుతున్నాడు. 2025 నాటికి భారతదేశం 5 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థ పరిమాణాన్ని తాకాలని లక్ష్యంగా పెట్టుకున్నందున, అదానీ 'ప్రయాణం ఇప్పుడే ప్రారంభమై ఉండవచ్చు' అని ప్రొఫైల్ పేర్కొంది. నండీ భారత సుప్రీంకోర్టులో న్యాయవాది. మహిళల హక్కుల ఛాంపియన్, నండీ అత్యాచార



నిరోధక చట్టాలలో సంస్కరణల కోసం పోరాడుతోంది. ఆమెను 'నాయకులు' కేటగిరీ కింద చేర్చారు. ప్రస్తుతం ఆమె వైవాహిక అత్యాచారాన్ని భారత అత్యాచార చట్టం పరిధిలోకి తీసుకురావాలని పోరాడుతోంది. "కరుణా నండీ కేవలం న్యాయవాది మాత్రమే కాదు, న్యాయస్థానం లోపల, వెలుపల మార్పు తీసుకురావడానికి పోరాడుతుంది" 'నాయకులు' కేటగిరీలో చేర్చబడిన ఖుర్రం పర్వేజ్ ఆసియా సమాఖ్యకు అధిపతి. కశ్మీరీల మానవ హక్కుల కోసం పోరాడుతున్నాడు. జర్నలిస్ట్ రానా అయ్యూబ్ వ్రాసిన అతని ప్రొఫైల్, "మృదువైన మాట్లాడే ఖుర్రం దాదాపు ఆధునిక డేవిడ్, అతను భారత ప్రభుత్వం ఆరోపించిన బలవంతపు అదృశ్యాల వల్ల తమ పిల్లలను కోల్పోయిన కుటుంబాలకు వాయిస్ ఇచ్చాడు." టైమ్ మ్యాగజైన్ గత సంవత్సరం విడుదల చేసిన జాబితాలో నరేంద్ర మోడీ, పశ్చిమ బెంగాల్ సీఎం మమతా బెనర్జీ, సీరం ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇండియా సీఈఓ అదార్ పూనవాలా చోటు దక్కించుకున్నారు.

# స్వదేశీ ఉత్పత్తులతోనే యువతకు ఉపాధి

## హైదరాబాద్ అన్ని రంగాల్లో అభివృద్ధి

## అరైవ్ హోం స్టార్‌ను ప్రారంభించిన కిషన్ రెడ్డి



హైదరాబాద్,మే24: స్వదేశీ ఉత్పత్తులను ప్రోత్సహించినప్పుడే యువతకు ఉపాధి, ఉద్యోగ అవకాశాలు పెరుగుతాయని కేంద్ర పర్యాటక శాఖ మంత్రి కిషన్‌రెడ్డి అన్నారు. విదేశీ ఉత్పత్తులను తగ్గించి స్వదేశీ ఉత్పత్తులను వినియోగించాలని వ్యాపారవేత్తలకు సూచించారు. హైదరాబాద్ మాదాపూర్‌లోని శరత్ సిటీ సెంటర్ మాల్ ఏర్పాటు చేసిన అరైవ్ హోం స్టార్‌ను మంత్రి ప్రారంభించారు. హైదరాబాద్ నగరం దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతుందని మంత్రి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి కిషన్‌రెడ్డితోపాటు ఎంఆర్‌పీఎస్ నేత మందకృష్ణ మాదిగ, ఎమ్మెల్సీ రవీందర్ రావు, శ్రీని ఇన్ ఫ్రా ఎండీ శ్రీనివాస రావు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ హైదరాబాద్ నగరం దేశంలోనే అత్యంత వేగవంతంగా అభివృద్ధి చెందుతోందని, ఒకవైపు రియల్ ఎస్టేట్, మరోవైపు ఫర్నీచర్ ఉత్పత్తులు, ఇంటీరియల్ డిజైన్ ఇలా అనేక రకాలైన నూతన ఉత్పత్తులు దేశంలోనే తయారు కావడం అభినందనీయని అన్నారు. వందేళ్ల మన్నిక కలిగిన ఉత్పత్తులను దేశీయంగా తయారు చేస్తున్నారని తెలిపారు. ఇంటీరియర్ డెకొరేటింగ్‌లో అనేక విభాగాల్లో ప్రత్యేకంగా యంగ్ ఇంటీరియర్ డిజైనర్ టీమ్‌తో ఆకర్షణీయమైన ఇంటీరియర్‌ను రూపొందిస్తున్న నిర్వాహకులు జగదీశ్ తెలిపారు. స్పేస్‌ను బట్టి చూడముచ్చటగా ఉండే విధంగా లివింగ్, మాడ్యులర్ కిచెన్, బెడ్, కిడ్స్, గెస్ట్ బెడ్ రూమ్, లాంజ్ స్పేస్ రూమ్‌కి డిజైన్ చేస్తున్నామని చెప్పారు. వినియోగదారుల కోసం ఇక్కడ లివింగ్ రూమ్, కిడ్స్, కిచెన్, డైనింగ్, మాస్టర్ బెడ్ రూమ్స్ నమూనా చూసేందుకు వీలుగా ఇక్కడ ఏర్పాటు చేశామని వెల్లడించారు.

## బిజెపి 2కోట్ల ఉద్యోగాల హోమీ మోసం

**శిక్షణ పొందుతున్న వారికిమెటీరియల్ అందచేత**
**కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి**

మహబూబాబాద్,మే24: ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. ఇకముందు ఇస్తారన్న ఆశ కూడా లేదని మంత్రి అన్నారు.

ఎర్రబెల్లి ట్రస్ట్ అధ్వర్యంలో తొర్రూరులో నిరుద్యోగులకు నిర్వహిస్తున్న ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ శిబిరంలో మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీగా నోటిఫికేషన్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే లక్షా 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. తాజాగా 85 వేల ఉద్యోగాల భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. గత కొన్నేండ్లుగా ఉషా దయాకర్ రావు అధ్వర్యంలో ఎర్రబెల్లి ట్రస్ట్ సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, అంబులెన్స్ లు వంటివి ఎన్నో చేశాం. అలాగే ఇప్పుడు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాం. ఎర్రబెల్లి ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

# మల్లారెడ్డి అక్రమార్కుడు

**దబ్బులిచ్చి మంత్రి పదవి తెచ్చుకుండు: శ్రీధర్**

మేడ్చెల్,మే 24: నిబంధనలకు విరుద్ధంగా కాలేజీలు నడుపుతున్న మంత్రి మల్లారెడ్డి సవాళ్లు విసరడం సిగ్గుచేటని మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ విమర్శించారు. రూల్స్‌కి విరుద్ధంగా కాలేజీలు నడుపుతున్నాడని, నిబంధనలకు విరుద్ధంగా జవహర్ నగర్‌లో ఆసుపత్రి నిర్మించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని అరేయ్.. తురేయ్.. అంటూ తప్పుడు వ్యాఖ్యలు చేస్తే మేడ్చల్‌లో తిరగనివ్వమని హెచ్చరించారు. పార్టీ అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. డబ్బులు ఇస్తేనే మల్లారెడ్డికి మంత్రి పదవి వచ్చిందని ఆరోపించారు. కెసిఆర్‌కు కప్పం కడుతున్నమాట వాస్తవమా కాదా చెప్పాలన్నారు. తన కాలేజీలో ఒక్క పేద విద్యార్థిని అయిన చదివించాడా అని ప్రశ్నించారు.

## రేవంత్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం

**ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి**

హైదరాబాద్,మే 24: రెడ్డి కులానికి సంబంధించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ప్రతి రెడ్డికి 10ఎకరాలు ఉన్నప్పుడే రాజ్యం, రాజకీయం రెడ్ల చేతుల్లో ఉంటుందని రేవంత్ అన్నారు. రెడ్లను నమ్ముకున్న వాళ్లు ఎవరూ మోసపోలేదని.. పార్టీలు గెలవాలంటే రెడ్లకే పార్టీల పగ్గాలు అప్పజెప్పాలని వ్యాఖ్యానించారు.కులాలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాను ఏకీభవించడం లేదని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. రెడ్లకు, వెలమలకు ఎటువంటి విభేదాలు లేవన్న ఆయన.. చొక్కారావు, పీవీ నరసింహా రావు వంటి నేతలు కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశారన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న ఆయన.. కాంగ్రెస్ చరిత్ర తెలియని వాళ్లు ఏదో మాట్లాడితే వాటిని పార్టీ వ్యాఖ్యలుగా భావించొద్దని కోరారు. కాకతీయ సామ్రాజ్యం లో ప్రతాప రుద్రుడు వచ్చాక రెడ్డి సామంత రాజులను పక్కన పెట్టి వెలమలైన పద్మనాయకులను దగ్గరికి తీశాడని అందుకే కాకతీయ సామ్రాజ్యం కూలిపోయిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రెడ్లకు, వెలమలకు పొసగదన్న రేవంత్ కామెంట్స్ పై ఇప్పటికే పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

# నీళ్లు,నిధులు,నియామకాలు పేరుతో దగా: ఈటెల

## రాష్ట్రాన్ని అప్పులకుప్పగగా మార్చారన్న విజయశాంతి

యాదాద్రి,మే24: రాష్ట్రం వస్తే నీళ్లు, నిధులు నియామకాలు వస్తాయనుకున్నామని ఎమ్మెల్యే ఈటల రాజేందర్ అన్నారు. కానీ తెలంగాణ



ప్రజలు ఆశలు అడియాశలయ్యాయన్నారు. కుల్వకుంట్ల కుటుంబం అభివృద్ధే తప్ప ప్రజలు బాగుపలేదన్నారు. అభివృద్ధి జరగలేదనడానికి తుర్కపల్లి మండలమే నిదర్శనమని ఆయన చెప్పారు. రైతులు వరి వేయద్దని హుకుం జారీ చేసిన ఏకైక సీఎం కేసీఆరే అన్నారు. తరుగు పేరుతో రైతులను ఆగం చేస్తున్నారని ఆయన మండిపడ్డారు. దేశంలో ఎక్కువ మద్యం అమ్మకాలు జరిగేది రాష్ట్రంలోనేనని చెప్పారు. ఇక్కడి రైతులను గాలికొదిలేసి పంజాబ్ రైతులకు సాయం చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్రంలో రైతుల చావులు కేసీఆర్‌కు కనిపిస్తేలేవా? అని ప్రశ్నించారు. తెలంగాణలో కాషాయ జెండా ఎగరడం ఖాయమన్నారు. ఇదిలావుంటే తెలంగాణ ఏర్పడే నాటికి మిగులు రాష్ట్రాన్ని కాస్తా కేసీఆర్ ఇప్పుడు అప్పులమయంగా మార్చేశారని బీజేపీ నాయకురాలు విజయశాంతి ఆరోపించారు. అప్పు పుట్టకపోతే ప్రభుత్వం ముందుకు కదల్లేని పరిస్థితి నెలకొందన్నారు. రిజర్వ్ బ్యాంకు నుంచి రూపాయి అప్పు పుట్టే ఆవకాశం లేదన్నారు. 'మూడు రాష్ట్రాలకు మాత్రమే రూ.8,500 కోట్ల మేర రుణాలు ఇవ్వడానికి రిజర్వు బ్యాంకు మొగ్గు చూపింది. అందులో తెలంగాణ పేరు లేదు. ఇప్పటికే రెండు దఫాలుగా ఏప్రిల్‌లో రూ.3 వేల కోట్లు, ఈ నెల 2న రూ.3 వేల కోట్లు అప్పు తీసుకోలేకపోయిన తెలంగాణ.. కనీసం మే 17న రూ.2 వేల కోట్లు తీసుకునే అవకాశం లభిస్తుందని ఆశలు పెట్టుకుంది. కానీ, రిజర్వుబ్యాంకు చేతులెత్తేయడంతో తెలంగాణలో జూన్ రెండో వారానికల్లా ఇవ్వాల్సిన రైతుబంధు ఆలస్యం అవుతుంది. రైతుబంధు కోసం రూ.7,600 కోట్లు అవసరమవుతుంది. ఇంత పెద్ద మొత్తంలో డబ్బులు సమకూర్చుకోవడం ప్రస్తుత పరిస్థితుల్లో కష్టమే.. ఇప్పటికే రైతు బంధు చెల్లింపు ఆలస్యమవు తోంది. 2018లో ఈ పథకాన్ని ప్రవేశపెట్టినప్పుడు మే నెలలోనే చెక్కులు పంపిణీ చేశారు. ఆ తర్వాత నుంచి జాప్యం జరుగుతూ వస్తోంది. ఈసారి కూడా మే నెలలో ఇవ్వడం కష్టమే. రాజపక్సలాగే కేసీఆర్ కూడా పదవి నుంచి దిగిపోతేనే తెలంగాణ బాగుపడుతుంది. ఈ పరిస్థితుల్లో కూడా కేటీఆర్ పాల్గొన్న ప్రతీ కార్యక్రమంలోనూ తెలంగాణ సూపర్, బంపర్ అంటూ డబ్బా కొట్టుకోవడం కామన్ అయింది. అప్పులు చేస్తూ రాష్ట్రాన్ని నాశనం చేసింది చాలక... గప్పాలు పోవడం కేసీఆర్ సర్కార్‌కే చెల్లింది. రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చిన కేసీఆర్‌కు తెలంగాణ ప్రజలు తప్పక గుణపాఠం చెబుతారని విజయశాంతి పేర్కొన్నారు.

# రేవంత్ బ్లాక్‌మెయిల్ రాజకీయవేత్త

## డబ్బులిచ్చి టీ.పీసీసీ పదవి కొన్నాడు

## ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ మఠాష్

## మంత్రి మల్లారెడ్డి ఘాటు విమర్శలు

హైదరాబాద్,మే24: టీపీసీసీ చీఫ్ రేవంత్‌రెడ్డి తీరుపై మంత్రి మల్లారెడ్డి మండిపడ్డారు. రేవంత్‌రెడ్డి ఓ బ్లాక్‌మెయిలర్ అని అన్నారు. మంగళవారం మీడియాతో మాట్లాడుతూ.. రేవంత్ డబ్బులిచ్చి టీ.పీసీసీ పదవి కొన్నారని ఆరోపించారు. రేవంత్ చివరకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ ను కూడా బ్లాక్‌మెయిల్ చేస్తారన్నారు. రేవంత్‌రెడ్డి దుర్మార్గుడని.. బట్టేబాజ్ అంటూ మంత్రి తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రేవంత్‌ది రచ్చబండ కాదని.. లుచ్చాబండ అంటూ దుయ్యబట్టారు. రేవంత్ ఏ పార్టీలో ఉంటే ఆ పార్టీ మటాష్ అవుతుందన్నారు. నేను ఎంతో కష్టపడి ఈ స్థాయికి వచ్చా. టీడీపీలో ఉన్నప్పుడు రేవంత్‌తో అనేక ఇబ్బందులు పడ్డా. టీడీపీలో ఉన్నప్పుడు నన్ను కూడా రేవంత్ బ్లాక్‌మెయిల్ చేశాడు. నా కాలేజీలు మూసివేయిస్తానని బెదిరించాడు. మల్కాజ్‌గిరి సీటు రాకుండా అడ్డుకునేందుకు యత్నించాడు. చంద్రబాబుకు వాస్తవాలన్నీ చెప్పి సీటు తెచ్చుకుని..గెలిచా అని మంత్రి మల్లారెడ్డి చెప్పుకొచ్చారు. రచ్చబండ పేరుతో టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి రాజకీయాలు చేస్తున్నారని ఎమ్మెల్యే వివేక్ విమర్శించారు. టీపీసీసీ చీఫ్ హోదాలో చిల్లర రాజకీయాలు మానాలని హితవు పలికారు. టీపీసీసీ అంటే చీటర్స్ కమిటీగా మారిందన్నారు. కాంగ్రెస్ డిక్లరేషన్ కాగితాలకే పరిమితమైందన్నారు. డిక్లరేషన్‌ను కాంగ్రెస్ నాయకులే నమ్మడం లేదని వివేక్ పేర్కొన్నారు. టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కులాల మధ్య చిచ్చు పెడుతున్నారని టీఆర్ఎస్ నేత దానం నాగేందర్ విమర్శించారు. అభివృద్ధి రేవంత్‌కు కనిపించడం లేదా? అని ప్రశ్నించారు. రేవంత్ పగటి కలలు కంటున్నారని విమర్శించారు. రెడ్డిల చేతిలో అధికారం ఉండాలన్న రేవంత్ వ్యాఖ్యలపై భట్టి, వీహెచ్ ఇతర నేతలు ఎందుకు మాట్లాడటం లేదని ప్రశ్నించారు. రేవంత్ తెలంగాణ ప్రజలను తప్పుదోవ పట్టిస్తున్నారని దానం నాగేందర్ పేర్కొన్నారు. తెలంగాణ



డెవలప్‌మెంట్ బోర్డ్ పెట్టాలని ఆనాడే తాము కోరామన్నారు. హైదరాబాద్‌కు సుంకిషాల నీళ్లు తేవాలంటే పట్టించు కోలేదన్నారు. ఇప్పుడు రేవంత్ వచ్చి ఏం చేస్తారని ప్రశ్నించారు. పార్థ సారథి రెడ్డి మార్కెట్ రేట్ ప్రకారమే రెమిడెసివర్ ఇచ్చారన్నారు. ఆయన అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్నారని.. అలాంటి వ్యక్తి మీద జగ్గారెడ్డి బురద జల్లడం సరికాదని దానం నాగేందర్ హితవు పలికారు.

## ఉపాధి కూలీలతో మంత్రి ముచ్చట్లు

కూలీ సమయానికి వస్తుందా అని ఆరా

వరంగల్,మే24: మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జనంలో ఇట్టే కలిసి పోతారు. వాళ్లలో ఒకడిగా మసలుకుంటారు. మార్గమధ్యలో వెళుతున్న ఆయన ఉపాధి కూలీల్లో జోష్ నింపారు. వరంగల్ ఎంజీఎంలో సిటీ స్కాన్ ని ప్రారంభించిన అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరుకు బయలుదేరారు. మార్గమధ్యంలో పర్వతగిరి మండలం తుర్కల సోమారం గ్రామం నల్లకుంట తండా వాసులు తమ చెరువులో పూడికతీత పనులు చేస్తున్న దృశ్యాన్ని మంత్రి చూశారు. వెంటనే వాహనాన్ని ఆపి కూలీల దగ్గరకు వెళ్లారు. ఉపాధి హామీ కూలీలను ఆప్యాయంగా పలకరించారు. ఉపాధి కూలీల సమస్యలు ఎమైనా ఉన్నాయా? అని అడిగారు. ఉపాధి హామీ బిల్లులు సకాలంలో వస్తున్నాయా? ఎంత కాలంగా రాలేదు? అని ఆరా తీశారు. ప్రతి రోజూ ఏ సమయం నుంచి ఏ సమయం వరకు పని చేస్తున్నారు? అని అడిగారు. ఆ తర్వాత వాళ్ళతో కలిసి గడ్డ పార అందుకున్నారు. పక్కనే కూలీలు వేస్తున్న మాదిరిగానే గడ్డపార వేసి, మట్టి పెళ్లలను పెకిలించారు. తట్ట పట్టి మట్టి ఎత్తి కూలీల్లో నూతనోత్తేజాన్ని నింపారు.

## ప్రైవేట్‌కు దీటుగా పాఠశాలల అభివృద్ధి: సత్యవతి

ఖమ్మం,మే 24: తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత బడుగు బలహీన వర్గాల పిల్లలు చదువు కోసం కృషి చేస్తున్నామని మంత్రి సత్యవతి రాథోడ్ అన్నారు. ప్రైవేట్ స్కూలుకు పోటీగా ప్రభుత్వం బడులను అభివృద్ధి చేస్తున్నామని తెలిపారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ ద్వారా ఐఐటీ, ఐఐఎం శిక్షణ ఇస్తామన్నారు. స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్ భవనాన్ని సాధ్యమైనత త్వరగా నిర్మిస్తామన్నారు. జిల్లాను సీఎం కేసీఆర్ ఆధ్వర్యంలో అభివృద్ధి చేసుకుంటున్నామన్నారు.



## నిరుపేద కుటుంబానికి 25 కేజీల బియ్యం, నిత్యావసర వస్తువుల పంపిణీ

**వేములవాడ మే 24 (ప్రజామంటలు):** వేములవాడ నియోజకవర్గంలోని కథలాపూర్ మండల కేంద్రానికి చెందిన వెలిచాల సత్తవ్వ ఇటీవల జరిగిన యాక్సిడెంట్ లో కుడి కాలు పూర్తిగా నడవలేని స్థితిలో ఉందని తెలుసుకున్న నా కలం అక్షర సత్యం ఫేసుబుక్ సోషల్ మీడియా ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం 25 కేజీల బియ్యం,నెలకు సరిపడా నిత్యావసర సరుకులను సిరికొండ ఎంపీటీసీ దొప్పల జేలంధర్ చేతుల మిదిగా అందించారు. ఈ సందర్భముగా నా కలం అక్షర సత్యం వ్యవస్థాపకుడు మాట్లాడుతూ.... ఇట్టి విషయం తెలపగానే స్పందించిన బియ్యల కళ్యాణ్ రావు కు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే నిరుపేద కుటుంబానికి చెందిన ఒంటరి మహిళ కావడంతో నిత్యవసర సరుకులు అందించామని, పుట్టినరోజులు, పెళ్లి రోజులు జరుపుకుంటున్న వారి సహాయంతో నిరుపేద కుటుంబాలకు సహాయం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నా కలం అక్షర సత్యం టీం సభ్యుడు మలవత్ అన్వేష్ నాయక్, పిసరి శ్రీనివాస్, తునికి మహేష్, కోడిపెల్లి జ్యోతి బాబు, రాజు, సాయి తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే విద్యాసాగర్ రావుని కలిసిన నాయి బ్రాహ్మణ సేవా సంఘం

**మెట్ పల్లి మే 24 (ప్రజామంటలు):** మెట్‌పల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నాయి బ్రాహ్మణ సేవా సహకార కమిటీ మెట్ పల్లి వారి ఆధ్వర్యంలో కోరుట్ల ఎమ్మెల్యే



కల్వకుంట్ల విద్యాసాగర్ రావు ని కలిసి తెరాస పార్టీ జిల్లా అధ్యక్షుడు అయిన సందర్భంగా మొదటిసారిగా ఎమ్మెల్యే ని నాయి బ్రాహ్మణ సేవా సంఘం మర్యాద పూర్వకంగా కలిసి ఘనంగా సన్మానం చేశారు. అనంతరం వినతి పత్రం అందించారు. ఈ వినతిపత్రంలో సంఘ భవనానికి అసంపూర్తిగా ఉన్నందున ఎమ్మెల్యే కోటా కింద నిధులు మంజూరు చేయవలసిందిగా మరియు అలాగే కమ్యూనిటీ హాల్ కోసం స్థలము కేటాయించాలని భవన నిర్మాణానికి నిధులు మంజూరు చేయవలసిందిగా వినతి పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ రానావేణి సుజాత సత్యనారాయణ, సంఘం అధ్యక్షులు పగడాల శేఖర్, తంగళ్ళపల్లి సత్యనారాయణ, నవీన్, రాజేష్, కృష్ణంరాజు నడిపి సాయన్న, శంకర్, లక్ష్మణ్, సుదర్శన్ పలువురు పాల్గొన్నారు.

## తెలంగాణ ప్రజాసంఘాల జేఏసి అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులకు సన్మానం

**మల్లాపూర్ మే 23 (ప్రజామంటలు):** తెలంగాణ ప్రజాసంఘాల జేఏసీ మల్లాపూర్ మండల అధ్యక్షులుగా ముద్దం చంద్ర ప్రకాష్ గౌడ్, ప్రధాన కార్యదర్శిగా పెంబి మహెందర్ ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్



పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు సుజిత్ రావు శాలువాతో సన్మానించారు. ఈ సందర్భంగా సుజిత్ రావు మాట్లాడుతూ.... ప్రజా సంఘాలను ఏకధాటిగా నడిపిస్తూ ప్రజాసంఘాలను బలోపేతం చేయాలని మహత్మ పూలే, అంబేద్కర్ ఆశయాల బాటలో నడవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఫిషర్ మెన్ కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రుత్త నారాయణ, కాంగ్రెస్ నాయకులు కొమ్ముల చిన్న రెడ్డి, మామిడి రాజాశేఖర్, గణేష్, రాజేందర్, రాజేందర్ గౌడ్, కొప్పెల లింగ రెడ్డి, ముద్దం ఆనంద్ గౌడ్, మాట్లా బుచ్చయ్య, నవతే పుండారికం తదితరులు పాల్గొన్నారు.

## జనగామ జిల్లాలో ఓబీసీ మోర్చా సమావేశం

**జనగామ మే 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా బిజెపి ఆఫీస్ లో జిల్లా ఓబీసీ మోర్చా కార్యవర్గ సమావేశం జిల్లా అధ్యక్షులు గుజుల నారాయణ ఆధ్వర్యంలో



జరుగగా ముఖ్యఅతిథిగా ఓబీసీ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఆలె భాస్కర్ రాజు పాల్గొన్నారు. ఓబీసీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కోరబోయిన సాంబయ్య, దివాకర్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ఉడుగుల రమేష్ కార్యవర్గ సభ్యులు నర్సింగరావు, ఓబీసీ రాష్ట్ర కార్యదర్శి సంజయ్, ఓబిసి జిల్లా బి.సి. ప్రధాన కార్యదర్శి ఓబిసి జిల్లా ఉపాధ్యక్షులు కాసుల శ్రీనివాస్, ఓబిసి పట్టణ అధ్యక్షులు గోధుమలు అశోక్ పాల్గొన్నారు.

## నేడు జరిగే హిందూ ఏక్తా యాత్రలో హిందువులంతా పాల్గొనాలి

**- పోలోజు సంతోష్**



చిగురుమామిడి మే 24 ( ప్రజామంటలు): కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ప్రతి సంవత్సరం హనుమాన్ జయంతి సందర్భంగా నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర ఈ రోజు సాయంత్రం 4:30 గంటలకు కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి ప్రారంభం అయ్యే ఈ యాత్రలో రాష్ట్రం నలుమూలల నుండి దాదాపు లక్ష మంది పాల్గొనబోతున్నారు. కావున చిగురుమామిడి మండలం నుండి ప్రతి ఒక్క హిందూ యువకుడు ఛత్రపతి శివాజీ లై... నుదిటిన వీర తిలకం దిద్ది... చేతిన కాషాయ జండా పట్టి, జై శ్రీరామ్ అంటూ నినదిస్తూ... ముఖ్యంగా హనుమాన్ భక్తులు ఈ యాత్ర లో పాల్గొని హిందువుల సంఘటిత శక్తి ని చూపించాలని కోరారు.

## గుర్జకుంటలో చంద్రప్రభు స్వామి తీర్థంకరుడు

**- డిస్కవరీ మ్యాన్ రెడ్డి రత్నాకర్ రెడ్డి**

**జనగామ మే 24 (ప్రజామంటలు):** మరుగున పడిన చరిత్రను వెలికితీసి, ప్రజల్లో చరిత్రపట్ల అవగాహన పెంచే క్రమంలో పరిశోధకులు రెడ్డి రత్నాకర్ రెడ్డి దశాబ్ద కాలంగా అనేక ప్రాంతాలు సందర్శిస్తున్నారు. ఇటీవల తెలంగాణలో సిద్ధిపేట జిల్లా చేర్యాల మండలం, గుర్జకుంట గ్రామం , ప్రభుత్వ పాటశాల సమీపంలో ఉన్న వ్యవసాయ బావి వద్ద ధ్యాన ముద్రలో ఒక తీర్థంకరుని శిల్పం పడి ఉంది. శిరసు పైన చంద్రవంక లాంఛనం గా ఉండడంతో చంద్రప్రభు స్వామి తీర్థంకరుని విగ్రహం గుర్తించారు. దీనికి సంబంధించిన పలు విషయాలను ప్రజామంటలు రిపోర్టర్ జి.కృష్ణ తో పంచుకున్నారు. తీర్థంకర శిల్పాలన్ని ఒకే విధంగా ఉంటాయి. వారిని గుర్తించడానికి లాంఛనం పెడుతారు.

**శిల్ప ప్రత్యేకత :**

ఇతను 24 మంది తీర్థంకరులలో 8వ తీర్థంకరుడు. సాధారణంగా పద్మంపై గానీ కాయోత్సర్గ భంగిమలో గానీ ఇతని చిత్రం లేదా శిల్పం కనిపిస్తుంది. 24 మంది తీర్థంకరుల శిల్పాలలో ఒకడుగా కనిపిస్తాడు.

తెలంగాణలోని గుర్జకుంటలో మాత్రం పద్మంలేకుండా ఆసీనుడై అందులో విడిగా శిల్పం దొరకడం విశేషం. భారత దేశంలో బీహార్, బెంగాల్, ఒరిస్సా లలో చంద్రప్రభు స్వామి తీర్థంకరుని విగ్రహాలు ప్రసిద్ధి చెందాయి. ప్రపంచ ప్రసిద్ధి చెందిన ఖజురహో దేవాలయంలో చంద్రప్రభు స్వామి తీర్థంకరుని విగ్రహం ఉంది. ఇక్ష్వాకు రాజ వంశానికి



చెందిన చంద్రప్రభురాజు మహాసేన , రాణి లక్ష్మణ దేవిలు ఇతని తల్లిదండ్రులు. చంద్రపురి, వారణాసి ఇతని జన్మ స్థలం. నాగ వృక్షం క్రింద ధ్యానం చేసి ఆధ్యాత్మిక జ్ఞానం పొందాడు. ఇతనికి యక్షుడుగ విజయ్, యక్షిణి బృకుటిగా ఉంటుందని వివరించిన రత్నాకర్ రెడ్డి పురావస్తు శాఖ ఈ శిల్పానికి రక్షణ కల్పించాలని కోరారు.

## వచ్చే ఎన్నికల్లో అధికారం కాంగ్రెస్‌దే..

**- బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి**

**చిగురుమామిడి మే 24 ( ప్రజామంటలు):** రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ పిలుపు మేరకు రాహుల్ గాంధీ ప్రకటించిన "వరంగల్ రైతు డిక్లరేషన్"లో భాగంగా క్షేత్రస్థాయిలో గ్రామ గ్రామాన





ప్రతి రైతుకు వివరించాలని ఉద్దేశ్యంలో "రచ్చబండ" కార్యక్రమంలో భాగంగా మంగళవారం చిగురుమామిడి మండలం సుందరగిరి గ్రామంలో ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన శ్రీ వేంకటేశ్వరస్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన అనంతరం నియోజకవర్గ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం గుడి ముందు ఏర్పాటు చేసిన సమావేశంలో రైతులతో గ్రామ ప్రజలతో మాట్లాడి ఈ కార్యక్రమం గురించి ఆయన వివరించారు. ఈ సందర్భంగా హుస్నాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి మాట్లాడుతూ వరంగల్ రైతు డిక్లరేషన్ లో భాగంగా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే ప్రతి రైతుకు ఏక కాలంలో రెండు లక్షల రుణమాఫీ చేస్తామని తెలిపారు. అదే విధంగా రైతు పండించిన వరి పంటకు క్వింటాలుకు 2500 మద్దతు ధరతో ప్రతి గింజను ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని, అదేవిధంగా భూమి ఉన్న రైతులకు మరియు కౌలు రైతులకు ఎకరానికి 15 వేల రూపాయల రైతుబంధు సాయం చేస్తామని ప్రకటించడం జరిగిందని అలాగే పోడు భూములు సమస్యలపై శాశ్వత పట్టాలు ఇచ్చి పూర్తి హక్కులు కల్పిస్తామని ఆయన వివరించారు. భూమిలేని ఉపాధిహామీ రైతులకు ఏడాదికి 12 వేల రూపాయలు ఇస్తామని చెప్పారు. మరియు అంతేకాకుండా ముఖ్యమైన అంశాల తో రైతులకు లాభంచేకూర్చేవిధంగా వరంగల్ రైతు డిక్లరేషన్ చేయడంలి జరిగిందని ఈ డిక్లరేషన్ హుస్నాబాద్ నియోజకవర్గంలో గ్రామ గ్రామాన ప్రతి గడపకు ప్రతి రైతుకు తెలిసేవిధంగా చేస్తామని బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు కంది తిరుపతి రెడ్డి, జిల్లా ఉపాధ్యక్షుడు వంగర మల్లేశం, జిల్లా ప్రధానకార్యదర్శి చిటుమల్ల రవీందర్, జిల్లా అధికార ప్రతినిధి ఐరెడ్డి సత్యనారాయణ రెడ్డి, జిల్లా మహిళా నాయకురాలు ఓరుగంటి భారతీదేవి, జిల్లా నాయకులు దాసరి ప్రవీణ్ కుమార్ నేత కాంగ్రెస్ గ్రామ అధ్యక్షుడు ఎనగందుల లక్ష్మణ్, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాబొద్దీన్, మాజీ సర్పంచ్ పుల్లూరి రాజు, గాగిరెడ్డిపల్లి, ఇందుర్తి, నవాబుపేట, రేకొండ, లంబాడిపల్లి, రామంచ గ్రామ శాఖ అధ్యక్షులు నరాల రాజయ్య, బొడిగె పర్శరాములు, ఇనుగాల శ్రీనివాస్ రెడ్డి, గంద్రతి రామన్న, కాటం రత్నాకర్ రెడ్డి, కూతురు మల్లారెడ్డి నాయకులు భగవాన్ ప్రసాద్, రాగుల కొమురయ్య, గందె రాజయ్య, ఎనగందుల రాజయ్య, ఠాకూర్ నరేందర్ సింగ్, కాంతాల మహిపాల్ రెడ్డి, శ్రీమూర్తి లక్ష్మయ్య, పత్తెం మల్లయ్య, శ్రీమూర్తి మల్లయ్య, శ్రీమూర్తి రాజు, వంతడ్పుల బిక్షపతి, ఎనగందుల లక్ష్మణ్, వంతడ్పుల శాంతవ్వ, కొమ్ము శాంతవ్వ, ఎనగందుల లచ్చవ్వ తదితరులతో పాటు రైతులు కార్మికులు పాల్గొన్నారు.

## కైలాస కళ్యాణి క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం నీటి వసతి ఏర్పాటు

### సహకరించిన హుస్నాబాద్ ఎమ్మెల్యే వోడితల సతీష్ కుమార్

**భీమదేవరపల్లి మే 24 (ప్రజామంటలు):** పి.వి. స్వస్థలం భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ప్రసిద్ధి చెందిన శైవ క్షేత్రం కైలాస కళ్యాణి క్షేత్రంలో భక్తుల సౌకర్యార్థం



మంచినీటి వసతి కొరకు బోరు బావి ఏర్పాటు చేయాలని గత శివరాత్రి సందర్భంగా గ్రామప్రజలు శాసన సభ్యులు సతీష్ కుమార్, జడ్పీ చేర్మన్ డా. సుధీర్ కుమార్, జడ్పీటిసి వంగ రవిందర్లను అభ్యర్థించారు. గ్రామస్తుల అభ్యర్థన మేరకు సానుకూలంగా స్పందించి బోరు బావి ఏర్పాటుకు ముందుకు వచ్చారు. మంగళవారం రోజున మద్యాహ్నం కైలాస కళ్యాణి క్షేత్రం ఆవరణ ముందు తూర్పు భాగాన బోరు వేసేందుకు పాయింట్ ఎంపిక చేశారు. జడ్పీటిసి రవీందర్ స్వయంగా బోర్ పాయింట్ వద్ద కొబ్బరికాయ కొట్టి పూజలు నిర్వహించారు. అనంతరం జెడ్ పి టి సి మాట్లాడుతూ....బోరు బావి పూర్తవగానే మోటారు బిగించి నీటి సమస్య లేకుండా చూడాలని నీటిపారుదల అధికారి రాజమల్లా రెడ్డిని కోరారు. వంగర గ్రామ కైలాస వాసుడు అత్యంత మహిమగల దేవుడని తెలిపారు. పి.వి. కుటుంబంతో ఉన్న సాన్నిహిత్యం వల్ల గ్రామ అభివృద్ధికి పెద్ద పీట వేస్తున్నామని తెలిపారు. పి.వి. సోదరుడి కుమారుడు పి. వి. మదన్ మోహన్ మాట్లాడుతూ గ్రామంపై మమకారంతో ముఖ్యంగా మాజీ ప్రధాని పి.వి. అభిమానంతో శాసన సభ్యులు సతీష్ కుమార్, జడ్పీ చేర్మన్ సుధీర్ కుమార్, జడ్పీటిసి రవీందర్ ఇతర ప్రజాప్రతినిధులు ఎంతగానో సహకారం అందించడం అభినందనీయం అని తెలిపాడు. దీనకి తోడు వారు చిన్ననాటి స్నేహితులు కావడం కలిసివచ్చినట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో డి.ఈ రాజమల్లా రెడ్డి, దేవాలయ అభివృద్ధి మండలి కార్యదర్శి సతీష్ కుమార్ రెడ్డి, పి.వి. మ్యూజియం ఇన్చార్జ్ విష్ణదాస్ లక్ష్మికాంత్, హనుమాన్ గురుస్వామి చంద్రమౌళి, హనుమాన్ భక్త బృందం దేవాలయ సిబ్బంది సుమన్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పి.వి.మదన్మోహన్ జడ్పీటిసి రవీందర్, రాజ మల్లారెడ్డి, చంద్రమౌళి, సతీష్ కుమార్ లను సత్కరించారు.

## వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభకు ఎన్నిక, శుభాకాంక్షలు

**మల్లాపూర్ మే 24 (ప్రజామంటలు):** మల్లాపూర్ వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభ ఎంపిక సందర్భంగా రాజ్యసభ సభ్యుడిగా ఏకగ్రీవంగా ఎన్నికైన ఒద్ది రాజు రవిచంద్రను అభినందించి శుభాకాంక్షలు తెలిపిన మున్నూరు కాపు కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ రావు పటేల్, సభ్యులు వీరమళ్ళ ప్రకాష్ పటేల్, సి విటల్ పటేల్, రౌతు కనకయ్య పటేల్ కార్యక్రమములో మన గౌరవ అధ్యక్షులు వద్దిరాజు రవిచంద్ర రాజ్యసభకు ఎన్నిక కావడం వారికి



కోరుట్ల నియోజకవర్గ కో ఆర్డినేటర్ సుతారి రాజేందర్ పటేల్ మున్నురుకాపు రాష్ట్ర అధ్యక్షునిగా ఎన్నికైన కొండ దేవయ్య కి శుభాకంక్షలు తెలియజేశారు. నియోజకవర్గ కో ఆర్డినేటర్ సుతారి రాజేందర్ పటేల్ సన్మాన హైదరాబాద్ లోని మున్నూరుకపు సంగ భవనంలో సమావేశము రాష్ట్ర గౌరవ అధ్యక్షులు వద్ధి రాజు రవిచంద్ర పటేల్ అపెక్స్ అభినందనలు సన్మానం అదేవిదంగా అపెక్స్ కౌన్సిల్ కన్వీనర్ సర్దార్ పుటం పురుషోత్తమ్ రావు, రాష్ట్ర అధ్యక్షులు కొండా దేవయ్యకు సన్మానం, సభ్యత్వ నమోదు, రాష్ట్ర కమిటీ, తీర్మానము వెంకటేశ్వర్లు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి లతో కలిసి భవిష్యత్ ప్రణాళిక లపై చర్చించడం జరిగింది.



## పుట్టినరోజు సందర్భంగా పండ్ల పంపిణీ

**జనగామ మే 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా రఘునాథపల్లి కోడూరు గ్రామానికి చెందిన చిట్యాల అరుణ ప్రసాద్ పుట్టినరోజు సందర్భంగా జనగామ జిల్లా కేంద్రంలోని వర్ధన్ ఆశ్రమంలో మంగళవారం పండ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అరుణ్ మాట్లాడుతూ.... మనకు ఉన్న దానిలో కొత్త పేదలకు పంచితే ఉండే తృప్తి మనసుకు చాలా అందాన్ని ఇస్తుందని అన్నారు. కన్న తల్లి దండ్రులు పిల్లను రోడ్డున పడవేస్తే మేమున్నామంటూ వారిని చేరదీసి తల్లి దండ్రులు లేని లోటును తీరుస్తూ సొంత పిల్లల్ల చూసుకుంటూ విద్యాబుద్ధులు నేర్పిస్తున్న వర్ధన్ అనాథ ఆశ్రమం నిర్వాహకులు కత్తుల లక్ష్మి రవీందర్ లకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిట్యాల సందీప్, చిట్యాల అఖిల, లహరి, మౌనిక, మానస పాల్గొన్నారు.

## సంగెం శ్రీరాంపూర్ గ్రామంలో క్రీడా మైదానం

### పరిశీలించిన కల్వకుంట్ల సుజిత్ రావు

**మల్లాపూర్ మే 24 (ప్రజామంటలు):** కోరుట్ల నియోజకవర్గ స్థాయి క్రికెట్ పోటీలను నిర్వహించే క్రీడా మైదానాన్ని రాష్ట్ర కాంగ్రెస్ సీనియర్ నాయకులు కల్వకుంట్ల సుజిత్ రావు పరిశీలించారు. అక్కడే ప్రాక్టీస్ చేస్తున్న క్రీడాకారులతో



కాసేపు మాట్లాడారు. టోర్నీ గురించి అడిగి తెలుసుకున్నారు. క్రీడాకారుల పట్ల జాగ్రత్తలు పాటించాలి. ఎలాంటి ఆటంకాలు జరగకుండా చూడాలని కోరారు. క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీసేందుకే ఈ క్రీడా పోటీలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. క్రీడాకారులు తన నైపుణ్యాన్ని ప్రదర్శించాలని క్రీడాకారులను కల్వకుంట్ల సుజిత్ రావు కోరారు.

## అసంఘటిత కార్మికులకు అవగాహన

### రెండు రోజుల శిక్షణా శిభిరం


**సికింద్రాబాద్ మే 24 (ప్రజామంటలు):** సమాజంలోని సంఘటిత, అసంఘటిత కార్మికుల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వం అనేక పథకాలను అమలు చేస్తుందని కేంద్ర కార్మిక విద్యా శాఖ జోనల్ డైరెక్టర్ వనజ పేర్కొన్నారు. మంగళవారం బన్సీలాల్ పేట డివిజన్ కృష్ణానగర్ అరుంధతి సేవాసంఘం లో




నిర్వహించిన రెండు రోజుల శిక్షణా శిభిరం మంగళవారం నాటితో ముగిసింది. ఈసందర్భంగా ఆమె మాట్లాడుతూ..కార్మికులు తమ బాధ్యతతో పాటు హక్కుల గురించి తెలుసుకొని ఉండాలని, కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక ఆరోగ్య, ప్రమాద భీమా స్కీంలో చేరి, ప్రయోజనం పొందాలని విజ్ఞప్తి చేశారు. బాలలను ఏ సంస్థ గాని కంపెనీ గాని పనిలో పెట్టుకోకూడదని, ఇది శిక్షార్హం అని పేర్కొన్నారు. కార్యక్రమంలో సెంట్రల్ లేబర్ అండ్ ఎడ్యుకేషన్ శాఖ రీజినల్ డైరెక్టర్ సంధ్యారాణి, ఎడ్యుకేషనల్ ఆఫీసర్ మహేశ్, అప్స సంస్థ కో ఆర్డినేటర్ బసవరాజు, మొబలైజర్ శోభ, స్థానిక బస్తీ నాయకురాలు నిమ్మ నాగలక్ష్మీ, అంగన్వాడీ టీచర్ సావిత్రి, బస్తీ మెంబర్ శ్రీరాములు, అప్స ప్రతినిధులు దివ్య, సుహాసిని, కార్మికులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## కలెక్టర్‌కు, ఎమ్మెల్యేకు వినతి పత్రం సమర్పించిన మెట్‌పల్లి మండల గ్రామ సర్పంచులు

**మెట్ పల్లి మే 24 (ప్రజామంటలు):** మెట్ పల్లి మండల 14 గ్రామ పంచాయితీ సర్పంచులు జిల్లా కలెక్టర్ రవి కి నియోజకవర్గ ఎమ్మెల్యే కల్వకుంట్ల విద్యాసాగర్ రావు కి వినతి పత్రం అందించారు. మెట్టుపల్లి నుండి ఆత్మకూర్ వరకు వెళ్లే రోడ్డు వెడల్పు చేసే పనులలో భాగంగా ముందుగా వెల్లుల్ల గ్రామ రోడ్డు వెడల్పు పూర్తి అయిన తర్వాత ఇతర 14 గ్రామాలు రోడ్డు వెడల్పులో భాగంగా తొలగించాలని ఏకగ్రీవంగా 14 గ్రామ పంచాయతీల సర్పంచ్ లు కలెక్టర్, ఎమ్మెల్యే కి వినతి



పత్రం అందించారు. ఈ కార్యక్రమంలో బద్దం సుగుణ రాజేష్, నరేష్, గంగ మల్లయ్య, గజ్జల నరేష్, హరే కృష్ణ శ్రీనివాస్, లావణ్య అంజయ్య, శేఖర్ రెడ్డి, ఆకుల రాజు రెడ్డి, రాము, నర్సింలు, పుల్ల జగన్, గణేష్, కేసీఆర్ సంతోష్, నవనీత్ తదితరులు పాల్గొన్నారు.

## పెద్ద లింగాపూర్ గ్రామ రైతుల బాధలు తెలుసుకున్నోల్లు లేరు!?

**మానకొండూర్ మే 23 (ప్రజామంటలు):** కరీంనగర్ జిల్లా మానకొండూరు నియోజకవర్గంలోని ఇల్లంతకుంట మండలం పెద్ద లింగాపురం గ్రామానికి చెందిన రైతులు ఆరుగాలం కష్టం చేసి కళ్లాల్లో వడ్లు పోసి నెల పదిహేను రోజులు గడుస్తున్నా ఏ ఒక్క అధికారి గాని ప్రజాప్రతినిధి గాని పెద్ద లింగాపూర్ గ్రామానికి వచ్చి రైతుల బాధలు తెలుసుకున్నోల్లు లేరు. ఎన్నికల సమయంలో వచ్చి ఓట్ల అప్పుడు వచ్చి ఓటు దండు కోవడం తప్ప రైతుల పక్షాన ఏ ఒక్క నాయకుడు నిలబడి మాట్లాడిన పాపాన పోలేదు. పెద్ద లింగాపూర్ గ్రామంలో భారీ సంఖ్యలో రైతులు పోచమ్మ గుడి వద్ద కూర్చొని పక్కనున్న సిరిసిల్ల మండలంలో 41 కిలోల 500 గ్రాములు, పక్కన సిద్దిపేట జిల్లాలో 41 కిలోలు, మన ఇల్లంతకుంట మండలం వచ్చేసరికి 43 కిలోలు ఒక బస్తాకు తూకం ఎందుకు



వేస్తున్నారు. లింగాపురం కు లారీలు రావు అని రైస్ మిల్లు యజమానులు డిమాండ్ చేయడం జరుగుతుంది. కానీ ప్రభుత్వం, ప్రజాప్రతినిధులు ఎవరు పట్టించుకునే నాధుడే లేక పోయారు అనీ రైతులు ముఖాన కొంగు బట్టి ఏడవడం జరుగుతుంది. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు అధికారులు స్పందించి రైతులను ఆదుకోవాలని పెద్ద లింగాపురం ప్రజలు రైతులు నిరసన తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.



## అంగన్వాడీ కేంద్రాల పనులను వెంటనే చేపట్టాలి

**జనగామ మే 24 (ప్రజామంటలు):** జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాల్లో గుర్తించిన మరమ్మతులను వెంటనే చేపట్టాలని అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ అధికారులను ఆదేశించారు. మంగళవారం కలెక్టర్ కార్యాలయంలోని అదనపు కలెక్టర్ తన చాంబర్లో సంబంధిత అధికారులతో సమావేశమయ్యారు. అంగన్వాడీ కేంద్రాల్లో నీరు నిల్వ ఉండకుండా చూడాలని చెత్తాచెదారం తొలగిస్తూ పరిశుభ్రత వాతావరణం కల్పించాలన్నారు పాఠశాలలో మొక్కలు నాటే ఎందుకు చర్యలు తీసుకోవాలన్నారు అలాగే పండ్ల మొక్కలను కూడా నాటవచ్చు అని సూచించారు. ఉపాధి హామీ పథకం ద్వారా అంగన్వాడీ కేంద్రాల్లో గుర్తించిన పనులు త్వరితగతిన చేపట్టాలని ఆదేశించారు. ప్రతిరోజు అధికారులు చేపడుతున్న పనుల వివరాలను తెలియజేయాలని పనులు చేపట్టక ముందు ఫోటో తీయాలని పనులు పూర్తి చేశాక కూడా ఫోటో తీసి నివేదికతో జత చేయాలన్నారు. ఈ సమావేశంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారిని జయంతి మండల అభివృద్ధి అధికారులు మండల పంచాయతీ అధికారులు, పంచాయతీరాజ్ ఏఈలు తదితరులు పాల్గొన్నారు.

## క్రీడా ప్రాంగణాల కొరకు స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

**జనగామ మే 24 (ప్రజామంటలు):** జనగామ జిల్లా కేంద్రంలోని మున్సిపల్ పరిధిలో క్రీడా ప్రాంగణాల కొరకు స్థలాన్ని జిల్లా కలెక్టర్ శివలింగయ్య మంగళవారం సందర్శించి పరిశీలించారు. క్రీడా స్థలాల కోసం గుర్తించిన ఖాళీ స్థలాలను త్వరితగతిన చదువు చేయించాలని క్రీడలకు అనువుగా మార్చాలి



అన్నారు. ప్రతి స్థలానికి సంబంధించిన వివరాలు తప్పనిసరిగా భద్రపరచాలి అన్నారు. అనంతరం నర్సరీలను సందర్శించి పరిశీలించారు. 15 రోజుల్లో వర్షాలు కురవనున్నందున మొక్కలను నాటేందుకు సిద్ధంగా ఉంచాలన్నారు. కలెక్టర్ వెంట అదనపు కలెక్టర్ అబ్దుల్ హమీద్ మున్సిపల్ కమిషనర్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## చెట్టుపై నుండి పడిన గీత కార్మికునికి ఆర్థిక సహాయం

**జనగామ మే 24 (ప్రజామంటలు):** చెట్టు పై నుండి పడిన వెంటనే స్పందించి ఆర్థిక సహాయం ప్రభుత్వం జనగామ జిల్లా పసరమడ్ల గ్రామానికి చెందిన గీత



వృత్తి దారుడు కొర్రెముల రాములు గౌడ్‌కి అందజేసింది. గౌడ్ కొద్ది రోజుల క్రితం తాటి చెట్టు పై నుండి పడి తీవ్ర గాయాలయ్యాయి. అతనికి హాస్పటల్ ఖర్చులకు రూ.15000 తాడి కార్పొరేషన్ ద్వారా చైర్మన్, ప్రిన్సిపల్ సెక్రెటరీ బుర్ర వెంకటేశం తక్షణం స్పందించి ప్రభుత్వ సహాయం క్రింద మంజూరు చేశారు. జనగామ జిల్లా ఓబుల్ కేశపురం గ్రామంలో జిల్లా అధికారి రవీందర్, బుర్ర ఆంజనేయులు గౌడ్, బుర్ర రమేష్ గౌడ్ చేతుల మీదుగా ఓబుల్ కేశపురం గ్రామపంచాయతీ ఆఫీసులో కొర్రెముల రాములు గౌడ్ కి చెక్కు అందజేశారు. ఈ సందర్భంగా కొర్రెముల రాములు గౌడ్ వెంటనే స్పందించి ఆర్థిక సహాయం ప్రభుత్వం ద్వారా అందించిన బీసీ సంక్షేమ శాఖ ప్రిన్సిపాల్ సెక్రెటరీ, తాడి కార్పొరేషన్ చైర్మన్ బుర్ర వెంకటేశ ఆబ్కారీ శాఖ మంత్రి శ్రీనివాస్ గౌడ్,బీసీ సంక్షేమశాఖ మంత్రి గంగుల కమలాకర్, కార్పొరేషన్ ఎం.డి. ఉదయ్ ప్రకాశ్ లకు, జూనియర్ అసిస్టెంట్ పాము కుంట్ల రవీందర్ గౌడ్ కు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎక్సైజ్ అధికారుల విచారణ

**ఇబ్రహీంపట్నం మే 24 (ప్రజామంటలు):** ఇబ్రహీంపట్నం మండలంలోని డబ్బా గ్రామంలో మంగళవారం ఎక్సైజ్ అధికారులు విచారణ చేశారు. ఈ సంవత్సరం జనవరిలో డబ్బా గ్రామానికి చెందిన గీత కార్మికుడు సుద్దాల దేవన్న ప్రమాదవ శాత్తు తాటి చెట్టుపై నుండి పడి మృతి చెందాడు, కాగా ఆ సంఘటనపై జగిత్యాల అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ డి. చంద్రభాను నాయక్, మృతి చెందిన వ్యక్తి కుటుంబ సభ్యులను, సాక్షులను విచారించారు. మృతి చెందిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వం నుండి వచ్చే ఎక్స్గ్రేషియా నిమిత్తం ఈ విచారణ చేపట్టినట్లు సర్వాయి పాపన్న గీత కార్మికుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నేరెళ్ల సుభాష్ గౌడ్ తెలిపారు. ఈ కార్యక్రమంలో



మెట్టుపల్లి ఎక్సేంజ్ సిఐ రాధ, డబ్బా గ్రామ గౌడ సంఘ అధ్యక్షులు ఎలుక అశోక్ గౌడ్, అబ్బారి చిన్న మల్లయ్య, నేరెళ్ల సత్యనారాయణగౌడ్, అబ్బారి ఎల్లా గౌడ్, రాజన్న, దుద్దుల రాజేందర్, తదితరులు పాల్గొన్నారు.



కరీంనగర్ జిల్లా తిమ్మాపూర్ మండలం నుస్తులాపూర్ గ్రామ మాజీ సర్పంచ్ దొంత వెంకటస్వామి మనువడి మొదటి పుట్టినరోజు వేడుకలకు హాజరై ఆశీర్వదించిన కరీంనగర్ జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు డా. కవ్వంపల్లి సత్యనారాయణ

## క్రీడాకారులకు ఆట స్థలం కేటాయించాలని
# ఎమ్మార్వో, ఎంపీడీవో లకు వినతి పత్రం

**కోహెడ మే 24 (ప్రజామంటలు):** కోహెడ మండల కేంద్రంలో క్రీడాకారులకు 2 ఎకరాల ఆట స్థలం మంజూరు ఇప్పించాలని కోహెడ మండల ఎమ్మార్వో, ఎంపిడిఓ కు వినతిపత్రం అందజేసిన స్థానిక ఎంపిటిసి బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం



స్వరూపవేంకటేశం. అనంతరం వారు మాట్లాడుతూ.... తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కమిషనర్ రూరల్ డెవలప్మెంట్ అథారిటీ ద్వారా తేదీ 21-05-2022 రోజున జారీ చేసిన సర్క్యులర్ నెం సిఆర్డి ఈజిదఎస్ /టి2/4/6 2022 టిఈసిలహెచ్ ప్రకారం తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం రోజున ఆట స్థలాలు ఎంపిక చేసి ప్రారంభించేందుకు ఎంపిక చేయాలనే ప్రభుత్వ ఆదేశాల ప్రకారం కోహెడ మండల కేంద్రంలో క్రీడాకారులకు 2 ఎకరాల ఆట స్థలం మంజూరు ఇప్పించి కోహెడ గ్రామ క్రీడాకారులతో పాటుగా మండలంలోని 27 గ్రామాల క్రీడాకారులకు ఉపయోగపడేవిధంగా చూడాలని తహిసిల్దార్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న డిప్యూటీ తహిసిల్దార్ బండి రమేష్, మండల పరిషత్ కార్యాలయంలో అందుబాటులో ఉన్న సూపరెండేంట్ రాఘవేందర్ రెడ్డి కి వినతిపత్రం అందజేశారు. కోహెడ మండలంలో తంగాళ్లపల్లి, బస్వాపూర్ గ్రామాలకు క్రీడా స్థలాలు కేటాయించినందుకు అధికారులకు కృతజ్ఞతలు తెలియజేస్తూ మండలంలో మిగిలిన 25 గ్రామాలకు కూడా ఆట స్థలాలు మంజూరు ఇవ్వాలని కోహెడ, వెంకటేశ్వరపల్లి, ధర్మసాగర్ పల్లి గ్రామాల ఎంపిటిసి గా బిజెపి మండల పార్టీ అధ్యక్షులుగా ప్రభుత్వ అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాము. కోహెడ మండల కేంద్రానికి ఆట స్థలం స్టేడియం మంజూరు ఇచ్చేంతవరకు క్రీడాకారుల తరుపున నిరంతర కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రభుత్వంపై ఒత్తిడి పెంచేందుకు తమవంతు ప్రయత్నం సాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు ఖమ్మం వేంకటేశం తో పాటుగా, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి పిల్లి నర్సయ్య , బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు గుగ్గిళ్ల శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# కిసాన్ సమ్మాన్ నిధి పొందాలంటే ఈ కెవైసి చేసుకోవాలి

**గొల్లపల్లి మే 24 (ప్రజామంటలు):** బీజేపీ మండల అధ్యక్షులు కట్ట మహేష్ కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది రైతులకు పంట పెట్టుబడి సాయంగా ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి పీఎం కిషన్ పథకం కింద రూ. 6000 ఇస్తోందని ఈ మొత్తాన్ని మూడు విడతలుగా రూ. 2000 చొప్పున రైతుల అకౌంట్లో వేస్తుంది. ఇప్పటికే 10వ విడత



డబ్బులు అకౌంట్లో జమ చేసింది. 11వ విడత ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధి కోసం ఇప్పటికే దేశ వ్యాప్తంగా 12.5 కోట్ల మంది రైతులు నమోదు చేసుకున్నారని అయితే రైతులు పీఎం కిషన్ లబ్ది పొందాలంటే కచ్చితంగా ఈ కెవైసి ని పూర్తి చేసి ఉండాలని తమ కెవైసి ని కంప్లీట్ చేసిన వారికి మాత్రమే 11వ విడత డబ్బులు అకౌంట్లో జమ కానున్నాయి. కేంద్ర ప్రభుత్వం ఈకెవైసి ని పూర్తి చేయడానికి చివరి తేదీ మే 31 వరకు గడువు ఉందని చివరి తేదీ లోపు రైతులు వారి కెవైసి పూర్తి చేసుకోవాలని తెలియజేశారు అయితే ఈకెవైసి ని పూర్తి చేయడానికి రైతులు పెద్దగా కష్ట పడాల్సిన పని లేదని రూపాయి ఖర్చు లేకుండా చిన్న ప్రాసెస్ ద్వారా 2-3 నిమిషాలలో ఆండ్రాయిడ్ మొబైల్ లో పీఎం కిషన్, ఈ కేవైసి ని అప్ డేట్ చేసుకోవచ్చని విధానం ఆండ్రాయిడ్ ఫోన్లో సెర్చ్ పేజీలో పీఎం కిషన్ అని టైప్ చేయాలి తరువాత పీఎం కిషన్ అధికారిక పేజీ ఓపెన్ చేయాలి.

ఫార్మేర్ కార్న్నెర్ కింద ఇకెవైసి అని కనిపిస్తుంది దాన్ని క్లిక్ చేయాలి. తర్వాత ఆధార్ నెంబర్ ఎంటర్ చేయమని చూపిస్తుంది. ఆధార్ నెంబర్ ఎంటర్ చేశాకా,రిజిస్టర్ మొబైల్ నెంబర్ ఎంటర్ చేయాలి. తరువాత మొబైల్ నెంబర్ కు ఓటీపీ వస్తుంది దానిని పీఎం కిషన్ మొబైల్ ఓటీపీ లో ఎంటర్ చేసి సబ్మిట్ ఓటీపీ పై క్లిక్ చేయాలి. తరువాత ఆధార్ రిజిస్టర్ మొబైల్ ఓటీపీ అని అడుగుతుంది దానిని కూడా ఎంటర్ చేసి సబ్మిట్ పై క్లిక్ చేయాలి. చివరగా పీఎం కిషన్ పూర్తి అయినట్టు చూపిస్తుందని అన్నారు. పీఎం కిసాన్ నిధి పొందాలంటే గడువు లోగా ఇ-కె వై సి చేసుకొని లబ్ధిపొందాలని రైతులకు విజ్ఞప్తి చేశారు.

# మహంకాళి అమ్మవారి విగ్రహం మార్చవద్దు

### ఎండోమెంట్ మినిస్టర్‌కు మర్రి శశిధర్ రెడ్డి వినతి

**సికింద్రాబాద్ మే 24 (ప్రజామంటలు):** సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి విగ్రహాన్ని మార్చడానికి యత్నిస్తున్న ఆలయ



అధికారులు, పాలకులను నిరోదించాలని కోరుతూ మాజీ మంత్రి కాంగ్రెస్ సీనియర్ నేత మర్రి శశిధర్ రెడ్డి మంగళవారం రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి అల్లోల ఇంద్రకరణ్ రెడ్డి ని కలసి విజ్ఞప్తి చేశారు. గత 60 ఏండ్ల క్రితం ఆగమశాస్త్రం, వాస్తు పురుష మండల పద్దతులతో, వేద మంత్రోశ్చరణాల మద్య మహంకాళి ఆలయంలో నెలకొల్పిన ఉజ్జయిని అమ్మవారి విగ్రహం చిన్నదిగా ఉన్నదన్న సాకుతో మంత్రి తలసాని శ్రీనివాసయాదవ్ కొత్తగా అమ్మవారి పెద్ద విగ్రహం పెట్టడానికి యత్నిస్తున్నారని మంత్రి దృష్టికి తీసుకెళ్ళారు. లక్షలాది మంది భక్తుల మనోభావాలకు భంగం కలిగించేలా తమ ఇష్టారాజ్యంగా మంత్రి అనుచరులు చేస్తున్న ఆగమశాస్త్ర వ్యతిరేక పనులను నిరోదించాలని, ఇది అరిష్టమని, తాము ఇప్పటికే ఎండోమెంట్ కమిషనర్ దృష్టికి తీసుకెళ్ళామని వివరించారు. అయితే మంత్రి ఆదేశాలతో ఆలయ పండితులు వేణుగోపాల రావు, హెరిటెటరీ ఛైర్మన్ కామేశ్ లు లక్షల రూపాయలను కొత్త విగ్రహం ఏర్పాటు కోసం వసూళ్ళు చేస్తున్నట్లు తమ దృష్టికి వచ్చిందని శశిధర్ రెడ్డి మంత్రి కి వివరించారు. ఒక కేసులో కామేశ్ కు 3 ఏండ్ల జైలు శిక్షతో పాటు రూ 10 వేల జరిమానను కోర్టు విధించిందని, ప్రస్తుతం స్టే తెచ్చుకున్న కామేశ్‌ను ఛైర్మన్ పోస్టు నుంచి తొలగించాలని, పండితులు వేణుగోపాల్ రావు వ్యవహారిశైలిపై విచారణ జరిపించాలని మంత్రికి విజ్ఞప్తి చేశారు. దేశ, విదేశాల్లో ఉన్న సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారి భక్తుల సెంటిమెంట్ ను దెబ్బతీయవద్దని కోరారు. ఇప్పటికే భక్తుల మనసులో ఉజ్జయిని మహంకాళి అమ్మవారి విగ్రహ రూపం శాశ్వతంగా ముద్ర పడిందన్నారు.

స్పందించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డి వెంటనే ఎండోమెంట్ కమిషనర్ కు ఫోన్ చేసి, లిఖిత పూర్వకంగా ఈవోకు లేఖ రాసి, కొత్త విగ్రహ ఏర్పాటును ఆపాలని ఆదేశించినట్లు మర్రి శశిధర్ రెడ్డి తెలిపారు. సానుకూలంగా స్పందించిన మంత్రి ఇంద్రకరణ్ రెడ్డికి మర్రి శశిధర్ రెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.

# పట్టణ అభివృద్దే ప్రధాన అజెండా

### ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్

**జగిత్యాల మే 24 (ప్రజామంటలు):** జగిత్యాల పట్టణ పాత బస్ స్టాండ్ లో జగిత్యాల పురపాలక కార్యాలయం అధ్వర్యంలో ఏర్పాటు చేసిన ప్లాస్టిక్ బాటిల్స్ బిన్ ను ప్రారంబించిన జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్, మున్సిపల్ చైర్ పర్సన్ భోగ శ్రావణి ప్రవీణ్. ఎమ్మెల్యే మాట్లాడుతూ.... జగిత్యాల పట్టణంలో పరిశుభ్రత



ధ్యేయంగా పనిచేస్తున్నామని, వినూత్నంగా ప్లాస్టిక్ బాటిల్స్ బిన్ ఏర్పాటు చేయటం చాలా సంతోషంగా ఉందని, దీని ద్వారా కొంత ప్లాస్టిక్ వేరు చేసి, రీ సైక్లింగ్ చేయవచ్చని అన్నారు. జిల్లా ఏర్పడ్డ తర్వాత జగిత్యాల పట్టణంలో రద్దీ పెరగడం, ఆన్లైన్ పార్సిల్, తదితర కారణాల వల్ల ప్లాస్టిక్ వినియోగం పెరిగిందని,ప్రజలు ప్లాస్టిక్ విచ్చల విడిగా పడేయకుండా చెత్త కుండీ లు, ట్రాక్టర్ లకు మరియు బిన్ లలో ప్రజలు వేయాలని కోరుతున్నానని అన్నారు. ప్రజల భాగస్వామ్యం తప్పనిసరి అని తద్వారనే పట్టణం అభివృద్ధి సాధ్యమని అన్నారు. వచ్చే నెల 3 తేదీ నుండి పట్టణ ప్రగతి ప్రారంభం దృష్ట్యా ప్రణాళిక లు రూపొందించడం జరిగిందని సర్వ సభ్య సమావేశంలో చర్చించడం జరుగుతుందని అన్నారు. తెలంగాణ లో 12346 గ్రామాలు ఉన్నాయని అందులోనే కేంద్రం ప్రకటించిన స్వచ్ఛ గ్రామాల జాబితాలో దేశవ్యాప్తంగా 20 గ్రామాల్లో 19 గ్రామాలు మన తెలంగాణ వే ఉన్నాయని ఆ విధంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పని చేస్తుందని అన్నారు. పురపాలక ప్రకారం సైతం రాష్ట్రంలో జగిత్యాల పట్టణంలో ముందు వరుసలో ఉందని, అందరి కృషి అవసరం అని అన్నారు. తెలంగాణ లో అన్ని పట్టణాల లో కన్నా మాస్టర్ ప్లాన్ లో 121 సర్వే నంబర్ లు 14 జోన్ల మార్పు చేశామని అన్నారు. పట్టణానికి దూరంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటు చేసి, 2 కోట్ల తో ఎఫ్ఎస్ టీపి ఏర్పాటు చేసి మానవ వ్యర్థాల ద్వారా ఎరువుల తయారీ చేస్తున్నామని అన్నారు. ప్రజలు తడి, పొడి వేరు చేసి ఇవ్వాలని అన్నారు.

అధికారులు ప్రజా ప్రతినిదులు లక్ష్యం తో పని చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్, కమిషనర్ స్వరూప రాణి, కౌన్సిలర్ లు, కో ఆప్షన్ సభ్యులు, నాయకులు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

కథలాపూర్ ఎంపిపి జవ్వాజి రేవతి జన్మదినం సందర్భంగా రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షుడు బోయిన్ పెల్లి వినోద్ కుమార్ ఆయన నివాసంలో కేక్ కట్ చేయించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. వెంట జవ్వాజి గణేశ్ ఉన్నారు.



## మానేరు రివర్ ఫ్రంట్ పనుల పురోగతిపై మంత్రి గంగుల సమీక్ష

**కరీంనగర్ మే 24 (ప్రజామంటలు):** కరీంనగర్ నగరాన్ని ప్రపంచపటంలో అత్యుత్తమంగా నిలిపే విధంగా మానేర్ రివర్ ఫ్రంట్ ప్రాజెక్ట్ రూపుదాల్చనుంది. మంత్రి గంగుల కమలాకర్ ప్రత్యేక చొరవతో ఫస్ట్



ఫేజ్లోని 4 కిలోమీటర్ల మేర 410 కోట్ల వ్యయంతో నిర్మితమవుతున్న ఈ ప్రాజెక్ట్ పనులు శరవేగంగా కొనసాగుతున్నాయి. ఇప్పటికే సర్వే పనులు ముగించుకొని ఫౌండేషన్ పనులు సాగుతున్నాయి. ఈ రోజు మంత్రి గంగుల కమలాకర్ హైదరాబాద్లోని తన కార్యాలయంలో డిజైన్ కన్సల్టెన్సీ, ఎజెన్సీ, కాంట్రాక్ట్ సంస్థల ప్రతినిధులతో ప్రాజెక్ట్ పురోగతి పై సమీక్షించారు. ముఖ్యంగా లైటింగ్, ఫౌంటెన్ల ఏర్పాట్లు, డిజైన్ల వివరాలను అడిగి తెలుసుకున్నారు. అత్యంత వేగంగా నిర్దేశిత గడువు లోగా ప్రాజెక్టును పూర్తి చేయాలని, ఇందుకోసం ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. కరీంనగర్ నగర వాసులకు అహ్లాదకరమైన ప్రాంతంగా మానేర్ రివర్ ఫ్రంట్ రూపు దాల్చనుందన్నారు మంత్రి గంగుల కమలాకర్. ఈ కార్యక్రమంలో ఐఎన్ఐ కన్సల్టెన్సీ ప్రతినిధి వంశీ, రైనో సంస్థకు చెందిన నాయుడు, అనిల్, కునాల్ పాల్గొన్నారు.

## విద్యార్థులను, నిరుద్యోగులను విస్మరిస్తున్న ప్రభుత్వం

### మే 29న ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో జరిగే వర్క్ షాపులను విజయవతం చేయండి

**హుస్నాబాద్ మే 24 (ప్రజామంటలు):** అఖిల భారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్), అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఈనెల 29వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే జిల్లాస్థాయి వర్క్ షాప్ ను జయప్రదం చేయాలని ఏఐఎస్ఎఫ్, ఏఐవైఎఫ్ ఆధ్వర్యంలో హుస్నాబాద్ లోని స్థానిక అనబేరీ సింగిరెడ్డీ అమరుల భవన్ వద్ద కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి మన్నె కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి కనుకుంట్ల శంకర్ లు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా, విద్యార్థులకు, యువకులకు వ్యతిరేకమైన నిర్ణయాలు తీసుకోవడం తప్ప



వారికి చేసింది ఏమి లేదని వారు స్పష్టంచేశారు. ఎన్నికల ముందు అనేకరకాల హామీలు ఇచ్చి తీరా గద్దెనెక్కిన తరువాత వాటిని అమలు చేసిన పాపాన పోలేదు అని వారు విమర్శించారు. ఇలాంటి ప్రభుత్వ ఏకపక్ష నిర్ణయాలు, అణచివేత దొరణులపై ఈ నెల 29 వ తేదీన సిద్దిపేట జిల్లా కేంద్రంలో జరిగే వర్క్ షాప్ లో చర్చించి, భవిష్యత్ ఉద్యమ కార్యాచరణ రూపొందిస్తామని వారు తెలిపారు. ఈ వర్క్ షాప్ కు జిల్లా వ్యాప్తంగా అన్ని మండలాల నుండి విద్యార్థులు, యువకులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో ఏఐవైకఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు జనగాం రాజ్ కుమార్, ఏఐఎస్ఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి గడిపే సుజిత్ కుమార్, ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి, చింతకింది కుమార్, హుస్నాబాద్ అక్కన్నపేట మండల కార్యదర్శులు బిచ్చలా శ్రీనివాస్, పున్న సాయి కృష్ణ, ఏలూరి సాయి, సురేష్, భరత్, లక్ష్మన్ తదితరులు పాల్గొన్నారు.

## హలో రెడ్డి - ఛలో హైదరాబాద్

### రెడ్డి సింహగర్జన విజయవంతం చేయాలి

### రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల నర్సింహారెడ్డి

**భీమదేవరపల్లి మే 24 (ప్రజామంటలు):** ఈ నెల 29 న, హైదరాబాద్ లో జరిగే రెడ్ల సింహగర్జన విజయవంతం చేయాలని రెడ్డి సంఘం నాయకులు చందుపట్ల నర్సిహ్మారెడ్డి తెలిపారు. మంగళవారం ములుకనూర్ లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికలలో, ఇటీవల హుజూరాబాద్ ఉప ఎన్నికలలో ముఖ్యమంత్రి కేసీఆర్ పేద రెడ్ల సంక్షేమానికి ప్రత్యేక రెడ్డి కార్పొరేషన్ ఏర్పాటు చేస్తామని, ఓసీల



సమస్యలు పరిష్క రిస్తామని హామీ ఇచ్చారన్నారు. కానీ ముఖ్యమంత్రి హామీ అమలు చేయడంలో విఫలమయ్యారన్నారు. రెడ్లు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఉపాధ్యక్షులు చందుపట్ల నరసింహ రెడ్డి, రమణారెడ్డి, కొడకండ్ల సుదర్శన్ రెడ్డి, జిమ్మల భీమ్ రెడ్డి, చంద్రారెడ్డి, మహేందర్ రెడ్డి, కిషన్ రెడ్డి, మోహన్ రెడ్డి, తిరుపతిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రైతు రాజ్యం... కాంగ్రెస్‌తోనే సాధ్యం...

### కాంగ్రెస్ నేత ఆది శ్రీనివాస్

**కథలాపూర్ మే 24 (ప్రజామంటలు):** రైతు రాజ్యం కాంగ్రెస్ తోనే సాధ్యమని వేములవాడ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి ఆది శ్రీనివాస్ పేర్కొన్నారు. మంగళవారం తకళ్ళపెల్లి గ్రామంలో మండల అధ్యక్షుడు కాయితి నాగరాజు అధ్యక్షతన ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ఆయన మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తె రైతులకు రుణమాఫీ చేసి, పంటలకు మద్దతు ధర ఇచ్చి ఆదుకుంటామని అలాగే చెక్కెర కర్మాగారాన్ని తెరిపించి చెరుకు రైతులను ఆదుకుంటామని, ఇదిరమ్మ ఇళ్ళు, వృద్ధాప్య పింఛన్లపై హామీ ఇచ్చారు. అన్ని వర్గాల అభ్యున్నతికి కాంగ్రెస్ పార్టీ కృషి చేస్తుందని వరంగల్ రైతు డిక్లరేషన్ ను రైతులకు వివరించారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు అజిమ్ బీసీ సెల్ మండల అధ్యక్షుడు అల్లకొండ లింగ గౌడ్, మండల ఉపాధ్యక్షుడు వెగ్యరపు శ్రీహరి,జిల్లా కిషన్ ఉపాధ్యక్షుడు అల్లూరి దేవరెడ్డి, గ్రామకమిటీ అధ్యక్షుడు



కోట శంకర్, మూలిగే సుదర్శన్,బూత్ ఎన్ రోలర్ భూపెల్లి సంజీవ్, రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ మత్యశాఖ కార్యదర్శి కల్లెడ గంగాధర్, ఓబుళాపురం తుక్కున్న, ధమ్మా తిరుపతి రెడ్డి, ఆదిరెడ్డి, కల్లెడ లింగం,నరేష్,బొద్దు గంగాధర్, ముంజ లచ్చయ్య, కేతిరెడ్డి చిన్నారాజం, మోతుకూరి ధర్మయ్య, ఆంద్రగుల కొమురయ్య, సంజీవ్, షఫిక్, తిరయ్య, మురళి, లక్ష్మి నర్సయ్య తదితరులు రైతులు పాల్గొన్నారు.

## కరీంనగర్‌లో నేడు బిజెపి ఏక్తా యాత్ర సమాయత్తం చేస్తున్న బిజెపి శ్రేణులు

**కరీంనగర్,మే 24:** హనుమాన్ జయంతిని పురస్కరించుకొని ఈ నెల 25న కరీంనగర్‌లోని వైశ్య భవన్ నుంచి హిందూ ఏక్తా యాత్ర చేపడుతున్నట్లు బీజేపీ ప్రకటించింది. రాష్ట్ర అధ్యక్షుడు, ఎంపీ బండి సంజయ్ కుమార్ పిలుపు మేరకు నగరంలో ఈ యాత్ర చేపట్టనున్నారు. తెలంగాణలోని హిందూ సమాజ ఐక్యతను చాటిచెప్పేందుకు నిర్వహించే ఈ యాత్రకు వేలాదిగా హిందూ బంధువులు తరలిరావాలని స్థానిక బిజెపి నేతలు పిలుపునిచ్చారు. హనుమాన్ జయంతిని పురస్కరించుకొని 12 సంవత్సరాలుగా కరీంనగర్‌లో హిందూ ఏక్తా యాత్రను నిర్వహిస్తున్నామని, కొవిడ్ కారణంగా రెండేళ్లపాటు ఈ యాత్రను నిర్వహించలేక పోయామని అన్నారు. ఈసారి భారీ ఎత్తున కరీంనగర్‌లోని వైశ్యభవన్ నుంచి హిందూ ఏక్తా యాత్ర నిర్వహిస్తున్నామని తెలిపారు. వేలాదిమంది హిందూ బంధువులు ఈ యాత్రకు తరలివచ్చి తెలంగాణలోని హిందూ సమాజ సంఘటిత శక్తిని, ఐక్యతా స్ఫూర్తిని మరోసారి చాటి చెప్పాలన్నారు. ఈసారి సింగపూర్, దుబాయ్ సహా విదేశాల నుంచి పెద్ద ఎత్తున యువత ఈ యాత్రలో పాల్గొనేందుకు వస్తున్నారని అన్నారు. ఈసారి హిందూ ఏక్తా యాత్రకు సాధు పరిషత్ అధ్యక్షుడు శ్రీనివాసనంద స్వామిజీ అతిథిగా హాజరై భక్తులకు మార్గదర్శనం చేయబోతున్నారన్నారు. ఈ యాత్రలో భాగంగా భక్త హనుమాన్, శ్రీరామ చంద్రస్వామి విగ్రహాలను తయారు చేశామని అన్నారు. ఈసారి పెద్ద ఎత్తున హనుమాన్ వేషధారులు ఈ యాత్రలో పాల్గొంటారని అన్నారు. ఈ నెల 25న సాయంత్రం 4:30 గంటలకు కరీంనగర్ వైశ్య భవన్ నుంచి యాత్ర ప్రారంభమవుతుందన్నారు.

## మల్లారెడ్డి అక్రమార్కుడు

### డబ్బులిచ్చి మంత్రి పదవి తెచ్చుకుండు: శ్రీధర్

**మేడ్చెల్,మే 24:** నిబంధనలకు విరుద్ధంగా కాలేజీలు నడుపుతున్న మంత్రి మల్లారెడ్డి సవాళ్లు విసరడం సిగ్గుచేటని మల్కాజిగిరి డీసీసీ అధ్యక్షుడు నందికంటి శ్రీధర్ విమర్శించారు. రూల్స్‌కి విరుద్ధంగా కాలేజీలు నడుపుతున్నాడని, నిబంధనలకు విరుద్ధంగా జవహర్ నగర్‌లో ఆసుపత్రి నిర్మించారని ఆరోపించారు. రేవంత్ రెడ్డిని అరేయ్.. తురేయ్.. అంటూ తప్పుడు వ్యాఖ్యలు చేస్తే మేడ్చల్‌లో తిరగనివ్వమని హెచ్చరించారు. పార్టీ అధికార ప్రతినిధి హరివర్ధన్ రెడ్డి మాట్లాడుతూ.. డబ్బులు ఇస్తేనే మల్లారెడ్డికి మంత్రి పదవి వచ్చిందని ఆరోపించారు. కెసిఆర్‌కు కప్పం కడుతున్నమాట వాస్తవమా కాదా చెప్పాలన్నారు. తన కాలేజీలో ఒక్క పేద విద్యార్థిని అయిన చదివించాడా అని ప్రశ్నించారు.

## రెండు వారాల్లో ధాన్యం సేకరణ పూర్తి: గంగుల

**కరీంనగర్,మే 24:** రాష్ట్రంలో ధాన్యం సేకరణ రెండు వారాల్లో పూర్తవుతుందని మంత్రి గంగుల కమలాకర్ తెలిపారు. ధాన్యం సేకరణ తీరుపై ఆయన మాట్లాడుతూ... జూన్ 10లోగా ధాన్యం సేకరణ మొత్తం పూర్తవుతుందని చెప్పారు. ఇప్పటి వరకు 30 లక్షల మెట్రిక్ టన్నులకు పైగా ధాన్యాన్ని కొనుగోలు చేశామని మంత్రి ప్రకటించారు. అకాల వర్షాలకు తడిసిన దాదాపు 10 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేసినట్లు చెప్పారు. ప్రతి పక్షాలు ఎన్ని కుట్రలు చేసినా... ధాన్యం కొనుగోళ్లు కొనసాగిస్తామని గంగుల స్పష్టం చేశారు. కేసీఆర్ ఆదేశాల మేరకు చివరి గింజ వరకు కొంటామని, రైతులు దళారుల చేతిలో మోసపోవద్దని సూచించారు.

## రేవంత్ వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతం

### ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి

**హైదరాబాద్,మే 24:** రెడ్డి కులానికి సంబంధించి రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. ప్రతి రెడ్డికి 10ఎకరాలు ఉన్నప్పుడే రాజ్యం, రాజకీయం రెడ్ల చేతుల్లో ఉంటుందని రేవంత్ అన్నారు. రెడ్లను నమ్ముకున్న వాళ్లు ఎవరూ మోసపోలేదని.. పార్టీలు గెలవాలంటే రెడ్లకే పార్టీల పగ్గాలు అప్పజెప్పాలని వ్యాఖ్యానించారు.కులాలపై టీపీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాను ఏకీభవించడం లేదని ఏఐసీసీ కార్యక్రమాల అమలు కమిటీ ఛైర్మన్ మహేశ్వర్ రెడ్డి అన్నారు. రెడ్లకు, వెలమలకు ఎటువంటి విభేదాలు లేవన్న ఆయన.. చొక్కారావు, పీవీ నరసింహా రావు వంటి నేతలు కాంగ్రెస్ పార్టీ కోసం ఎంతో కృషి చేశారన్నారు. అన్ని వర్గాలకు కాంగ్రెస్ ప్రాధాన్యత ఇస్తుందని చెప్పారు. సామాజిక న్యాయం కాంగ్రెస్ తోనే సాధ్యమని మహేశ్వర్ రెడ్డి అభిప్రాయపడ్డారు. రేవంత్ రెడ్డి వ్యాఖ్యలు ఆయన వ్యక్తిగతమన్న ఆయన.. కాంగ్రెస్ చరిత్ర తెలియని వాళ్లు ఏదో మాట్లాడితే వాటిని పార్టీ వ్యాఖ్యలుగా భావించొద్దని కోరారు. కాకతీయ సామ్రాజ్యం లో ప్రతాప రుద్రుడు వచ్చాక రెడ్డి సామంత రాజులను పక్కన పెట్టి వెలమలైన పద్మనాయకులను దగ్గరికి తీశాడని అందుకే కాకతీయ సామ్రాజ్యం కూలిపోయిందన్నారు. అప్పటి నుంచి ఇప్పటి వరకు రెడ్లకు, వెలమలకు పొసగదన్న రేవంత్ కామెంట్స్ పై ఇప్పటికే పలువురు నాయకులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## బిజెపి 2కోట్ల ఉద్యోగాల హామీ మోసం

### శిక్షణ పొందుతున్న వారికిమెటీరియల్ అందచేత

### కేంద్రం తీరుపై మండిపడ్డ మంత్రి ఎర్రబెల్లి

మహబూబాబాద్,మే24: ఏడాదికి 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఒక్క ఉద్యోగం కూడా ఇవ్వలేదని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి మండిపడ్డారు. ఇకముందు ఇస్తారన్న ఆశ కూడా లేదని మంత్రి అన్నారు. ఎర్రబెల్లి ట్రస్ట్ అధ్వర్యంలో తొర్రూరులో నిరుద్యోగులకు నిర్వహిస్తున్న ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ శిబిరంలో మెటీరియల్ పంపిణీ చేసి మాట్లాడారు. నిరుద్యోగుల కోసం తెలంగాణ ప్రభుత్వం భారీగా నోటిఫికేషన్లు విడుదల చేసిందన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ఇప్పటికే లక్ష్యా 30 వేల ఉద్యోగాలు ఇచ్చాం. తాజాగా 85 వేల ఉద్యోగాల భర్తీ చేసేందుకు ప్రభుత్వం కృతనిశ్చయంతో ఉందన్నారు. గత కొన్నేండ్లుగా ఉషా దయాకర్ రావు అధ్వర్యంలో ఎర్రబెల్లి ట్రస్ట్ సేవ కార్యక్రమాలు జరుగుతున్నాయి. కరోనా సమయంలో నిరుపేదలకు నిత్యావసర వస్తువులు, అంబులెన్స్ లు వంటివి ఎన్నో చేశాం. అలాగే ఇప్పుడు ఉచిత ఉపాధి, ఉద్యోగ శిక్షణ కార్యక్రమాలను కూడా నిర్వహిస్తున్నాం. ఎర్రబెల్లి ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత శిక్షణను సద్వినియోగం చేసుకొని ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాలని మంత్రి ఆకాంక్షించారు.

## పెట్రోల్‌పై వ్యాట్ తగ్గించాలి

### కెసిఆర్ నిజాయితీ నిరూపించుకోవాలి: బిజెపి

**కరీంనగర్,మే 24:** కేంద్ర ప్రభుత్వం పెట్రోల్, డీజిల్, గ్యాస్ సిలిండర్ ధరలు తగ్గిస్తూ సాహసోపేతమైన నిర్ణయం తీసుకున్నదని బీజేపీ జిల్లా అధ్యక్షుడు కృష్ణారెడ్డి అన్నారు. అలాగే తెలంగాణ ప్రభుత్వం కూడా వ్యాట్ తగ్గించాలన్నారు. ప్రధానమంత్రి మోదీ, కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్‌కు హృదయ పూర్వక ధన్యవాదాలు చెబుతున్నామన్నారు. దీనివల్ల లక్ష కోట్ల అదనపు భారం పడుతున్నా పేదలను ఆదుకోవాలనే లక్ష్యంతో కేంద్రం ఈ నిర్ణయం తీసుకోవడం గొప్ప విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం మాత్రం వ్యాట్ పేరుతో దోచుకుంటోందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వ్యాట్‌ను తగ్గిస్తే రాష్ట్రంలో లీటరు పెట్రోల్ 80 రూపాయలకు అందించవచ్చని, కేసీఆర్ మాత్రం ఆ పనిచేయకుండా ప్రజలపై భారం మోపుతూ కేంద్రంపై నెపాన్ని నెట్టడం సిగ్గుచేటన్నారు. రైతులను,నిరుద్యోగులను పట్టించుకోని కేసీఆర్ మాత్రం సంచలనం సృష్టిస్తానంటూ ప్రగల్భాలు పలుకుతూ ఇతర రాష్ట్రాలకు వెళ్తున్నారన్నారు. పత్రికల్లో, టీవీల్లో హెడ్ లైన్ల కోసమే కేసీఆర్ సంచలనం చేస్తానంటున్నారేతప్ప ఆయన చేసేదేమి లేదన్నారు. కేసీఆర్‌ను ఇతర రాష్ట్రాల నేతలు జోకర్‌లా చూస్తున్నారని ఎద్దేవా చేశారు.



RSHIN SADAF (B.Sc BF | MD.ASRAF (B.COM | SHAYZEEN MALIHA | ESHA ARSHEEN B.SC (BF | PPULA VISMITHI (B.Sc BF

## సెమిస్టర్ ఫలితాలలో రామకృష్ణ విద్యార్థుల హవా

**జగిత్యాల మే 24 (ప్రజామంటలు):** మంగళవారం విడుదలైన శాతవాహన యూనివర్సిటీ డిగ్రీ ప్రథమ మరియు తృతీయ సెమిస్టర్ ఫలితాలలో స్థానిక రామకృష్ణ డిగ్రీ అండ్ పి.జి. కళాశాల విద్యార్థులు తమ సత్తా చాటారు. బి.కాం విభాగంలో ఎండి. అశ్రఫ్ 9.2బీ బీయస్సీ విభాగంలో యూ. విస్మతి 9.06, ఆయేషా 9.06, అర్షిని సదాఫ్ 9.06, మలిహా 9 గ్రేడ్ సాధించి అత్యుత్తమ ప్రతిభ కనబరిచినారు. వీరితో పాటు అనేకమంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించారు. ఈ సందర్భంగా అత్యుత్తమ ఫలితాలను సాధించిన విద్యార్థులను కళాశాల కరస్పాండెంట్ యాద రామకృష్ణ, ప్రిన్సిపాల్ కొక్కుల రాజేందర్, అధ్యాపక మరియు కార్యాలయ సిబ్బంది అభినందించారు.

## జూన్ 7, 8 తేదీలలో జనగామలో సీపీఐ జిల్లా మహాసభలు

### మాజీ ఎమ్మెల్యే సి.హెచ్. రాజారెడ్డి





**జనగామ మే 24 (ప్రజామంటలు):** తీవ్ర ఎండల కారణంగా వాయిదా పడిన జనగామ జిల్లా 3వ మహాసభలు తిరిగి జూన్ 7,8 తేదీలలో జనగామలో జరుగుతాయని జనగామ మాజీ ఎమ్మెల్యే, సిపిఐ జిల్లా కార్యదర్శి సి. హెచ్. రాజారెడ్డి అన్నారు. మంగళ వారం సీపీఐ గబ్బేట గోపాల్ రెడ్డి భవన్ లో కావటి యాదగిరి అధ్యక్షతన జరిగిన పార్టీ జిల్లా కౌన్సిల్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 8వతేది భారీ ప్రదర్శన, వైష్ణవ గార్డెన్ లో బహిరంగసభకు సీపీఐ రాష్ట్ర కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, తక్కళ్లపల్లి శ్రీనివాసరావు హాజరౌతారని రాజారెడ్డి తెలిపారు. కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలతో పెట్రోల్, డీజిల్, గ్యాస్, బస్ చార్జీలు,విద్యుత్, భూముల రిజిస్ట్రేషన్ చార్జీలు భారీగా పెంచి ప్రజలను ఆర్థికంగా దివాళా తీయిస్తున్నారని మండిపడ్డారు. కార్పోరేట్, పెట్టుబడుదారుల భజన పరులుగా మారి, సామాన్య మధ్యతరగతి ప్రజలను ఆర్థికంగా, రాజకీయంగా, సామాజికంగా అణగ తొక్కుతున్నారని తీవ్రంగా ఆరోపించారు. అర్థం చేసుకున్న ప్రజలు కమ్యూనిస్టులే కావాలని, కమ్యూనిస్టు పార్టీ సీపీఐ జెండా ఎత్తాలని కోరుకుంటున్నారని రాజారెడ్డి అన్నారు. ఈ సమావేశములో పాతూరి సుగుణమ్మ, అది సాయన్న, ఆకుల శ్రీనివాస్, మంగలపల్లి జనార్దన్, సొప్పరి సోమయ్య, రావుల సధానందం బి. వెంకటరెడ్డి, జీడీ ఎల్లయ్య, పైసా రాములు, బంటు పాండు, కెమిడి మల్లయ్య, తదితరులు పాల్గొన్నారు.



## పాత పెన్షన్ విధానం కుదరదు

### దాంతో ప్రభుత్వంపై మోయలేని భారం

### అప్పుడు హామీ ఇచ్చినా ఇప్పుడు మోయలేం

### జిపిఎస్ విధానానికే కట్టుబడి ఉన్నాం

### ఉద్యోగ సంఘాలకు తేల్చిచెప్పిన ప్రభుత్వం

### ఉద్యోగ సంఘాలతో సమావేశంలో మంత్రుల స్పష్టీకరణ

**అమరావతి,మే24:** పాత పెన్షన్ విధానం అమలు చేయడం సాధ్యం కాదని ఏపీ ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణా రెడ్డి స్పష్టం చేశారు. రాష్ట్ర ఉద్యోగులకు మంచి చేయాలనే జీపీఎస్ ఆలోచన చేశామని, జీపీఎస్‌లో సవరణలకు ప్రభుత్వం సిద్ధంగా ఉందని ఆయన వెల్లడించారు. ఇవాళ సచివాలయంలో జాయింట్ స్టాఫ్ కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మంత్రులు బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేశ్, ప్రభుత్వ సలహాదారుడు సజ్జల రామకృష్ణారెడ్డి , అధికారులు, ఉద్యోగ సంఘాల నాయకులు హాజరయ్యారు. సమావేశం దాదాపు రెండు గంటల పాటు కొనసాగింది. ఈ సందర్భంగా జరిగిన చర్చల వివరాలను సజ్జల మీడియాకు వివరించారు. సీపీఎస్‌లో పెన్షన్‌కు భరోసా ఉండదన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో 33 శాతం గ్యారెంటీతో జీపీఎస్ ప్రతిపాదన చేశామని వెల్లడించారు. రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాలు ఏ రాజకీయ కారణాలతో ఓపీఎస్‌ను అమలు చేస్తున్నాయో తనకు తెలియదని అన్నారు. ఓపీఎస్‌ను అమలు చేస్తే ప్రభుత్వంపై తీవ్రంగా ఆర్థిక భారం పడుతుందని వివరించారు. రాష్ట్ర ఆదాయం పరిగణనలోకి తీసుకుంటే ఇప్పటికే 112 శాతం అదికంగా ఉద్యో గాల జీతాలకు వెళ్తుందని తెలిపారు. ఉద్యోగ సంఘాల నాయకులు మాట్లాడుతూ ఓపీఎస్‌ను అమలు చేయాలని కోరుతున్నామని ఇదే నిర్ణయానికి కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఉద్యోగ సంఘాలతో జీపీఎస్‌పై చర్చించినట్లు ఏపీ ప్రభుత్వ సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి తెలిపారు. ప్రభుత్వ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకుని ఆలోచించాలని ఉద్యోగులను కోరామన్నారు. సీపీఎస్ రద్దు చేస్తామని గతంలో చెప్పిన మాట వాస్తవమేనన్నారు. అయితే సీపీఎస్ వల్ల నష్టం కలుగుతుందనే జీపీఎస్ ప్రతిపాదన తెచ్చామన్నారు. జీపీఎస్‌తో ఉద్యోగులకు పెన్షన్ భద్రత కలుగుతుంది. సీపీఎస్ రద్దు వల్ల ఇప్పటికిప్పుడు ప్రభుత్వంపై భారం పడదు. కానీ ఓపీఎస్‌తో భవిష్యత్‌లో మోయలేని భారం పడుతుంది. అందుకే సీఎం జగన్ బాధ్యతగా భవిష్యత్ కోసం ఆలోచించారు. ఉద్యోగులకు నచ్చజెప్పి జీపీఎస్‌లో ఏమైనా అదనపు ప్రయోజనాలు కావాలంటే పరిశీలిస్తా మని సజ్జల రామకృష్ణారెడ్డి అన్నారు.

ఈసమావేశంలో ప్రతిపాదిత గ్యారంటీడ్ ఫెన్సన్ స్కీమ్(జిపిఎస్) గురించి ఉద్యోగ సంఘాలతో చర్చించారు. అలాగే పాత ఫెన్సన్ స్కీమ్ (ఓపిఎస్) గురించి ఉద్యోగ సంఘాల అభిప్రాయాలను తీసుకున్నారు. వీటిపై మరింత లోతుగా చర్చించి అటు ప్రభుత్వానికి,ఇటు ఉద్యోగులకు నష్టం లేకుండా ఏవిధంగా ఉండాలనే దానిపై పరిశీలిద్దామని మంత్రులు,ప్రభుత్వ సలహాదారు ఉద్యోగ సంఘాలకు స్పష్టం చేశారు. ఈఅంశంపై మరొక సారి సమావేశమై అన్ని అంశాలను సవివరంగా చర్చిద్దామని మంత్రి బొత్స సత్యనారాయణ, ఆదిమూలపు సురేశ్,ప్రభుత్వ సలహా దారు సజ్జల రామకృష్ణా రెడ్డిలు ఉద్యోగ సంఘాలకు చెప్పారు. పిఆర్సికి సంబంధించి ఇంకా విడుదల కావాల్సిన ప్రభుత్వ ఉత్తర్వులను త్వరగా విడుదల చేసేందుకు చర్యలు తీసుకోనున్నట్టు మంత్రి బొత్స సత్యనారాయణ చెప్పారు. సమావేశంలో ఆర్థిక శాఖ ముఖ్య కార్యదర్శి శశిభూషణ్ కుమార్,ఆర్థిక శాఖ కార్యదర్శి ఎన్.గుల్జార్, కార్యదర్శి (సర్వీసెస్) హెచ్.అరుణ్ కుమార్,ప్రభుత్వ సలహాదారు (ఉద్యోగుల సంక్షేమం)పి.చంద్రశేఖర్ రెడ్డి పాల్గొన్నారు.అదే విధంగా ఉద్యోగ సంఘాల ప్రతినిధులు ఎపి ఎన్జీవోల సంఘం అధ్యక్షులు బండి శ్రీనివాసరావు,ఎపి రెవెన్యూ సర్వీసెస్ అసోసియేషన్ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు,ఎపి ప్రభుత్వ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు సూర్యనారాయణ,రాష్ట్ర సచివాలయ ఉద్యోగుల సంఘం జనరల్ సెక్రటరీ ఎన్.ప్రసాద్, రాజేశ్,ఎస్టియు అధ్యక్షులు సాయి ప్రసాద్,ఎపి యుటిఎఫ్ అధ్యక్షులు ఎన్.వెంకటేశ్వర్లు,ఇంకా పిఆర్టియు, ఆర్టీసీ,డ్రైవర్ల సంఘం, నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం,ఇతర ఉద్యోగ సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు.

## ఉపాధి కూలీలతో మంత్రి ముచ్చట్లు

### కూలీ సమయానికి వస్తుందా అని ఆరా

**వరంగల్,మే24:** మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు జనంలో ఇట్టే కలిసి పోతారు. వాళ్లలో ఒకడిగా మసలుకుంటారు. మార్గమద్యలో వెళుతున్న ఆయన ఉపాధి కూలీల్లో జోష్ నింపారు. వరంగల్ ఎంజీఎంలో సిటీ స్కాన్ ని ప్రారంభించిన అనంతరం పాలకుర్తి నియోజకవర్గంలోని తొర్రూరుకు బయలుదేరారు. మార్గమధ్యంలో పర్వతగిరి మండలం తుర్కల సోమారం గ్రామం నల్లకుంట తండా వాసులు తమ చెరువులో పూడికతీత పనులు చేస్తున్న దృశ్యాన్ని మంత్రి చూశారు. వెంటనే వాహనాన్ని ఆపి కూలీల దగ్గరకు వెళ్లారు. ఉపాధి హామీ కూలీలను ఆప్యాయంగా పలకరించారు. ఉపాధి కూలీల సమస్యలు ఎమైనా ఉన్నాయా? అని అడిగారు. ఉపాధి హామీ బిల్లులు సకాలంలో వస్తున్నాయా? ఎంత కాలంగా రాలేదు? అని ఆరా తీశారు. ప్రతి రోజూ ఏ సమయం నుంచి ఏ సమయం వరకు పని చేస్తున్నారు? అని అడిగారు. ఆ తర్వాత వాళ్ళతో కలిసి గడ్డ పార అందుకున్నారు. పక్కనే కూలీలు వేస్తున్న మాదిరిగానే గడ్డపార వేసి, మట్టి పెళ్లలను పెకిలించారు. తట్ట పట్టి మట్టి ఎత్తి కూలీల్లో నూతనోత్తేజాన్ని నింపారు.



## రానున్నది కాంగ్రెస్ రాజ్యమే...

### - జువ్వాడి నర్సింగరావు

**కోరుట్ల రూరల్/ టౌన్ మే 24 (ప్రజామంటలు):** తెలంగాణలో రానున్నది కాంగ్రెస్ రాజ్యమే అని కాంగ్రెస్ నేత జువ్వాడి నర్సింగరావు అన్నారు. మంగళవారం పైడిమడుగులో ఏర్పాటు చేసిన రచ్చబండ కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నపుడు రైతులకు ఉచిత కరెంటు అందజేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదిదే అని గుర్తు చేశారు. రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రాష్ట్రంలో అధిక రెట్లు పెంచి సామాన్యుల రక్తం పిలుస్తున్నాడని మండిపడ్డారు. జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ రైతులను అన్ని విధాలుగా కాంగ్రెస్ ప్రభుత్వం ఆదుకుంటుందని అన్నారు. కార్యక్రమంలో కోరుట్ల మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొంతం రాజం, కిసాన్ సెల్ జగిత్యాల జిల్లా అధ్యక్షులు వాకిటి సత్యం రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్షుడు మర్రిపెల్లి జనార్ధన్, కోరుట్ల నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఏలేటి మహిపాల్ రెడ్డి, మాజీ ఎంపీటీసీ ఆశి రెడ్డి రాజేశం, ఏర్దండి మోహన్ రెడ్డి, కట్ట కోల రమేష్, నెమిల్ల మల్లారెడ్డి, నేమిల్ల రామ్ మోహన్, తురగ స్వామీ రెడ్డి, కుర్మ చంద్రయ్య, దుంపల అశోక్, ఏర్ధండి రాజారెడ్డి, నరాల రాజశేఖర్, కిసాన్ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు శశింధర్ రెడ్డి,కిసాన్ సెల్ కోరుట్ల మండల అధ్యక్షులు బొల్లే నర్సయ్య, కోరుట్ల కిసాన్ సెల్ అద్యక్షులు శ్రీరాముల అమరేందర్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు సత్యనారాయణ గౌడ్, మాజీ జడ్పీటిసి ఏలాల జలపతి రెడ్డి కాంగ్రెస్ నాయకులు,కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు.

## గొడవ పడి వెళ్ళిన బాలున్ని పోలీసులకు అప్పగించిన అమ్మ పౌండేషన్

**జనగామ మే 24 (ప్రజామంటలు):** ఇంట్లో తల్లిదండ్రులతో గొడవ పడి వెళ్ళిపోయిన బాలున్ని అమ్మ పౌండేషన్ పోలీసులకు అప్పగించింది. ఇక ఈ సంఘటన వివరాల్లో వెళ్లినట్లయితే జనగామ మహిళా సంఘాలు ఆర్.పి.








తిరుమల మౌనిక అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణికుమార్ కు ఈ విషయం పై సమాచారం ఇవ్వడంతో అబ్బాయిని తీసుకుని జనగామ పోలీస్ స్టేషన్ కు తరలించి ఏఎస్ఐ మనోహర్ అప్పగించారు. పూర్తి వివరాలు అడిగి తెలుసుకొని బచ్చన్నపేట మండలం కొన్నెలింగంపల్లి గ్రామంగా తల్లి పద్మ, బంధువులకు సమాచారం అందించారు. జనగామ అమ్మ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షుడు మంతెన మణి కుమార్ మాట్లాడుతూ.... ఇంట్లో చిన్న చిన్న విషయాల్లో గొడవపడి ఇల్లు వదిలి వెళ్తున్న యువత ఎక్కడ కనిపించినా పెద్దలు సామాజిక కార్యకర్తలు వారిని అడిగి తెలుసుకోవాలని, పోలీసులకు సమాచారం అందించాలని, యువత బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని, అనాధగా మార వద్దని వ్యసనాలకు బానిసై యువత చెడు దారిపట్టే అవకాశాలున్నాయని, యువతను సన్మార్గంలో పెట్టేందుకే ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా ప్రవర్తించే విధంగా కౌన్సిలింగ్ ఇవ్వాలని, యువత సన్మార్గంలో నడిచేందుకు ప్రభుత్వం స్వచ్ఛంద సంస్థలు యువత సన్మార్గంలో నడిచేలా కార్యక్రమాలు నిర్వహించాలని కోరారు. ఈ సమాచారం అందించినా మున్సిపల్ ప్రాంతాల్లో సంచరిస్తున్నా బాలుని వివరాలు అడిగి తెలుసుకొని తెలియజేసిన జనగామ మహిళా సంఘాలు ఆర్పీ సిబ్బందికి అభినందించారు. ఈ కార్యక్రమంలో జనగామ అమ్మ ఫౌండేషన్ ముఖ్య సలహాదారుడు వంగ భీమ్ రాజు, అమ్మ ఫౌండేషన్ ప్రతినిధి సల్ల మహేష్, చాడ ఆశిష్ తదితరులు పాల్గొన్నారు.

## రైస్ మిల్లర్ల దోపిడిని అరికట్టాలి

### వరిధాన్యం కొనుగోలు వేగవంతం చేయాలి

### రైతు ఐక్యవేదిక జిల్లా అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి

**ధర్మపురి మే 24 (ప్రజామంటలు):** శ్రీ లక్ష్మీ నరసింహస్వామిని రైతు ఐక్య వేదిక నాయకులతో కలిసి జిల్లా అధ్యక్షులు పన్నాల తిరుపతి రెడ్డి దర్శించుకున్నారు. అనంతరం ధర్మపురి మండలంలోని కమలపూర్, నక్కలపేట, దమ్మన్నపేట వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతు వేదిక జిల్లా నాయకులతో కలసి ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.... రైతులు



ఆరుగాలం కష్టపడి పండించిన వరి ధాన్యాన్ని కొనుగోలు సమయంలో తరుగు పేరిట కోత విధిస్తూ రైతులను నిట్ట నిలువునా దోపిడీకి గురి చేస్తున్న రైస్ మిల్లరపై వెంటనే చర్యలు తీసుకోవాలని అన్నారు,రైతుల సమస్యలు అడిగి తెలుసుకున్నారు, రైతులు పండించిన సన్నపు వడ్లను ప్రభుత్వం మద్దతు ధరకు కొనుగోలు చేయాలి, కొనుగోలు కేంద్రాల్లో అధికారులు నిర్దేశించిన అన్ని నిబంధనలు పాటిస్తూ తూర్పారబట్టి శుభ్రం చేసినప్పటికీ కొనుగోలు సమయంలో క్వింటాలుకు 5 నుండి 8 కిలోల వరకు కట్ చేస్తూ రైస్ మిల్లర్లు రైతులను నిట్టనిలువునా ఆర్థికంగా దోపిడికి గురిచేస్తున్నారని ఆరోపించారు . రైస్ మిల్లర్ల అక్రమాలను, దోపిడిని అడ్డుకోవాల్సిన స్థానిక ప్రజా ప్రతినిధులు , అధికారులు కూడా రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులకు నష్టం చేకూరుస్తూ బహిరంగంగా దోపిడీకి పాల్పడుతూ అన్నదాతలను ఇష్టానుసారంగా దోచుకుంటున్నారని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో జగిత్యాల జిల్లా రైతు ఐక్య వేదిక అధ్యక్షుడు పన్నాల తిరుపతిరెడ్డి, నాయకులు వేముల కర్ణకర్, వేముల విక్రమ్ జాజాల రమేష్, కొట్టాల మోహన్, కాటిపెల్లి రాజశేఖర్, నాగేశ్వర్ రెడ్డి, క్యాతం సాయి రెడ్డి, పడిగల తిరుపతి రెడ్డి, మేకల మల్లేశం, తదితరులు పాల్గొన్నారు.

PRINTED AND PUBLISHED BY V.NARSINGAM, ON BEHALF OF CH.V. PRABHAKAR RAO AND PRINTED AT SRI SHARADHA OFFSET PRINTERS. H.NO.9-14/8/3, BUGGARAM VILLAGE AND MANDAL, BUGGARAM GRAMAPANCHAYATH- 505454, JAGTIAL DISTRICT, TELANGANA STATE.. PUBLISHED AT 6-6-206,PADMA NAGAR, JAGTIAL - 505327, JAGTIAL DISTRICT, TELANGANA STATE.
EDITOR : CH V. PRABHAKAR RAO, RNI T.C. TELTEL/2021/81092.
PHONE : 9391533339 EMAIL: prajamantalu@gmail.com